# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్






ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,253 | పేజీలు -12 | సోమవారం -13 - జూలై - 2026 | వెల రూ.2/-


## రష్యా చమురు కొంటే 500 శాతం సుంకం

- ట్రంప్ ప్రభుత్వంతో ఒప్పందానికి వచ్చిన సెనెటర్లు
- రష్యా యుద్ధానికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న దేశాలే లక్ష్యమని వెల్లడి
- ఈ బిల్లు అమల్లోకి వస్తే భారత్‌పై తీవ్ర ప్రభావం



రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలకు అమెరికా గట్టి హెచ్చరిక పంపే దిశగా అడుగులు వేస్తోంది. ఇందుకోసం కొత్త ఆంక్షల బిల్లును తీసుకురానుంది. మిగతా 2లో

## ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోం

- అమెరికా, ఇరాన్ మధ్య మళ్లీ భగ్గుమన్న ఉద్రిక్తతలు
- కాల్పుల విరమణ ముగిసిపోయిందన్న ట్రంప్
- ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే ప్రతిచర్య తప్పదని అమెరికాకు ఇరాన్ హెచ్చరిక



అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి. ఇరాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిగతా 2లో

## పునర్వినియోగ బూస్టర్ అభివృద్ధిలో చైనా విజయం

- అంతరిక్ష ప్రయోగాల్లో చైనా అరుదైన ఘనత సాధించింది.
- ఎలాన్ మస్క్ కంపెనీ స్పేస్--ఎక్స్ తరువాత మళ్లీమళ్లీ వాడగల రాకెట్ బూస్టర్లను అభివృద్ధి చేయగలిగింది.



అంతరిక్ష ప్రయోగాల్లో చైనా అరుదైన ఘనత సాధించింది. ఎలాన్ మస్క్ కంపెనీ స్పేస్--ఎక్స్ తరువాత మళ్లీమళ్లీ వాడగల రాకెట్ బూస్టర్లను అభివృద్ధి చేయగలిగింది. మిగతా 2లో

## కన్నెపల్లి పంపులను ఆన్ చేయండి



- రాష్ట్రవ్యాప్తంగా కరువు ఘంటికలు మోగుతున్న దృష్ట్యా ప్రాణహిత నుంచి వృథాగా పోతున్న జలాలను కన్నెపల్లి పంప్‌హౌజ్ నుంచి ఎత్తిపోయాలని బీజేపీ నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
- రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని స్పష్టం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా కరువు ఘంటికలు మోగుతున్న దృష్ట్యా ప్రాణహిత నుంచి వృథాగా పోతున్న జలాలను కన్నెపల్లి పంప్‌హౌజ్ నుంచి ఎత్తిపోయాలని మిగతా 2లో

## 'గత ఎన్నికలకు ఆరు నెలల ముందే

# జోస్యం చెప్పా.

### సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

### 117 సీట్లు మావే!


### 2029 మే -- జూన్‌లో అసెంబ్లీ ఎన్నికలు

- అసెంబ్లీ స్థానాలు 182కు, ఎంపీ సీట్లు 26కు పెరుగుతాయి
- కాంగ్రెస్ 117 ఎమ్మెల్యే సీట్లు, 20 ఎంపీ స్థానాల్లో గెలుస్తుంది
- ఇది భద్రాచలం రాముడి మీద ఆన.. కాస్కో కేసీఆర్
- రైతుల కోసం 30 నెలల్లో రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు పెట్టాం
- కోట్లాది మందికి సన్న బియ్యం ఇస్తున్నామన్న ముఖ్యమంత్రి
- రైతుభరోసా కింద రూ.1,009 కోట్ల నిధులు విడుదల
- బీఆర్ఎస్ పార్టీని ఉద్దేశిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- కౌరవవంశం కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ గడ్డ నుంచి తరిమికొడతామంటూ తీవ్ర విమర్శలు చేశారు.
- రాబోయే ఎన్నికల కురుక్షేత్రంలో మళ్లీ గెలిచేది తామేనన్న సీఎం రేవంత్.. 117 అసెంబ్లీ సీట్లలో విజయం సాధిస్తామన్నారు.
- ఇది భద్రాచలం రాముడి సాక్షిగా చెబుతున్నమాట అని, కేసీఆర్ రాసిపెట్టుకోవాలంటూ కూడా సవాల్ విసిరారు.
- 2028లో ఎన్నికలు కాదు.. 2029 జూన్‌లో ఎన్నికలు జరుగుతాయన్నారు.



బీఆర్ఎస్ పార్టీని ఉద్దేశిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కౌరవవంశం కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ గడ్డ నుంచి తరిమికొడతామంటూ తీవ్ర విమర్శలు చేశారు. రాబోయే ఎన్నికల కురుక్షేత్రంలో మళ్లీ గెలిచేది తామేనన్న సీఎం రేవంత్.. 117 అసెంబ్లీ సీట్లలో విజయం సాధిస్తామన్నారు. మిగతా 2లో

## పోక్సో కేసులకు అడ్డాగా తెలంగాణ.. ఎందుకింత భయం సీఎం గారు..?



- పోక్సో కేసు పెట్టారనే కక్షతో రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే.
- ఈ క్రమంలో బాధిత కుటుంబసభ్యులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

పోక్సో కేసు పెట్టారనే కక్షతో రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బాధిత కుటుంబసభ్యులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. షాబాద్ మండలం దైవాలగూడకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని చేవెళ్ల వదద్ద పోలీసులు మిగతా 2లో

## మాట తప్పుడు..

# పార్టీలు మారడం నీ సంస్కృతి

### రేవంత్ 20 ఏళ్ల రాజకీయ చరిత్రనే దానికి నిదర్శనం

- ఆయనలా ఒట్టు వేసి ఒక మాట, వేయకుండా మరోమాట చెప్పే అలవాటు నాకు లేదు : హరీశ్‌రావు
- మాట తప్పడం, పార్టీలు మారడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయ సంస్కృతి అని.. తాను అలా కాదని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు.



మాట తప్పడం, పార్టీలు మారడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయ సంస్కృతి అని.. తాను అలా కాదని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. మిగతా 2లో

## ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే



ఏఐతోనే భవిష్యత్ యుద్ధాలు: రాజ్‌నాథ్ సింగ్

విశాఖలో ఐఎన్ఎస్ మహేంద్రగిరి నౌకాదళంలోకి ప్రవేశం

సంప్రదాయ, ఆధునిక సైనిక శక్తి మధ్య సమతుల్యం అవసరం

యుద్ధనౌకల నిర్మాణంతో దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు

'మారిటైమ్ ఇండియా విజన్ 2030'తో ప్రపంచ హబ్‌గా భారత్

సముద్ర రక్షణలో విశాఖపట్నం ఒక బలమైన శక్తిగా నిలిచిందని మిగతా 2లో

## క్రీడలే వారధి.. భారత్-న్యూజిలాండ్ మధ్య

# శతాబ్దపు క్రీడా సంబంధాలు

### క్రీడలు దేశాల మధ్య శక్తిమంతమైన వారధిగా పనిచేస్తాయి

- న్యూజిలాండ్‌తో శతాబ్దపు క్రీడా సంబంధాలను గుర్తు చేసుకున్న ప్రధాని
- ఆక్లాండ్‌లో న్యూజిలాండ్ ప్రధానితో కలిసి స్పోర్టింగ్ షోకేస్‌లో పాల్గొన్న మోదీ
- ఆస్ట్రేలియాతోనూ క్రీడా సహకారం కోసం ప్రత్యేక రోడ్‌మ్యాప్ ప్రారంభం
- భారత్‌లో 2030 కామన్వెల్త్ గేమ్స్, ఆస్ట్రేలియాలో 2032 ఒలింపిక్స్ నేపథ్యంలో సహకారం




భారత్, న్యూజిలాండ్ మధ్య క్రీడలు ఒక శక్తిమంతమైన వారధిగా పనిచేస్తున్నాయని, ఇరు దేశాల ప్రజలను బలంగా కలుపుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌తో మిగతా 2లో

## మేడిగడ్డను ముట్టకుండా కన్నెపల్లి నుండి

# అన్ని జలాశయాలు నింపొచ్చు

### రేవంత్ రెడ్డికి శీల పరీక్ష చేయాలి

### మేడిగడ్డతో పని లేకుండానే నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు

### ఇది కాలం తెచ్చిన కరువు కాదు..

- ఎప్పుడూ అనుములే కాదు.. అన్నారం కూడా పట్టించుకోండి: కేటీఆర్
- నీళ్లు లేక రాష్ట్రంలో రైతులు ఏడుస్తుంటే.. నీళ్లు పంపింగ్ చేయకుండా రేవంత్ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.
- సీఎం రేవంత్ నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ కక్షతో ప్రజలపై రుద్దుతున్న కరువు అని అన్నారు.
- ముఖ్యమంత్రికి దేవాదుల ఎక్కడుందో, నల్లమల్ల ఎక్కడుందో తెలియదు అంటూ ఎద్దేవా చేశారు.



నీళ్లు లేక రాష్ట్రంలో రైతులు ఏడుస్తుంటే.. నీళ్లు పంపింగ్ చేయకుండా రేవంత్ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. సీఎం రేవంత్ నోటికి వచ్చినట్టు మాట్లాడు తున్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ కక్షతో ప్రజలపై రుద్దుతున్న కరువు అని అన్నారు. ముఖ్య మంత్రికి దేవా దుల ఎక్కడుందో, నల్లమల్ల ఎక్కడుందో తెలియదు అంటూ ఎద్దేవా చేశారు.మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'మేడిగడ్డతో సంబంధం లేకుండానే కన్నెపల్లి నుంచి మిగతా 2లో







లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com



## రష్యా చమురు కొంటే 500 శాతం సుంకం

ట్రంప్ ప్రభుత్వంతో నలుగురు అమెరికా సెనెటర్లు ఇప్పటికే ఒప్పందానికి వచ్చినట్లు ప్రకటించారు. రష్యా యుద్ధానికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న దేశాలపై కఠిన చర్యలు తీసుకోవడమే ఈ బిల్లు ఉద్దేశమని తెలిపారు. రష్యా నుంచి చమురు, సహజ వాయువు, యురేనియం, పెట్రోలియం ఉత్పత్తులు కొనుగోలు చేసే దేశాలే లక్ష్యంగా చేసుకున్నారు. ఆయా దేశాల నుంచి అమెరికాకు వెళ్లే వస్తువులపై 500 శాతం వరకు సుంకం విధించే ప్రతిపాదనను బిల్లులో పొందుపర్చారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే భారత్‌పై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ఎందుకంటే రష్యా నుంచి అత్యధికంగా చమురు దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ ఒకటి. గతంలోనూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహమ్ భారత్, చైనాలను ఉద్దేశించి హెచ్చరికలు చేశారు. రష్యా చమురు కొనుగోళ్లు కొనసాగిస్తే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. అయితే అమెరికా జాతీయ భద్రతకు అవసరమైతే ఏదైనా దేశానికి 180 రోజుల మినహాయింపు ఇచ్చే అవకాశం బిల్లులో ఉంచారు. ఈ బిల్లుకు అమెరికా సెనెట్‌లో ఇప్పటికే 84 మంది సభ్యులు మద్దతు ప్రకటించారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు రష్యాపై మరింత ఒత్తిడి తీసుకురావడమే దీని లక్ష్యమని సెనెటర్లు చెబుతున్నారు. మరోవైపు అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో ఈ బిల్లు ఆమోదం పొందితే భారత్ వంటి దేశాల ఇంధన దిగుమతులు, వాణిజ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోం

ప్రకటించిన కొన్ని రోజులకే టెహ్రాన్ తీవ్రంగా స్పందించింది. ఒప్పందంలోని నిబంధనలను అమెరికా ఉల్లంఘిస్తే, తాము కూడా 'తగిన ప్రతిచర్య' తీసుకుంటామని గట్టిగా హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒక ప్రకటన విడుదల చేశారని అక్కడి ప్రభుత్వ టీవీ వెల్లడించింది. చర్చల కోసం తాము అమెరికాను అభ్యర్థించామన్న ట్రంప్ వాదనలను కూడా ఇరాన్ తోసిపుచ్చింది. కేవలం మధ్యవర్తిగా ఉన్న ఖతార్ ప్రతినిధుల పర్యటనను మాత్రమే అంగీకరించామని స్పష్టం చేసింది. మరోవైపు ఇరాన్ నేత మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ మరింత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో యుద్ధం ఇరాన్ లొంగిపోవడంతో ఎప్పటికీ ముగియదని ఆయన స్పష్టం చేశారు. "ఒకవేళ అమెరికా ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే, మమ్మల్ని మేము రక్షించుకోవడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నాం. వారికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడి, ఇరాన్ ప్రజల హక్కులను కాపాడుకుంటాం" అని ఆయన పేర్కొన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో చర్చల సమయంలో తమకు వారిపై ఏమాత్రం నమ్మకం లేదని స్పష్టంగా చెప్పినట్లు ఘలీబాఫ్ తెలిపారు. "యుద్ధానికి సిద్ధంగా ఉన్నవారే అమెరికాతో చర్చలు జరపగలరు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ వ్యవస్థాపకుడు ఆయతుల్లా రుహోల్లా ఖొమైనీ మనవడు అలీ ఖొమైనీ కూడా ఇదే తరహాలో స్పందించారు. అమెరికాతో చర్చలు అంటే శాంతి కోసం కాదని, అది కూడా యుద్ధంలో ఒక భాగమేనని అన్నారు. "నేరపూరిత అమెరికాతో మనం శాంతిని ఎలా కోరుకోగలం? అమెరికాతో శాంతి చర్చలు జరపాలనుకునేవాడు దేశద్రోహి. అమెరికాకు స్నేహ సందేశం పంపే వారి నోరు అపవిత్రమైనది" అని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత నెలలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరినప్పటికీ, మధ్యప్రాచ్యంలో పరస్పర దాడులు జరగడంతో కాల్పుల విరమణ ఒప్పందం బలహీనపడింది.

## పునర్వినియోగ బూస్టర్ అభివృద్ధిలో చైనా విజయం

చైనా హైనాన్ ప్రావిన్స్ నుంచి శుక్రవారం ఆకాశానికి ఎగిరిన లాంగ్ మార్చ్--10బి నిర్దేశిత కక్ష్యలో పేలోడ్‌ను చేర్చినట్లు చైనా వార్తా పత్రిక జిన్‌హువా తెలిపింది. అయితే ఇదే ప్రయోగంలో రాకెట్ మొదటి దశ బూస్టర్‌ను నియంత్రిత పద్ధతిలో పొందడంలోనూ విజయం సాధించింది. రాకెట్ నుంచి మొదటి, రెండవ దశలు విడిపోయిన తరువాత మొదటి దశ బూస్టర్ సముద్రంపై ఏర్పాటు చేసిన ఒక ప్లాట్‌ఫామ్‌పై ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యవస్థలో సురక్షితంగా వాలింది. మళ్లీ మళ్లీ వాడగల రాకెట్ బూస్టర్ల అభివృద్ధిలో ఇదో కీలక ఘట్టం. చైనా గత డిసెంబర్‌లోనూ రెండు పునర్వినియోగ రాకెట్ బూస్టర్లను ప్రయోగించినప్పటికీ అవి స్పేస్ ఎక్స్ రాకెట్ల మాదిరిగా నిట్టనిలువుగా నేలను చేరడంలో విఫలమైనట్లు హాంకాంగ్‌లోని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ తెలిపింది. ఈసారి మాత్రం ప్రయోగం, బూస్టర్ రికవరీ రెండూ విజయవంతంగా పూర్తయ్యాయి. లాంగ్ మార్చ్--10బి రాకెట్ సుమారు 63 మీటర్లు ఎత్తు, ఐదు మీటర్ల వ్యాసం కలిగి ఉంటుంది. మోసుకెళ్లగల పేలోడ్ సామర్థ్యం16 టన్నులు. మొదటి దశ బూస్టర్ సముద్ర ప్లాట్‌ఫామ్‌పై దిగుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## కన్నెపల్లి పంపులను ఆన్ చేయండి

బీజేపీ నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని స్పష్టం చేశారు. ఈ మేరకు రిటైర్డు ఇంజనీర్లతో కలిసి శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మేడిగడ్డ బ్యారేజీని నింపాలని గానీ, చుక్క నీరు నిల్వ చేయాలని గానీ తాము కోరడం లేదని ఈటల స్పష్టం చేశారు. ప్రాణహిత నుంచి వెళుతున్న నీరు కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి ఎత్తిపోయడానికి అనుకూలంగా ఉందని, ఆ నీటిని పంపింగ్ చేసి రైతులకు ఇవ్వాలని అడుగుతున్నామని అన్నారు. కన్నెపల్లి నుంచి నీటిని పంపింగ్ చేసి అన్నారంలో వేయాలని, అన్నారం నుంచి సుందిళ్లకు, అక్కడి నుంచి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు తరలించవచ్చని ఈటల తెలిపారు. ఎల్లంపల్లి నుంచి ఎక్కడికైనా ఎన్ని టీఎంసీలనైనా పంపింగ్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు. రాజకీయాలు అడ్డుపెట్టుకుని రైతుల జీవితాలతో చెలగాటమాడితే ఊరుకోబోమని హెచ్చరించారు. సీఎం రేవంత్, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భేషజాలకు వెళ్లకుండా, రాజకీయాలు చేయకుండా రైతుల ఆందోళనను అర్థం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే వేసిన విత్తనాలకు కుండలతో, ట్యాంకర్లతో నీటిని అందిస్తున్నారని, కనీసం ఒక్క తడికి నీరిచ్చినా పంట నిలుస్తుందని తెలిపారు. కాగా, తెలంగాణ బిడ్డనైన తనకు 'తెలంగాణ ఫస్ట్... తర్వాత పార్టీ . తర్వాతే నేను' అని ఈటల చెప్పారు.

## పోక్సో కేసులకు అడ్డాగా తెలంగాణ.. ఎందుకింత భయం సీఎం గారు..?

అదుపులోకి తీసుకోగా.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పట్నం నరేందర్ రెడ్డిని శంకర్‌పల్లి వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఇక పటోళ్ల కార్తీక్ రెడ్డిని కూడా హౌస్ అరెస్టు చేశారు.+వశీస్త్రతీఖజూస్త్రఖఱ =వటవతీవఅఏవబీఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో తెలంగాణ పోక్సో కేసులకు అడ్డాగా మారిందని ఆరోపించారు. అరెస్టు చేయాల్సింది మమ్ములను కాదు రేవంత్ రెడ్డి.. ఆరుగురిని పాశవికంగా హత్య చేసిన నిందితుడిని అని హితవు పలికారు. నిందితుడు ఇంకా పరారీలోనే ఉన్నాడు. తమరు మాత్రం ఖమ్మంలో పిక్నిక్ లో బిజీగా ఉన్నారు.నేరం జరిగి 55 రోజులయినా ఇంతవరకు పోలీసులు నిందితుడిని ఇంతవరకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. పోలీసులు అంతా రేవంత్ రెడ్డి వారి సోదరులను కాపాడడంలో బిజీగా ఉన్నారు. బాధిత కుటుంబాలను పరామర్శించి న్యాయం కోసం షాబాద్‌కు పోదామని బయలుదేరితే చేవెళ్లలో పోలీసులు నన్ను, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిని అరెస్టు చేసి శంకర్ పల్లి పోలీసు స్టేషన్‌లో బంధించారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రా రెడ్డి, సత్యవతి రాథోడ్ ను కూడా అరెస్టు చేశారు. ఎందుకింత భయం సీఎం గారు..? వెంటనే రాజీనామా చేయండి. బాధ్యులైన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఆ ఆరు హత్యలకు బాధ్యుడు సీఎం రేవంతే.

ఈ క్రమంలోనే రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పడంపై విపక్షాలు, అధికార పక్షాల మధ్య విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. తాజాగా, భారత్ రాష్ట్ర సమితి నాయకురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఈ ఆరు హత్యలపై 'ఎ' (ట్విట్టర్) వేదికగా రియాక్ట్ అయ్యారు. హైదరాబాద్ నగర శివార్లలో ఒకేరోజు ఆరు హత్యలు జరిగాయంటూ రాష్ట్రంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ ఉన్నాయా అనే అనుమానం కలుగుతోందని అన్నారు.పోక్సో కేసులో అరెస్ట్ అయి బెయిల్‌పై బయటకు వచ్చిన నిందితుడు 17 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి ఆమెను, తల్లిని, నాయనమ్మను అతి కిరాతకంగా హత్య చేశాడని కవిత పేర్కొన్నారు. చివరికి కనికరం కూడా లేకుండా భార్య, పిల్లలను చంపేయడం దారుణమని అన్నారు. ఇన్ని హత్యలు చేస్తున్నా నిఘా వ్యవస్థ, పోలీసులు నిందితుడిని ఆపలేకపోవడం సిగ్గుచేటని కామెంట్ చేశారు. ఇంతటి క్రూర నేర ప్రవృత్తి ఉండి పరారీలో ఉన్న నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని.. కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక రాష్ట్రంలో ఆరుగురి హత్యలకు కారణమైన, సీఎం మరియు హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి తన పదవులకు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## పక్కా వ్యూహాలతో రేవంత్ రెడ్డి వేగం పెంచారు

ఆయన నిర్ణయాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో చురుగ్గా లేని ప్రజాప్రతినిధులను ముఖ్యమంత్రి ఇప్పటికే అప్రమత్తం చేశారన్నారు. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగరేసేలా 117 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధమయ్యాయని తెలిపారు.తన రాజకీయ భవిష్యత్తు, సంగారెడ్డి నియోజకవర్గంపై వస్తున్న ప్రచారానికి జగ్గారెడ్డి గట్టిగా జవాబిచ్చారు. తాను కేవలం సంగారెడ్డి నుంచి పోటీ చేయనని మాత్రమే అన్నానని, అంతేకానీ ఎన్నికల బరి నుంచే తప్పుకుంటానని ఎక్కడా చెప్పలేదన్నారు. భవిష్యత్తులో సంగారెడ్డి స్థానం మహిళలకు కేటాయించినా, లేదా సాధారణ స్థానంగా ఉన్నా సరే.. అక్కడ నుంచి తన అర్ధాంగి నిర్మలనే అభ్యర్థిగా బరిలో ఉంటారని స్పష్టం చేశారు. విపక్షాల విమర్శలు, సర్వేలను చూసి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఇదే క్రమంలో సొంత పార్టీ నేతలకు కూడా జగ్గారెడ్డి హితవు పలికారు. గతంలో కేసీఆర్ మొదటిసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఎమ్మెల్యేల పనితీరుపై ఇలాంటి సర్వేలే వచ్చాయని గుర్తుచేశారు. రాజకీయాల్లో ఎవరూ ఎప్పటికీ శాశ్వత వీరులు కారని, తామే గొప్ప అనుకుంటే సాగదన్నారు. ముఖ్యమంత్రి హెచ్చరించిన తర్వాత కూడా తీరు మార్చుకోని ప్రజాప్రతినిధులకు వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలో లేదో ముఖ్యమంత్రి, పార్టీ అధిష్ఠానం మాత్రమే నిర్ణయిస్తారని తేల్చి చెప్పారు.

# 'గత ఎన్నికలకు ఆరు నెలల ముందే జోస్యం చెప్పా'

ఇది భద్రాచలం రాముడి సాక్షిగా చెబుతున్నమాట అని, కేసీఆర్ రాసిపెట్టు కోవాలంటూ కూడా సవాల్ విసిరారు. 2028లో ఎన్నికలు కాదు.. 2029 జూన్‌లో ఎన్నికలు జరుగుతాయన్నారు. పార్లమెంట్‌కు 26 అసెంబ్లీకి 182 సీట్లు పెరుగుతాయని కూడా రేవంత్ జోస్యం చెప్పారు.ఖమ్మం జిల్లాలోని జగన్నాథపురంలో రైతు ఆశీర్వా సభ నిర్వహించారు. ఈ సభలో రైతు భరోసా కింద నిధులు విడుదల చేశారు సీఎం రేవంత్. రైతు భరోసా కింద రూ. 1009 కోట్లు విడుదల చేశారు సీఎం రేవంత్. ఇప్పటికే 74 లక్షల మందికి పెట్టుబడి సాయం అందగా, తాజాగా మరో రూ. 1000 కోట్లు విడుదల చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇప్పటివరకూ రైతు భరోసా కింద రైతులకు మొత్తం రూ. 8, 759 కోట్ల నిధులు విడుదల చేశారు. దీనిలో భాగంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రజాపాలనను ఆశీర్వదించ చదానికి వచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లా తనకు గుండె లాంటిదని వ్యాఖ్యానించారు. గడిచిన 10 ఏళ్ల రాష్ట్రంలో రాక్షస పాలన సాగిందంటూ మండిపడ్డారు. గత పాలనలో గిట్టుబాటు ధర అడిగిన గిరిజనులకు బేడీలు వేశారని ఆరోపించారు. చెప్పింది చెప్పినట్లు చేయడం వల్లనే ప్రజాతీర్పు తమకు అనుకూలంగా ఉందన్నారు. 'కౌరవ వంశాన్ని' తెలంగాణ గడ్డ నుంచి తరిమికొడతామని విమర్శించారు.రైతుభరోసా చివరి విడత నిధులు విడుదల చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఉత్తమ్, వాకిటి, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ప్రభుత్వ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్రమోహన్, ఎంపీలు బలరాంనాయక్, రఘురాంరెడ్డి, విప్‌లు ఆది శ్రీనివాస్, రామచంద్రునాయక్, ఎమ్మెల్యేలు కనకయ్య, రాగమయి, వెంకటేశ్వర్లు, రాందాస్ తదితరులు‌గత ఎన్నికలకు ఆరు నెలల ముందే జోస్యం చెప్పా. ఇప్పుడు 2029 ఎన్నికల జోస్యం 36 నెలల ముందు ఖమ్మం గడ్డ మీద నుంచి చెబుతున్నా. అసెంబ్లీ ఎన్నికలు 2029 మే -- జూన్ మధ్య జరుగుతాయి. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ సీట్లు 26కి, 119 అసెంబ్లీ నియోజకవర్గాలు 182కు పెరుగుతాయి. 182 శాసనసభ స్థానాల్లో 117 సీట్లకు పైగా గెలిచి రాష్ట్రంలో రెండోసారి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది.అలాగే 20 ఎంపీ స్థానాలు కూడా కాంగ్రెస్ గెలుచుకుని రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. కౌరవ వంశంగా ఉన్న కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ గడ్డ మీద నుంచి పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరు. ఇది భద్రాచలం రాముడి మీద ఆన. కాస్కో చంద్రశేఖర్‌రావు...' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ వద్ద జరిగిన రైతు ఆశీర్వాద సభలో రైతు భరోసా నిధుల విడుదలతోపాటు రూ.1,009 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. '2023 జూలైలో భట్టి పాదయాత్ర ముగింపు, పొంగులేటి కాంగ్రెస్‌లో చేరిక సందర్భంగా ఖమ్మంలో రాహుల్‌గాంధీ బహిరంగ సభ నిర్వహించాం. సభకు ఖమ్మం జిల్లా ప్రజలు లక్షలాదిగా తరలివచ్చారు. ఈ సభ తర్వాత గాంధీభవన్‌లో పాత్రికేయ మిత్రులు కలిసి బీజేపీ వేగంగా వస్తోంది, బీఆర్ఎస్, కేసీఆర్ మాయమాటలు, మూటలను తట్టుకుని ఎన్నికల్లో ఎలా గెలుస్తారు? అని అడిగారు.కానీ ఖమ్మం సభ చూశాక కాంగ్రెస్ పార్టీ నుంచి 65 మంది ఎమ్మెల్యేలు గెలుస్తారు, సీపీఐ ఒక్క సీటు గెలుస్తుంది, బీజేపీ 8 --9 సీట్లు, ఎంఐఎం 6--7 సీట్లు పోగా మిగిలిన చోట్ల మాత్రమే కేసీఆర్, కేసీఆర్ భజనపరులు గెలుస్తారని చెప్పా. అదే తరహాలో కాంగ్రెస్ 64 సీట్లు గెలవగా.. ఉప ఎన్నికల్లో ప్రజలు మరో రెండు సీట్లు ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లోనూ అలాగే జరిగింది. ప్రజాతీర్పు ద్వారా పాపాల భైరవుడిని ఫార్మ్ హౌస్‌లో బంధించినం..' అని రేవంత్ అన్నారు. 'రేవంత్‌రెడ్డి సర్వే చేసుకుంటే మేము గెలుస్తున్నామని వచ్చిందని మాట్లాడుతున్నారు.. అన్నం తినేటోడు ఎవడన్నా ఎన్నికలు ఎన్నడు ఉంటాయో తెలవకుండా సర్వేలు చేయిస్తడా?..' అని మాజీ మంత్రి కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం విమర్శలు చేశారు. 'మొన్న కన్నెపల్లి పంపులు. మేడిగడ్డలో నీళ్లు నింపండి, కన్నెపల్లి ఎత్తండన్నడు. మేడిగడ్డ గేట్లు దించి నీళ్లు నిలబెడితే.. రేపు తెగిపోతే భద్రాచలం రాముడే ఉండడు. ఖమ్మం జిల్లాలో 44 ఊర్లు కొట్టుకుపోతాయి. నీ లుచ్చా రాజకీయాల కోసం మేడిగడ్డ నింపి, భద్రాచలం కొట్టుకుపోయేటట్టు చేయాల్నా?..' అని మాజీమంత్రి హరీశ్‌రావును ఉద్దేశించి రేవంత్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. రైతుల కోసం 30 నెలల కాలంలో రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు పెట్టాం. సన్న బియ్యంతో కోట్లాది మంది ప్రజలకు బుక్కెడు బువ్వ పెట్టే కార్యక్రమం జరుగుతోంది. రైతును రాజును చేయాలన్న ఆలోచనతో తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కాంగ్రెస్‌ది. ఉచిత కరెంటు మా పేటెంట్. 2004లో ఎల్‌బీ స్టేడియంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మొట్టమొదటి సంతకం పెట్టి, రైతాంగానికి ఉచిత కరెంట్ అందించడంతో పాటు రైతుల మీద ఉన్న వేల కేసులను తొలగించారు..' అని సీఎం తెలిపారు. 'మోదీ, అమిత్ షా.. మమతా బెనర్జీ పార్టీ, ఆప్‌ను చీల్చి, ఇతర పార్టీలను లొంగదీసుకుని సీట్లు పెంచాలన్న బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపజేసుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఈ పాపంలో వాళ్లు విజయం సాధించడానికి అవకాశం ఉంది. అందుకే రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలు పెరుగుతాయి. ఈనెల 20న ఢిల్లీకి వెళ్తున్నా, మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీని కలుస్తున్నా. 26 పార్లమెంట్ సీట్లలో 20 సీట్లు తెలంగాణ నుంచి మేము అందిస్తామని చెప్పదలుచుకున్నా. ఖమ్మంలో, ఇదే ప్రాంతంలో 5 లక్షల మందిని ఆహ్వానించి రాహుల్‌గాంధీతో సభ ఏర్పాటు చేస్తాం. భద్రాద్రి రాములోరి ఆశీర్వాదంతో రాహుల్‌గాంధీని దేశానికి ప్రధానమంత్రిని చేసేవరకు మనం విశ్రమించొద్దు..' అని రేవంత్ పిలుపునిచ్చారు. సభావేదిక పైనుంచి రైతు భరోసా నిధులు బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంతో పాటు, యాసంగి సీజన్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్నకు గాను రైతులకు రూ.3,504 కోట్లు సీఎం విడుదల చేశారు. భూధార్‌కు సంబంధించి పైలట్ గ్రామంగా సర్వే పూర్తి చేసిన ఖమ్మం జిల్లా ములుగుమాడులోని రైతులు ముగ్గురికి లాంఛనంగా ఈ--పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేశారు. సోషల్ మీడియా సైబర్ నేరాల నియంత్రణకు వెంటనే ఒక ప్రత్యేక 'టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేయాలని, అవసరమైతే నిపుణులను బయటి నుంచి తీసుకోవాలని సూచించింది. అంతేకాకుండా, ఈ కేసులలో ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కొత్తగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించుకోవాలని స్పష్టం చేసింది. ఈ కార్యాచరణపై ఇప్పటికే ఉన్న కేబినెట్ సబ్ కమిటీలోనూ చర్చించనున్నారు.

# మేడిగడ్డను ముట్టకుండా కన్నెపల్లి నుండి అన్ని జలాశయాలు నింపొచ్చు

నీటిని విడుదల చేయవచ్చు. రోజుకు రెండు టీఎంసీల చొప్పున నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు. గోదావరి బేసిన్‌లో 77 శాతం నీళ్లు లేవు. సీఎం రేవంత్ రెడ్డి భేషజాలకు పోతున్నారు. మేము కన్నెపల్లికి పోగానే సీఎం రేవంత్ రెడ్డికి కోపం వచ్చింది. గేట్లు దించితే మేడిగడ్డ కొట్టుకుపోతుందని.. భద్రాచలం రాముడికి ముప్పు వస్తుందని అంటున్నారు. ఎల్‌నినో అంటూ రేవంత్ రెడ్డి తప్పించుకుంటున్నారు. సీఎం రేవంత్ నోటికి ఎన్నిసార్లు మాట్లాడుతున్నారు. సీఎం బందరం బయటపడింది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు. రోజుకు 9 టీఎంసీల నీళ్లు కొండకు వృథాగా పోతున్నాయి. ఈ నీళ్లతో తెలంగాణలోని అన్ని రిజర్వాయర్లు నింపవచ్చు.గేట్లు తెరిస్తే మేడిగడ్డ కొట్టుకుపోతుందని రేవంత్ అంటున్నారు. రేవంత్‌కు ప్రాజెక్ట్‌లపై అవగాహన తెచ్చుకోవాలి. గతంలో భారీ వరద వచ్చినా మేడిగడ్డ తట్టుకుని నిలబడింది. అన్నారం, సుందిళ్లకు కూడా ఎలాంటి నష్టం జరగలేదు. నీళ్లు లేక రాష్ట్రంలో రైతులు ఏడుస్తుంటే.. నీళ్లు పంపింగ్ చేయకుండా రేవంత్ పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ కక్షతో ప్రజలపై రుద్దుతున్న కరువు. వరదను తట్టుకుని మేడిగడ్డ.. మేడిగడ్డగా నిలబడింది. కాళేశ్వరంపై బురద చల్లేందుకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. కాళేశ్వరంపై రేవంత్ అజ్ఞాన ప్రదర్శన చేశారు.మాపై కక్ష ఉంటే కేసులు.. కానీ, రైతులను పగబట్టకు. మీ రాజకీయం కోసం లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టొద్దు. ఏ ముఖ్యమంత్రి అయినా రాష్ట్ర ప్రయోజనాల కోసం కొట్లాడాలి. కానీ, మన సీఎం మాత్రం సొంత రాష్ట్ర ప్రయోజనాలనే పణంగా పెడుతున్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్‌పై ఒక్కనాడైనా సీఎం రేవంత్ రివ్యూ చేశారా?. ముఖ్యమంత్రికి దేవాదుల ఎక్కడుందో, నల్లమల్ల ఎక్కడుందో తెలియదు. ఎప్పుడు అనుముల గురించే కాదు.. అన్నారం గురించి కూడా పట్టించుకోండి" అంటూ కామెంట్ చేశారు.గోదావరిలో కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 2022 వరదల ఫోటోలు చూపి కన్నెపల్లి మునిగిందని అద్దమైన మాటలు మాట్లాడుతున్నారు.ఒకవైపు నీళ్లు లేక రైతులు ఏడుస్తుంటే.. రేవంత్ రెడ్డి ఏమో మా మీద కోపంతో నీళ్లు ఇవ్వకుండా ఇవ్వడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఎక్కడా నీళ్లు లేకపోయినా కన్నెపల్లిలో మాత్రం నీళ్లు ఉన్నాయని.. మేడిగడ్డను ముట్టకుండా కన్నెపల్లి నుండి అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి, మిడ్ మానేరు అన్ని జలాశయాలు నింపొచ్చని కేటీఆర్ వివరించారు. రిటైర్డ్ ఇంజినీర్ల నివేదిక చూసి అయినా సోయి తెచ్చుకో రేవంత్ రెడ్డి అని కేటీఆర్ హితవు పలికారు. మేడిగడ్డ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు అని రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసింది. కన్నెపల్లి వద్ద ప్రస్తుతం 96.79 మీటర్ల నీళ్లు ప్రవహిస్తున్నాయి, కానీ 94 మీటర్లకే పంపులు ఆన్ చేయవచ్చు. మరో 100 రోజులు కన్నెపల్లి వద్ద ఇదే తరహా ప్రవాహం ఉంటుంది.100 రోజుల్లో రోజుకి 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల లిఫ్ట్ చేస్తే, గోదావరి బేసిన్లో ఉన్న అన్ని రిజర్వాయర్లు నింపి సస్యశ్యామలం చేసే అవకాశం ఉందని ప్రభుత్వానికి రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. మా మీద కక్షతో రైతుల నోట్లో మట్టి కొట్టకు.. కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేసే కుట్రలో రైతులకు నీళ్లు ఇవ్వకుండా వాళ్లని ఆగం చేయకు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ కోరారు.గోదావరిలో పుష్కలంగా లక్ష క్యూసెక్కుల నీళ్లు వరదలాగా కిందకి పోతుంటే అక్కడ ఎత్తిపోయడానికి నీళ్లు లేవు అన్నవాడు బుర్రతక్కువ వాడా..? లేదా రైతుల కోసం ఈ పని చేయమన్నోడు బుర్రతక్కువ వాడా..? అని కేటీఆర్ అన్నారు. కన్నెపల్లి వద్ద 93 మీటర్ల నుండే నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉంటే.. రాజకీయ ద్వేషంతో కళ్లు మూసుకున్న రేవంత్ రెడ్డి బుర్రతక్కువ వాడివా కాదో చెప్పాలన్నారు. అలాగే మేడిగడ్డ వద్ద 97 మీటర్ల ఎత్తులో నీళ్లు పోతుంటే కళ్లు ఉండి చూడలేని నువ్వు బుర్రతక్కువ వాడివా.. లేదా వాస్తవాలు చూపించే మేము తెలివి లేనివాళ్లమో చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం వల్ల మునిగే భద్రాచలాన్ని పట్టకొని మేడిగడ్డ వల్ల మునిపోతుంది అంటున్న నీకు బుర్రలేదు..రైతాంగం మొత్తం కన్నెపల్లి నుండి నీళ్లు ఇవ్వమంటే పట్టించుకోని వాడిని బుర్రతక్కువ వాడు అనాలా లుచ్చా అనాలా..? అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. గురువు కోసం నీళ్లు కిందకి వదులుతున్నావా..? అని రైతులు అడిగితే దానికి సమాధానం చెప్పే దమ్ము లేని దద్దమ్మ అనాలా, దరిద్రుడు అనాలా, ఏమనాలో చెప్పాలని కేటీఆర్ అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి ఎత్తిపోతలు, రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి సంక్షోభంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# మాట తప్పడు.. పార్టీలు మారడం నీ సంస్కృతి

రేవంత్‌రెడ్డి 20 ఏళ్ల రాజకీయ చరిత్ర, తన 25 ఏళ్ల రాజకీయ చరిత్రే అందుకు నిదర్శనమని శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టంచేశారు. భద్రాద్రి శ్రీరాముడి సాక్షిగా సంపూర్ణ రుణమాఫీ చేస్తానని రేవంత్ చేసిన ప్రమాణం ఏమైందని ప్రశ్నించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు ఎత్తిపోయలేని తన చేతగానితనాన్ని సీఎం అబద్ధాలతో కప్పిపుచ్చాలని చూడటం హీనమైన చర్య అని మండిపడ్డారు. 28 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినప్పుడే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు చెక్కు చెదరలేదని, ఇప్పుడు వస్తున్న లక్ష క్యూసెక్కుల వరదకు ఏదో జరుగుతుందని ఎందుకు భ్రమలు కల్పిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం నీటిని వదిలేస్తుంటే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టిసీమ, తాడిపూడి, పురుషోత్తపట్నం, పుష్కర ఎత్తిపోతల ద్వారా రోజుకు 3 టీఎంసీల చొప్పున ఇప్పటికే 60 టీఎంసీలకు పైగా వినియోగించుకుందని తెలిపారు. పట్టిసీమలో మొత్తం 24 మోటార్లను ఫుల్ రన్‌లో ఉంచి గోదావరి జలాలను ఏపీ ప్రభుత్వం కృష్ణా డెల్టాకు తరలిస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం మాత్రం చేతులు ముడుచుకుని కూర్చోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణకు నష్టంచేసే.. తన గురువు చంద్రబాబుకు జలకప్పం కడుతున్నట్లుగా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బాహుబలి పంపులు సిద్ధంగా ఉన్నా.. ఆన్ చేయకపోవడం చంద్రబాబుతో చీకటి ఒప్పందంలో భాగమేనని విమర్శించారు. కన్నెపల్లి వద్ద లక్ష క్యూసెక్కుల ప్రవాహం ఉన్నా పంపులు ఆన్ చేయకుండా నీటిని దిగువకు వదిలేయడం తెలంగాణ రైతాంగానికి రేవంత్ చేస్తున్న నమ్మక ద్రోహమని మండిపడ్డారు. నీళ్లు ఉండి కూడా వాడుకోకపోవడం కంటే పెద్ద వైఫల్యం ఇంకేముంటుందని హరీశ్‌రావు నిలదీశారు. రైతుల కడుపు కొట్టే రాజకీయాలు మంచివి కావని హితవు పలికారు.తెలంగాణను కరువు కోరల్లోకి నెట్టే చంద్రబాబు రుణం తీర్చుకునే రాజకీయాలు మానుకోవాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ ద్వేషంతో తెలంగాణ రైతుల భవిష్యత్తును బలిచేయడం క్షమించరాని నేరమని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ తాగు, సాగునీటి గోసకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. వెంటనే కన్నెపల్లి పంపులు ఆన్ చేసి ఎల్లంపల్లి, అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్నసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను నింపాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మాట తప్పడం..పార్టీలు మారడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయ సంస్కృతి కావొచ్చని, తనది కాదని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు అన్నారు. రేవంత్ 20 ఏళ్ల రాజకీయ చరిత్ర, తన 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానమే అందుకు నిదర్శనమన్నారు.

## క్రీడలే వారధి.. భారత్-న్యూజిలాండ్ మధ్య శతాబ్దపు క్రీడా సంబంధాలు

కలిసి ఆక్లాండ్‌లో జరిగిన 'స్పోర్టింగ్ పోకస్' కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పర్యటన ద్వారా మోదీ తన క్రీడా దౌత్యానికి మరింత పదును పెట్టారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. "భారత్, న్యూజిలాండ్ మధ్య క్రీడలు ఎల్లప్పుడూ బలమైన వారధిగా నిలిచాయి. ఈ ఏడాదితో మన మధ్య క్రీడా సంబంధాలు ఏర్పడి ఒక శతాబ్దం పూర్తవుతోంది. ఆక్లాండ్‌లో ప్రధాని లక్సన్‌తో కలిసి నేను పాల్గొన్న స్పోర్టింగ్ పోకస్‌లో అత్యాధునిక క్రీడా ఆవిష్కరణలను చూశాను. టెక్నాలజీ, సృజనాత్మక క్రీడా భవిష్యత్తును ఎలా తీర్చిదిద్దుతున్నాయో, మన రెండు దేశాలను మరింత దగ్గరికి ఎలా చేరుస్తున్నాయో చూడటం అద్భుతంగా ఉంది" అని మోదీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.అంతర్జాతీయ స్థాయిలో క్రీడా భాగస్వామ్యాలను బలోపేతం చేయాలనే తన విస్తృత ప్రయత్నాల్లో భాగంగానే ప్రధాని మోదీ ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కొన్ని రోజుల క్రితమే ఆయన ఆస్ట్రేలియా పర్యటనలోనూ ఇదే తరహాలో క్రీడా సంబంధాలపై దృష్టి సారించారు. మెల్‌బోర్న్‌లోని చారిత్రక క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)లో జరిగిన భారత్-ఆస్ట్రేలియా క్రీడా సంబంధాల వేడుకలో మోదీ పాల్గొన్నారు.ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, విక్టోరియా ప్రీమియర్ జెసింటా అలన్‌తో కలిసి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. అక్కడ క్రికెట్, కబడ్డీ, ఆస్ట్రేలియన్ రూల్స్ ఫుట్‌బాల్ ఆడుతున్న యువ క్రీడాకారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమానికి ఆస్ట్రేలియా క్రీడా దిగ్గజాలైన స్టీవ్ వా, లీసా స్థలేకర్ వంటి వారు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ కలిసి 'భారత్-ఆస్ట్రేలియా క్రీడా సహకార రోడ్‌మ్యాప్'ను ప్రారంభించారు. ఇరు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో క్రీడలు, సాంస్కృతిక మార్పిడి, ప్రజల మధ్య సంబంధాలు కీలక స్తంభాలని ఈ రోడ్‌మ్యాప్ నొక్కి చెబుతోంది.భవిష్యత్ దశాబ్దంలో క్రీడా రంగంలో సహకారానికి అపారమైన అవకాశాలున్నాయని మోదీ అన్నారు. భారత్ 2030లో కామన్వెల్త్ క్రీడలకు, ఆస్ట్రేలియా 2032లో బ్రిస్బేన్ ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వనున్నాయని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో క్రీడలు, సంబంధిత పరిశ్రమలలో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంపొందించడానికి ఇది ఒక సువర్ణావకాశమని ఆయన వివరించారు. ఇదే సమయంలో ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టుకు మోదీ అభినందనలు తెలిపారు. క్రీడా వైజ్ఞానం, యువత భాగస్వామ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి రంగాల్లో కలిసి పనిచేయడానికి గొప్ప అవకాశాలున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.నిర్వహించిన ఈ టెలి కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ, బీఎల్ఏల బాధ్యతలు, ఓటర్ల అవగాహన, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా పోరాటాల అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు.

# ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే

కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. INS మహేంద్రగిరి యుద్ధనౌకను శనివారం ఆయన జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇండియన్ నేవీలో మహేంద్ర గిరి ఒక బలమైన శక్తిగా చేరిందని తెలిపారు. భవిష్యత్ యుద్ధాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రూపుదిద్దుకునే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. కానీ విజయం మాత్రం జాతీయ సంకల్పం, శిక్షణ పొందిన సిబ్బంది, బలమైన సైనిక సామర్థ్యాలపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి నూతన సాంకేతికతలు యుద్ధ స్వరూపాన్ని మారుస్తున్నప్పటికీ, అంతిమంగా విజయాన్ని నిర్ణయించేది సంప్రదాయ సైనిక సామర్థ్యాలు, భవిష్యత్ యుద్ధాలు ఏవిధంగా జరుగుతాయో చెప్పలేం గానీ, వాటిని గెలిచేది మాత్రం మన సైనికులు, విశ్వసనీయ సైనిక బలంతోనేనని ఆయన పేర్కొన్నారు. "ఒక యుద్ధనౌక నిర్మాణం అంటే ఒక పరిశ్రమల వ్యవస్థను నిర్మించడమే. ఉక్కు, ఎలక్ట్రానిక్స్, సెన్సార్లు, ప్రొపల్షన్ సిస్టమ్స్, సాఫ్ట్‌వేర్, లాజిస్టిక్స్ వంటి ఎన్నో రంగాలను ఇది ముందుకు నడిపిస్తుంది. దీనివల్ల లక్షలాది మందికి ఉపాధి లభిస్తుంది, కొత్త టెక్నాలజీలు అభివృద్ధి చెందుతాయి, దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుంది" అని తెలిపారు. మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్, షిప్‌బిల్డింగ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ స్కీమ్ వంటి పథకాల ద్వారా ఈ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

ఆయన ఇంకా ఏమన్నారంటే..

షిప్ ఎయిర్ క్రాఫ్ట్ కారియర్ టెక్నాలజీతో అండర్ వాటర్ టార్పెడో అభివృద్ధి చేస్తున్నాం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్స్, న్యూ టెక్నాలజీ , అడ్వాన్స్ షిప్ తీసుకొస్తున్నాం

డ్రోన్ టెక్నాలజీ తో, ఫుల్ సర్వీస్ షిప్స్‌తో సరికొత్త ఆధునిక యుద్ధ శక్తితో ముందుకు వెళ్తున్నాం

కొత్త పరిజ్ఞానం యుద్ధానికి మాత్రమే కాదు ఒకో సారి మరో దేశానికి సహకారంగా కూడా నిలుస్తాం

యుద్ధం మా నినాదం కాదు .. శాంతి, సర్వ ప్రపంచ శాంతి మా విధానం

ఆపరేషన్ సింధూర్ యుద్ధం కాదు

మన స్థిరత్వాన్ని బద్దలు కొడితే జరిగే పరిణామం చూపించాం

ఇండోపిసిఫిక్ సముద్ర స్నేహం కొనసాగుతోంది.

భారత్ వ్యతిరేక శక్తులకు తగిన సమాధానం ఎప్పటికప్పుడు చెప్తాం

మారిటైమ్ విజన్ 2030తో ముందుకు వెళ్తున్నాం

మారిటైమ్ డెవలప్మెంట్ ఫండ్ సిద్ధం చేశాం

షిప్ బిల్డింగ్ లో మరిన్ని ఎంఎస్ఎంఈలకు స్టార్టప్‌లకు మేలు చేస్తున్నాం

షిప్ బిల్డింగ్, ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్ కావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం

వరల్డ్ క్లాస్ మెరైటైం ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం

# నల్లగొండ పట్టణ వ్యాప్తంగా అర్ధ రాత్రి ప్రత్యేక నాకాబందీ.

**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 146 వాహనాలు సీజ్, 91 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు.**

**అనుమానితులు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా-జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ .**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.నల్గొండ పట్టణ పరిధిలో శనివారం అర్ధ రాత్రి ప్రత్యేక నాకాబందీ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల అమలు, అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల తనిఖీ, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. పట్టణ పరిధిలో మొత్తం 17 చెకింగ్ పాయింట్లలో 07 మంది సీఐలు, 24 మంది ఎస్ఐలు ఆధ్వర్యంలో సుమారు 200 మంది పోలీసు సిబ్బంది పాల్గొని వాహనాలను, అనుమానాస్పద వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 91 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితులను గుర్తించి కేసులు నమోదు చేశారు. 30 ట్రిపుల్ రైడింగ్, 09 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేయగా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 04 మోడిఫైడ్ సైలెన్సర్ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.అలాగే నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న 73 వాహనాలు, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన 97 మంది, వాహన పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న 81 మందిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. మొత్తం 146 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పాపిలాన్ పరికరం ద్వారా ఇద్దరు అనుమానితులను గుర్తించి వారి వివరాలను పరిశీలించారు. అలాగే 12 మంది రౌడీ షీటర్లను తనిఖీ చేసి, వారి కదలికలను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు అమర్చిన 02 బ్లాక్ ఫిల్మ్‌లను తొలగించారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి 134 ఈ-చలాన్లు, ఇతర ఉల్లంఘనలకు సంబంధించి 11 ఈ-పెట్టి కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రజల ప్రాణాల రక్షణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, మైనర్లతో వాహనాలు నడిపించడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం వంటి ప్రమాదకర చర్యలు తీవ్రమైన రోడ్డు ప్రమాదాలకు దారితీస్తాయని అన్నారు.ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని చట్టబద్ధ పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ప్రజల భద్రత కోసం ఇటువంటి ప్రత్యేక నాకాబందీ కార్యక్రమాలు జిల్లాలో నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,సి. ఐ లు ,ఎస్. ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, సామాజిక ,మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది.

**నకరికల్ పట్టణంలో 30 లక్షల వ్యయంతో నూతన పద్మశాలి కమ్యూనిటీ భువన డైనింగ్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన.పద్మశాలి సంఘ సభ్యులకు సామాజిక సంస్కృత కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ కమ్యూనిటీ భవనం ఎంతో ఉపయోగపడుతుంది. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తిచేసి నగరగాల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్తా. ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నకిరేకల్ పట్టణంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన పద్మశాలి కమ్యూనిటీ భవనం , డైనింగ్ హాల్ నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పద్మశాలి సంఘం సభ్యులకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ కమ్యూనిటీ భవనం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తూ, నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పద్మశాలి సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఆర్ ఏ, సి సి ఏ ఉత్వరులు ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు. వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధ్యక్షులు భైరబోయిన బిక్షం .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నల్గొండ జిల్లా కార్పొరేషన్ పరిధిలో పనిచేయుచున్న ఉద్యోగులకు తెలంగాణా ప్రజా ప్రభుత్వం 17% హౌజ్ రెంట్ అలవెన్స్( హెచ్ ఆర్ ఏ) మరియు (సి సి ఏ )సిటీ కాంపన్సెటరీ అలవెన్స్ అమలుకు జిల్లా గౌరవ కలెక్టర్ బి .చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది నల్లగొండ ను కార్పొరేషన్ చేయడం లో రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాత్ర పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేయడం జరిగింది, ఉద్యోగులకు డి ఎ ఏరియర్స్ అందించారు. అలాగే పెండింగ్ డి ఎ లు మరియు పి ఆర్ సి కూడా సాధ్యమైనంత త్వరగా అందజేయాలి అని కోరుకుంటూ ప్రజా ప్రభుత్వం మంచి పి ఆర్ సి అందజేస్తుంది అనే నమ్మకం ఉందని , జిల్లా ఉద్యోగులు రాష్ట్ర మంత్రివర్యులకు ,నల్లగొండ పట్టణ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కి ధన్యవాదములు తెలియజేశారు .ఈ కార్యక్రమం లో వైద్య ఆరోగ్య శాఖ ఐ ఎన్ టి యు సిజిల్లా అధ్యక్షులు భైరబోయిన బిక్షం జిల్లా కార్యదర్శి విశ్వనాధుల నర్సింహా చారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారతి జిల్లా కోశాధికారి మధుసూధన్, కొడదల రాములు, శ్రీధర్, నీలవేణి, నరేందర్ పాల్గొన్నారు .

## సింగరేణి గ్రామ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు -- సర్పంచ్ మేదరి టోనీ



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 12 : రైతు ఆశీర్వాద సభకు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలివెళ్లి సభను విజయవంతం చేసిన సింగరేణి గ్రామ ప్రజలకు , తల్లులు--సోదరీమణులకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు , కాంగ్రెస్ పార్టీ నాయకులకు , కార్యకర్తలకు , యువతకు ,అభిమానులకు నా హృదయపూర్వక అభినందనలు , శుభాకాంక్షలు మరియు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ ). ఈ సందర్భంగా సర్పంచ్ టోనీ మాట్లాడుతూ మీరు చూపించిన ఐక్యత , క్రమశిక్షణ , ప్రజాస్పందన సింగరేణి గ్రామ గౌరవాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లింది . ప్రజల కోసం , గ్రామ అభివృద్ధి కోసం మనమందరం ఇదే ఐక్యతతో మన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం దిశగా ముందుకు సాగాలని కోరుకుంటున్నాను అన్నారు . అలాగే మీ అందరి ప్రేమ , నమ్మకం , ఆశీర్వాదమే నాకు మరింత బలం ఎల్లప్పుడూ మీ సేవలో ఉండేందుకు కట్టుబడి ఉంటాను మీ అందరికీ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు... ధన్యవాదాలు తెలిపారు.

## భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ లో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

సర్పంచ్ బానోత్ హీరాలాల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 11 : మండలంలోని భాగ్యనగర్ తండా గ్రామ పంచాయితీ కు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరి అయినా 4 సీసీ రోడ్ల కు ఆదివారం నాడు భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ శంకుస్థాపన చేసి ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ హిరలాల్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ సకాలంలో, నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు పూర్తిచేసి సాధ్యమైనంత తొందరగా పనులు పూర్తి చేయాలని , గ్రామ సమగ్రభివృద్ధి కోసం ప్రణాళిక ప్రకారం పనిచేస్తున్నట్టు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహాయం తో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకోచ్చి అభివృద్ధి చేస్తామని , గ్రామం లోని అన్ని విధులను సీసీ రోడ్లుగా మారుస్తామని చెప్పారు . ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ భిక్కులాల్ , వార్డ్ సభ్యులు అంకి , దేవి, నాగేశ్వరావు , కిషన్ , కాంగ్రెస్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్ , నాయకులు హనుమా , క్రిష్ణ , బాబు , గ్రామ పంచాయతి సిబ్బంది రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం గ్రామంలో ,ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని ప్రారంభిస్తున్న, సర్పంచ్ బొగ్గులు గోవర్ధన్ రెడ్డి



ఎర్రుపాలెం:లోకల్ గైడ్ :ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో, ఈరోజు నవ సకం ఆధ్వర్యంలో రక్త పరీక్షల శిబిరం ఏర్పాటు చేయటం జరిగింది, ఈ యొక్క రక్త పరీక్షల శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ బొగ్గులు గోవర్ధన్ రెడ్డి , ఈ యొక్క రక్త పరీక్షల శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది,ఈ యొక్క కార్యక్రమంలో నవ శకం ఫౌండర్ మేకల రమేష్, రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి , ఎరుపాలెం మండలం క్రిమిస్ట్ అండ్,డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి , వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రు వెంకటేశ్వరావు వేముల వెంకటేశ్వరరావు , బూస్పల్లి వెంకటరెడ్డి , గ్రామ దీపిక, వెన్నపూస లక్ష్మీ , పాలకవర్గ సభ్యులు తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ఉపాధి సేవతో పాటు ఆధ్యాత్మిక సేవలోనూ ముందంజలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు**

**నగారాగడ్డ తండాలో శ్రీ మేరమ్మయాడి ఆలయ గడప ప్రతిష్ఠాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు**



లోకల్ గైడ్, ఆమనగల్లు జూలై 12:ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ (టాస్క్) సీఓఓ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సామాజిక సేవతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. ఒకవైపు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుండగా, మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ధార్మిక కార్యక్రమాలకు హాజరై ప్రజలకు ఆధ్యాత్మిక సందేశాలను అందిస్తున్నారు.జూలై 7న తుక్కుగూడలో ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీకి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ ఇంటర్వ్యూలలో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జూలై 9న విడుదల చేసిన ఫలితాల్లో మొత్తం 10 మంది యువత ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో కల్వకుర్తి మండలం నుంచి ముగ్గురు, ఆమనగల్లు మండలం నుంచి ముగ్గురు, తలకొండపల్లి మండలం నుంచి ఇద్దరు, వెల్దండ మండలం నుంచి ఒకరు, కడ్తాల్ మండలం నుంచి ఒకరు ఉన్నారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఎంపికైన యువతకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాల్లో ప్రతిభ కనబర్చి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని సూచించారు. ఉద్యోగాల కోసం అర్హత కలిగిన నిరుద్యోగ యువత 9848244119 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.అదే రోజు వెల్దండ మండలం నగారాగడ్డ తండాలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న శ్రీ మేరమ్మయాడి ఆలయం గడప ప్రతిష్ఠాపన కార్యక్రమానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణం అమ్మవారి ఆశీస్సులతో త్వరితగతిన పూర్తవ్వాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు ప్రజల ఐక్యతను పెంపొందించి గ్రామాభివృద్ధికి దోహదపడతాయని, అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారదా సాల్య నాయక్, ఉపసర్పంచ్ లలిత శంకర్, మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్, వార్డ్ సభ్యుడు శంకర్ నాయక్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో రాంరెడ్డి లయన్ ఐ హాస్పిటల్ విజన్ సెంటర్‌లో నిర్వహణ



లోకల్ గైడ్, ఆమనగల్లు జులై 12.లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో నేడు రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాంరెడ్డి లయన్ ఐ హాస్పిటల్ విజన్ సెంటర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ పీఆర్ఓ ఎం.ఏ. పాషా తెలిపారు.ఆమనగల్లు మండలం, పరిసర గ్రామాల ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కంటి చూపు మందగించడం, శుక్లాలు, ఇతర కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు శిబిరానికి హాజరై నిపుణులైన వైద్యుల సేవలు పొందాలని సూచించారు.శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు వంటి గుర్తింపు పత్రాలతో పాటు మొబైల్ నంబర్ వివరాలను వెంట తీసుకురావాలని పీఆర్ఓ ఎం.ఏ. పాషా తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని కంటి ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్ సి పురం లో మాంగళ్య షాపింగ్ మాల్ 31 వ శాఖ ఘన ప్రారంభం



కుత్బుల్లాపూర్ జులై 12 (లోకల్ గైడ్ ప్రతినిధి)2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటింది.ఈ క్రమంలో ఆర్ సి పురం లో శాఖను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి రాశి ఖన్న ముఖ్య అతిథిగా హాజరై, దీప ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులుతరలివచ్చిఉత్సాహభరితవాతావరణాన్ని సృష్టించారు.రిబ్బన్ కటింగ్ అనంతరం నటి రాశి ఖన్నా మాట్లాడుతూ,ఆర్ సి పురం ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుంది" అని అన్నారు.మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ:ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటుధరల్లోఅందించడమే మా విజయ రహస్యం" అని తెలిపారు.మా స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి, వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నాం" అని పేర్కొన్నారు.మాంగళ్య షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు, యువత, పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ మాల్ ప్రారంభంతో ఆర్ సి పురం ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతంలోనే నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు కొనుగోలు చేయవచ్చు.రూ.99 నుంచి ప్రారంభమై రూ.1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో పాటు, మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్ గా ప్రత్యేక గుర్తింపు పొందింది.ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్ మాల్, రాబోయే రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లోనే 10 కొత్త ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్నట్లు డైరెక్టర్లు తెలిపారు.దేశవ్యాప్తంగా వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన మాంగళ్య షాపింగ్ మాల్, పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ షాపింగ్ మాల్‌గా నిలుస్తోంది.ఆర్ సి పురం ప్రజలు తమ తమ శుభ కార్యక్రమం ఏది ఉన్న ఒకసారి మాంగళ్య షాపింగ్ మాల్ కు సకుటుంబ సపరివారంగా విచ్చేసి ఒక నూతన షాపింగ్ ఒరవడి సృష్టించాలని డైరెక్టర్స్ కోరారు

## సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి ..

--- మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో ప్రచారాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి, జులై 12 :సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పెబ్బేరు మండల కేంద్రంలో సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజల్లో విస్తృతంగా చైతన్యం కల్పించి విజయవంతం చేయాలనే లక్ష్యంతో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో ప్రచారాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు మూలస్తంభమని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తన పేరును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, ఇప్పటివరకు నమోదు చేసుకోని వారు, ఓటరు జాబితాలో పేరు లేకపోయిన వారు, చిరునామా మార్పు, పేరు లేదా ఇతర వివరాల సవరణ, తొలగింపు వంటి సేవలను ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా పొందవచ్చన్నారు. ఓటరు జాబితా పరిశుభ్రంగా, పారదర్శకంగా ఉండేందుకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే సంబంధిత బూత్ లెవల్ అధికారులను సంప్రదించి దరఖాస్తులు సమర్పిం చాలన్నారు. ప్రజలకు ఈ కార్యక్రమంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు మున్సిపాలిటీ చేపట్టిన ఆటో ప్రచారం అభినందనీయమని ఎమ్మెల్యే ప్రశంసించారు . ప్రతి వార్డు, ప్రతి వీధి, ప్రతి కాలనీకి ఈ ప్రచారం చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారికి ఈ కార్యక్రమం గురించి తెలియజేసి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, బాధ్యతాయుతమైన ఓటరుగా ప్రతి ఒక్కరూ తమ హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటరు జాబితాలో పేరు నమోదు కావడం తప్పనిసరి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు ,మాజీ కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.'

## -సూపర్ మార్కెట్,కిరాణా జనరల్ స్టోర్ మరియు రైస్ మిల్ కాంటాల మోసాలకు కేంద్రం చెక్

-లీగల్ మెట్రాలజీ



సూపర్ మార్కెట్లో లేదా కిరాణా దుకాణాలు,రైస్ మిల్లులో ఏదైనా వస్తువులు మనం తూకం ద్వారా తీసుకున్నట్లయితే అట్టి కాంటాల లో మోసాలు జరగకుండా. పారదర్శకతను మరింత మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. లీగల్ మెట్రాలజీ ప్రభుత్వ ఆమోదిత పరీక్షా కేంద్రం (జిఎటీసి) పరిధిని. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రభుత్వ ఆమోదిత పరీక్ష కేంద్రం పరిధిని విస్తరించింది దేశవ్యాప్తంగా ఉన్న సూపర్ మార్కెట్లలో, రైస్ మిల్లులలో, బేకరీ సంబంధించిన కిరాణా దుకాణాలలో, తూకం యంత్రాల కచ్చితత్వాన్ని తనిఖీ చేసి. వాటి యొక్క వెరిఫికేషన్ వ్యాలిడిటీ సర్టిఫికెటును. ధ్రువీకరించే బాధ్యతను జిఎటిసిలకు అప్పగించింది. జిఎటిసిల ప్రేమ్వర్క్ లోకి. సూపర్ మార్కెట్లో, రైస్ మిల్లులు, మరియు బేకరీ దుకాణాలలో. తూకంలో మోసాలు జరగకుండా. వినియోగదారులకు . తెలంగాణలో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో.మొట్టమొదటిసారిగా విశ్వకర్మ సర్వీసెస్. క్లాస్ 3 ఎక్కిరిసి 150 కిలోల వరకు వెరిఫికేషన్ మరియు స్టాంపింగ్ ను వారికి అప్పగించింది. అదేవిధంగా జూలై 12 తేదీన పట్టణంలో గొల్లగూడ లోని క్రాంతి నగర్ లో నూతన ఆఫీసును. స్థానిక డివిజన్ కార్పొరేటర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ప్రిన్సిపల్ ఆఫీసర్ గొట్టిముక్కల శ్యాంసుందర్ మాట్లాడుతూ. వినియోగదారులకు మేము ఎప్పుడు అందుబాటులో ఉంటామని. తునికలు మరియు కొలతల, తూకంల వెరిఫికేషన్ మరియు స్టాంపింగ్ లకు మాకు సంప్రదించగలరు. కస్టమర్ కేర్ నెంబర్ 9849741617 అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ సూపర్‌వైజర్లకు అవగాహన సదస్సు



లోకల్ గైడ్. పాలేరు పాలేరు : కూసుమంచి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ (బూత్ లెవెల్ ఏజెంట్) సూపర్‌వైజర్ల అవగాహన కార్యక్రమం ఆదివారం జరిగింది. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్, కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాలు, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలకు సూపర్‌వైజర్లుగా నియమితులైన వారికి ఈ సమావేశంలో 'ఎస్ ఐ ఆర్' ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులైన నాగ సీతారాములు హాజరై అవగాహన కల్పించగా, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొని నియమితులైన సూపర్‌వైజర్లకు దిశా నిర్దేశం చేశారు.

## ఎలిగేడులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం.



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 12 (లోకల్ గైడ్ తెలంగాణ )ఎలిగేడులో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ ప్రవీణ్, ఉప సర్పంచ్ ముంజం నరేష్.ఎలిగేడు మండల కేంద్రంలో అయిదవ వార్డు లో సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆదివారం సర్పంచ్ కప్పల ప్రవీణ్ , ఉప సర్పంచ్ ముంజం నరేష్ ప్రారంభించారు. ఈసంధర్భంగా సర్పంచ్ ప్రవీణ్ ఉప సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మేల్యే చింతకుంట విజయరమణారావు ఎలిగేడు గ్రామానికి ఈజీఎస్ నిధులు రూ.20లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఎమ్మేలేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యురాలు ముంజంపల్లి కవిత రాకేష్ ,మాజీ సర్పంచ్ మండిగ రాజనర్సయ్య, మాజీ ఎంపీటీసీ బూర్ల సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వరరావు,సింగిల్ విండో మాజీ డైరెక్టర్ తాటిపల్లి రమేష్ బాబు, వార్డు...

## ఇందిరమ్మ రాజ్యంలోని ఇంటింట సౌభాగ్యం

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## కొత్తూరు మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

హాజరైన కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగగూడెం సుదర్శన్ గౌడ్



కొత్తూర్ జులై 12 (లోకల్ గైడ్ ) ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇండ్లు ప్రజల ఇంటింట సౌభాగ్యాన్ని అందిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో అలాగే తిమ్మాపూర్ లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాహితి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



ఎల్లారం శేఖర్ రెడ్డి, కుమారస్వామి గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్,కమ్మరి జనార్దన్ చారి,సర్పంచులు కొమ్ము కృష్ణ, మంకాల శ్రీశైలం,గొల్లపల్లి అశోక్,మాజీ సర్పంచ్ ఏనుగు జనార్దన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాజేందర్ గౌడ్,మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, ఇందూరి శ్రీనివాస్,నవీన్ చారి, చిలకమ్మరి నరసింహ,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,తుప్పర రమేష్,శివకుమార్ గౌడ్,కొండా శ్రీను,జగన్ గౌడ్,చింత సాయి తేజశ్వర్,నరసింహ గౌడ్,సురేష్, గాని,తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ తో భవిష్యత్తు అంధకారం.

## షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్




కొత్తూర్ జులై 12 (లోకల్ గైడ్) డంపింగ్ యార్డ్ తో భవిష్యత్తు అంధకారం అవుతుందని, పచ్చని పంట పొలాల మధ్య చెత్త కంపును ఏర్పాటు సబబు కాదని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తూ డంపింగ్ గాడ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం కొడిచెర్ల, కొడిచెర్ల తాండ, ఖాజాగూడ తండాలలో పర్యటించి డంపింగ్ యార్డ్ వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మె సత్యనారాయణ మాట్లాడుతూ... ఓడిన ఎమ్మెల్యే ప్రజల మధ్య తిరుగుతూ ఉంటే గెలుపొందిన ఎమ్మెల్యే మాత్రం ఎక్కడున్నాడో మీరే చెప్పాలని అన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కావాలని అడిగితే చెంత కంపునూ తెస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని అందుకు ఊరు, వాడ, తాండాలు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఐటీ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించమంటే డంపింగ్ యార్డ్ ను మా నెత్తిన గుదిబండగా మోపుతున్నారని వాపోయారు. రాజకీయాలు చేయడానికి మేము రాలేదని డంపింగ్ యార్డ్ వాళ్ళ జరిగే నష్టాలు మాత్రమే చెప్పేందుకు వచ్చామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు డంపింగ్ యార్డ్ రాదు రానివ్వమని చెప్తున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. జీవో నెంబర్ 641 ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే విడుదల చేసిందని చెప్పారు. మనమంతా మేల్కొని డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సూచించారు. డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకించాల్సింది పోయి కనీసం వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న మాకు మద్దతు తెలుపకుండా ఇంట్లో కూర్చుని మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు వడ్డే బాలయ్య, మాజీ సర్పంచ్ సంతోష్ నాయక్, బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, మోహన్ నాయక్, రెడ్యానాయక్, దయ్యాల మల్లయ్య, దన్నాడ జంగయ్య యాదవ్, కళ్లెం నరసింహారెడ్డి, కుమ్మరిగూడెం పాండు, బాబు రాజ్, శంకర్ నాయక్, రాందాస్ నాయక్, గోపాల్ నాయక్, బిచ్చా నాయక్, సంతోష్ నాయక్, భాస్కర్ నాయక్, జ్యోతి నాయక్, వడ్డే మల్లేష్, వడ్డే మహేష్, గుని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు బస్టాండ్... అభివృద్ధి వేగానికి సరిపోని ప్రయాణ కేంద్రం!







విస్తరణ లేక రోజురోజుకూ పెరుగుతున్న ఇబ్బందులు

బస్సుల సంఖ్య పెంచి

ఆధునిక బస్టాండ్ నిర్మించాలని ప్రజల విజ్ఞప్తి.

ఆమనగల్లు బస్టాండ్...

అభివృద్ధికి అడ్డుగా మారిన ఇరుకు స్థలం

వేలాది ప్రయాణికులు... కానీ సరిపోని బస్టాండ్

ఫ్యూచర్ సిటీకి గుమ్మం... ఫ్యూచర్‌కు సరిపోని బస్టాండ్

ప్రయాణికుల కష్టాలకు ముగింపు ఎప్పుడూ?

విస్తరణే మార్గం... ఆమనగల్లు బస్టాండ్‌పై ప్రజల గళం

ఏళ్లుగా వినతులు... కానీ పట్టించుకోని అధికారులు

లోకల్ గైడ్, ఆమనగల్లు, జూలై 5:రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణం ఫుచర్ ఏర్పాటుతో ఊహించని అభివృద్ధికి అడుగులు పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ, త్రిబుల్ ఆర్ కి సమీప ప్రాంతంగా ఉండటంతో పాటు, విద్య, వైద్యం, వ్యాపారం, ప్రభుత్వ కార్యాలయాలు, షాపింగ్, హోటళ్లు, రెస్టారెంట్లు, బ్యాంకులు, సినిమా థియేటర్లు వంటి అనేక అవసరాల కోసం ప్రతిరోజూ వేలాది మందికి సెంటర్ సిటికి కానుంది. దీంతో నిత్యం వేలాది మంది ఆమనగల్లు కు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఆమనగల్లు ఆర్టీసీ బస్టాండ్‌పై గతంతో పోలిస్తే ఎన్నో రెట్లు భారం పెరిగింది.ఇటీవల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం కారణంగా ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగింది. ఉదయం కార్యాలయ సమయాలు, పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమయ్యే వేళలు, అలాగే సాయంత్రం ఉద్యోగులు, విద్యార్థులు తిరిగి వెళ్లే సమయంలో బస్టాండ్ పూర్తిగా కిక్కిరిసిపోతోంది. నిలబడేందుకు కూడా స్థలం లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఆమనగల్లు బస్టాండ్ నుంచి హైదరాబాద్, బి.ఎన్.రెడ్డి, గచ్చిబౌలి, షాద్‌నగర్, శ్రీశైలం, సంగారెడ్డి, హనుమకొండ, బీదర్, దేవరకొండ, కల్వకుర్తి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట తదితర ప్రాంతాలకు సిటీ బస్సులు, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ, రాజధాని ఏసీ బస్సులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయి. వందలాది బస్సులు, వేలాది ప్రయాణికులకు సేవలందిస్తున్న ఈ బస్టాండ్ ప్రస్తుతం ఉన్న స్థలంలో నిర్వహించడం కష్టసాధ్యంగా మారింది.పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా బస్టాండ్ విస్తీర్ణం పెంచకపోవడం తో ఒకేసారి అనేక బస్సులు రావడం, నిలిపేందుకు స్థలం లేకపోవడం, ప్రయాణికుల రాకపోకలకు ఆటంకం కలగడం వంటి సమస్యలు రోజువారీగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పండుగలు, సెలవు దినాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది.బస్టాండ్ కు ఆనుకుని ఉన్న యూపీఎస్ పాఠశాల స్థలం, దాని వెనుక ఉన్న ఎంపీడీవో కార్యాలయ ఖాళీ స్థలాన్ని బస్టాండ్ విస్తరణకు కేటాయించాలని స్థానికులు సూచిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాల భవనం కూడా శిథిలావస్థలో ఉండటంతో పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించి, ఆ స్థలాన్ని బస్టాండ్‌కు కేటాయిస్తే భవిష్యత్ అవసరాలకు సరిపోయే విశాలమైన ఆధునిక బస్టాండ్ నిర్మించవచ్చని అభిప్రాయపడుతున్నారు.బస్టాండ్‌లో సరిపడా షెడ్లు, కూర్చునే సీట్లు లేకపోవడం, తాగునీటి సౌకర్యం సరిగా లేకపోవడం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడం, పారిశుద్ధ్య లోపాలు, సీసీ కెమెరాలు, డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు, బస్సుల సమాచార వ్యవస్థలు లేకపోవడం వంటి సమస్యలు




ప్రయాణికులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి.మరోవైపు బస్టాండ్‌లోని దుకాణాలు, స్టాల్స్ ద్వారా ఆర్టీసీకి ఆదాయం వస్తున్నప్పటికీ, ఆ ఆదాయానికి తగ్గట్టుగా ప్రయాణికుల సౌకర్యాలపై పెట్టుబడి పెట్టడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.గతంలో పలు దినపత్రికలు బస్టాండ్ సమస్యలపై వరుస కథనాలు ప్రచురించాయి. బస్టాండ్ ఎక్కువగా కల్వకుర్తి డిపో నుండి మరియు మహేశ్వరం డిపో నుండి బస్సు నడపబడుతాయి. ఈ బస్టాండ్ వాళ్ళ ఆధ్వర్యంలో ఉంటుంది కాబట్టి డిపో మేనేజర్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరుకుంటున్నారుఅదేవిధంగా నిత్యం ఇక్కడ నుండి బస్సులు రద్దీగా ప్రయాణిస్తుంటాయి కాబట్టి బస్సుల సంఖ్య కూడా పెంచాలని కోరుతున్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, ఇకనైనా పట్టించుకోని అభివృద్ధి చేసి శాశ్వత పరిష్కారంచేయాలని ప్రజలుకోరుతున్నారు.ప్రజల డిమాండ్ భవిష్యత్తులోఫ్యూచర్ సిటీ, త్రిబుల్ ఆర్ అభివృద్ధితో ఆమనగల్లు ప్రాధాన్యం మరింత పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆమనగల్లు ఆర్టీసీ బస్టాండ్‌ను అత్యాధునిక హంగులతో విస్తరించాలని ప్రజలు కోరుతున్నారు. విశాలమైన వెయిటింగ్ హాల్, అదనపు బస్ బేలు, పార్కింగ్, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, మహిళలు--వృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లు, డిజిటల్ సమాచార వ్యవస్థ, సీసీ కెమెరాలు, మెరుగైన లైటింగ్, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అన్ని సౌకర్యాలను తక్షణమే కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. "మాది కర్కల్పహాడ్ గ్రామం. నేను కూరగాయల వ్యాపారం చేస్తూ ప్రతిరోజూ ఉదయం ఆమనగల్లుకు వచ్చి, సాయంత్రం తిరిగి మా గ్రామానికి వెళుతుంటాను. మా గ్రామానికి ఆర్డినరీ బస్సులే ఆగుతాయి. బస్సులు ఉన్నప్పటికీ ప్రయాణికుల రద్దీ చాలా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సాయంత్రం తిరుగు ప్రయాణ సమయంలో తీవ్ర రద్దీ కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రతిరోజూ ఆమనగల్లు బస్టాండ్‌ను చూస్తుంటాను. ఎన్నో ఏళ్లుగా బస్టాండ్ పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. ప్రస్తుతం ఉన్న బస్టాండ్ చాలా చిన్నదిగా ఉండటంతో ఎక్కువ బస్సులు వచ్చినప్పుడు రద్దీని తట్టుకోలేకపోతోంది. ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు కూడా తగినంతగా లేవు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బస్టాండ్‌ను విస్తరించి ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తే మాలాంటి వేలాది మంది ప్రయాణికులకు ఎంతో ఉపయోగపడుతుంది.

**"గండికోట మంజుల**

**కర్కల్పహాడ్ గ్రామం, కడ్తాల్ మండలం**

"నేను ప్రైవేట్ ఉద్యోగిగా ప్రతిరోజూ హైదరాబాద్ కు బస్సులో ప్రయాణిస్తుంటాను. రోజురోజుకూ బస్సుల్లో రద్దీ పెరుగుతోంది.



చాలా సందర్భాల్లో నిలబడి ప్రయాణించాల్సి వస్తోంది. ఆమనగల్లు బస్టాండ్ కూడా ప్రస్తుతం ఉన్న ప్రయాణికుల రద్దీకి ఏమాత్రం సరిపోవడం లేదు. ఎన్నో సంవత్సరాలుగా ఇదే పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు బస్టాండ్‌ను విస్తరించి, ఆధునిక సౌకర్యాలు కల్పించడంతో పాటు రద్దీ సమయాల్లో అదనపు బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలి."

**-- గోల్సామ్ కృష్ణ, ఆమనగల్లు**

**ప్రైవేట్ ఉద్యోగి**

"నేను చింతలపల్లి గ్రామం నుంచి నిత్యం ఆమనగల్లుకు వస్తూ ఉంటాను. ఎన్నో ఏళ్లుగా ఈ బస్టాండ్‌ను చూస్తున్నాను. కానీ బస్టాండ్ రూపురేఖల్లో ఇప్పటికీ పెద్దగా మార్పు కనిపించలేదు. పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి ప్రస్తుతం ఉన్న బస్టాండ్ ఏమాత్రం సరిపోవడం లేదు. బస్టాండ్‌కు ఆనుకుని ఉన్న యూపీఎస్ పాఠశాల స్థలం, దాని వెనుక ఉన్న ఎంపీడీవో కార్యాలయ ఖాళీ స్థలాన్ని బస్టాండ్ విస్తరణకు కేటాయిస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ప్రస్తుతం యూపీఎస్ పాఠశాల భవనం కూడా శిథిలావస్థలో ఉన్నందున, పాఠశాలను అనువైన ప్రాంతానికి తరలించి ఆ స్థలాన్ని బస్టాండ్‌కు కేటాయిస్తే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విశాలమైన ఆధునిక బస్టాండ్ నిర్మించే అవకాశం ఉంటుంది. దీనిపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను."

**-- రూపం వెంకటరెడ్డి, చింతలపల్లి**

## రీయింబర్స్‌మెంట్ సాధన కోసం 14న కళాశాలల బంద్ లి బంద్ ను విజయవంతం చేయాలి

ఎ బి వి పి జిల్లా కన్వీనర్ నరేష్



నారాయణపేట జూలై 12: విద్యార్థుల ఫీజు రియాంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 14 న ఎ బి వి పి రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ కు పిలుపు ఇచ్చినట్లు నారాయణపేట జిల్లా ఎ బి వి పి కన్వీనర్ నరేష్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంతియాజ్,నగర్ కార్యదర్శి సతీష్, చరణ్ రెడ్డి తెలిపారు.వారు ఆదివారం నారాయణపేట లో విలేకరుల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో సుమారు 11వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వల్ల లక్షలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు.విద్యను ప్రాథమిక హక్కుగా, సామా జిక సమానత్వానికి పునాదిగా భావించాల్సిన ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని పక్కనబెట్టి నిర్లక్ష్య వైఖరిని అవలంబి స్తోందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థు లపై ఫీజుల పేరుతో ఒత్తిడి తీసుకువస్తున్నాయని, పరీక్షలకు అనుమతించ కపోవడం, సర్టిఫికెట్లు నిలిపివేయడం వంటి ఘటనలు చోటుచేసు కుంటున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు చదువును కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా రంగానికి ఇచ్చిన హామీలు అమలులో కనిపించడం లేదని ఏబీవీపీ నాయకులు విమర్శించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల సమస్యల పరిష్కారంలో అవసరమైన చొరవ చూపడంలో విఫలమైందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే అంశాలపై ప్రభుత్వంస్పందించకపోవడం ఆందోళనకరమని అన్నారు.రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు నిధుల కొరత, ఖాళీ అధ్యాపక పోస్టులు, సరైన మౌలిక వసతుల లేమి, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయిం బర్స్‌మెంట్ బకాయిలతో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొం టున్నాయని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణ కనిపించక పోవడం వల్ల ఉన్నత విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో విద్యా ర్థులకు ఎన్నో హామీలు ఇచ్చిన ప్రభుత్వం, అధికా రంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. పేద విద్యా ర్థులకు ప్రభుత్వం అందిం చాల్సిన ఆర్థిక సహాయాన్ని ఎత్తివేయాలనే కుట్ర చేయ డం వల్ల వారి చదువులు మధ్యలోనే నిలిచిపోయే ప్రమాదం ఏర్పడిందని అన్నా రు. విద్యార్థుల సమస్యలను కేవలం పరిపాలనా అంశా లుగా కాకుండా రాష్ట్ర భవిష్యత్తుతో ముడిపడి ఉన్న జాతీయ ప్రాధాన్యత అంశాలుగా ప్రభుత్వం పరిగణించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఏబీవీపీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని, ఈ నేపథ్యంలోనే జూలై 14న రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్‌కు పిలుపు నిచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకు లు, విద్యావేత్తలు ఈ బంద్ కు మద్దతు తెలిపి ప్రభుత్వంపైప్రజాస్వామ్యబద్ధమైన ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు.ప్రభుత్వం విద్యార్థుల సహనాన్ని పరీక్షించకుండా వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సమాజంతో కలిసి ఏబీవీపీ మరింత ఉద్ధృత ఉద్యమా లను చేపడుతుందని హెచ్చరించారు.

## మక్తల్ రోడ్లకు మహర్దశ 320 కోట్లతో హ్యామ్ రోడ్లు

నేడు మక్తల్ కు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు

రాక పైలాన్ ను ఆవిష్కరించనున్న మంత్రులు



నారాయణపేట జూలై 12లోకల్ గైడ్,: మక్తల్ రోడ్లకు మహర్దశ పట్టనుందనీ 320 కోట్లతో హ్యాం రోడ్లు నిర్మిస్తున్నట్లు రాష్ట్ర పాడి పరిశ్రమ, యువజన క్రీడలు, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.ఈ రోడ్లకు శంకుస్థాపన చేసేందుకు పైలాన్ ఆవిష్కరించేందుకు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,దామోదర రాజనర్సింహ,జూపల్లి కృష్ణారావు ఈ నెల 13న మక్తల్ కు రానున్నట్లు మంత్రి తెలిపారు. సందర్భంగా ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మంత్రి వాకిటి శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ 320 కోట్లతో మక్తల్ నియోజకవర్గం లో హ్యామ్ రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు.ఒక్క మక్తల్- నారాయణపేట ఫోర్ లైన్ రోడ్డు కే 237 కోట్లు ఖర్చు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. అదేవిధంగా మరికల్ - మినాస్ పూర్ - లింగంపల్లి రోడ్డు కు 49.57 కోట్లు,ఆత్మకూరు - మరికల్ రోడ్డు కు 22.47 కోట్లు, మాగనూరు మండలం నల్లగట్టు - హిందూపూర్ రోడ్డుకు 10.49 కోట్లతో రోడ్లు వేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ పనులన్నీ కేవలం ఏడాది లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హ్యామ్ రోడ్లకు సంబంధించి రేపు మంత్రులు పైలాన్ ను ఆవిష్కరిస్తారని తెలిపారు. అనంతరం ఐలిన్ స్కూల్ వద్ద జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ లో పాల్గొని ఓటును సురక్షితం చేసుకోవాలి

బిజెపి నేత డి.మల్లేష్



నారాయణపేట జూలై 12: లోకల్ గైడ్,ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ లో పాల్గొని ప్రతి ఒక్కరు తమ ఓటును సురక్షితం చేసుకోవాలని నారాయణపేట నాయకుడు డి.మల్లేష్ కోరారు. సూచించారు.నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ 7 వ వార్డులో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా 50 మంది చేత బి ఎల్ ఓ కు ఫారాలు దగ్గరుండి ఫారాలు భర్తీ చేసి అందజేశారు.రాష్ట్ర పార్టీ అదేశాలమేరకు ఓటర్లు తమ వివరాలను అందజేసేందుకు ఈనెల 24 వరకు గడువు ఉందని, దీనిపై ఎలాంటి అపోహాలు కలగకుండా గడువుకు ముందే సంబంధిత బిఎల్ఓలు, యువత సంబంధిత ప్రజలకు సరైన అవగాహన కల్పించి ఎస్ఐఆర్ ప్రక్రియను వందశాతం విజయవంతం చేయాలని కోరారు.

## డెత్ సర్టిఫికెట్ ఆధారంగా చనిపోయిన ఓట్లను వెంటనే తొలగించండి

తహసీల్దార్ అబ్దుల్ రహమాన్



నారాయణపేట జూలై 12: డెత్ సర్టిఫికెట్ ఆధారంగా చనిపోయిన వారి ఓట్లను వెంటనే తొలగించండనీ మాగనూర్ తహసీల్దార్ రహమాన్ బి ఎల్ ఓ లకు సూచించారు.మగనూరు మండలం లోని వర్కుర్, నేరడ్గం గ్రామ లలో ఆదివారం తహసీల్దార్ అబ్దుల్ రహమాన్ పర్యటించి సర్ ప్రకీయ ను పరిశీలించారు, కుటుంబం లో ఓటర్ చనిపోతే డెత్ సర్టిఫికెట్ ఆధారంగా సర్టిఫి కెట్ లేకపోతే కుటుంబ సభ్యుల దగ్గర వ్రాత పూర్వకంగా తీసికొని వెంటనే ఓటు ను తొలగించాలని బియల్ ఓ కు సూచించారు, సర్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకారం అందించా లని కోరారు, ఈ కార్యక్రమం లో జిపిఓ శంకరప్ప తదితరులు పాల్గొన్నారు,

## ఖమ్మం నగరంలో భూ కబ్జాదారుల్ని అరికట్టాలి.
## వై విక్రమ్ సిపిఐ ఎం నగర కార్యదర్శి.



లోకల్ గైడ్. ఖమ్మంబి కే బజార్లోని పురాతనమైన బావని ప్రజలకి అందుబాటులోకి తేవాలి. సిపిఐఎం ప్రజా ప్రతినిధుల బృందం పరిశీలన.స్థానిక ఖమ్మం నగరంలో వైరా రోడ్ నిజాంపేట్ ఏరియా 42వ డివిజన్ పరిధిలోని బికే బజార్ ఎస్ సి కాలనీ కిమ్స్ హాస్పిటల్ వెనుక భాగంలో పురాతన కాలంనాటి మున్సిపల్ బావి ఉన్నది దానిని కొందరు అక్రమార్కులు దర్జాగా కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానిక చుట్టుపక్కల ప్రజలు త్రాగునీరు మరియు అవసరాలకు నీరు వాడుకుంటున్నారు. కాలక్రమంలో బావి పూడికతో జలం రావడం ఆగింది. ఇదే అదునుగా కొందరి అక్రమార్కులు కన్ను పడింది. పలుమార్లు స్థానికులు సమస్యని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా గాని అధికారులు స్పందన లేదు ఇప్పటివరకు కావున అధికారులు వెంటనే దీనికి సంబంధించి ఎంక్వైరీ కమిషన్ వేసి ఏదాస్థితిగా భావిని ప్రజలకి అందుబాటులో తేవాలి అని సిపిఎం పార్టీ నాయకులు కొనియాడారు.అదేవిధంగా అక్రమార్కుల్ని చట్టరిచే చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో సిపిఎం పార్టీగా అక్కడ స్థానికుల గొంతుగా ప్రజా అవసరాల రీత్యా పోరాటానికి పూనుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఏం ఏ జబ్బార్ ,మీరా సాహెబ్, వన్ టౌన్ కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా , ఐద్వా నగర అధ్యక్షులు భాగం అజిత, సిపిఎం నగర నాయకులు కూరపాటి శ్రీనివాస్ ,జల చిన్న, షేక్ పాషా ,ధనలకోట రవికుమార్ షేక్ యాకుబ్ పాషా ,సత్తెనపల్లి రాము, ఫిరంగి.,వాసు,శ్రీదర్,పి.వెంకటేశువర్లు, సిహెచ్ ఉపేందర్ దగ్గరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేట మండల కబడ్డీ అసోసి యేషన్ అధ్యక్షుడుగా నర్సింలు



నారాయణపేట జూలై 12:నారాయణపేట మండలం కబడ్డీ అసోసియేషన్కమిటీ ఎన్నిక తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆదేశానుసరం నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట మండల స్థాయి కబడ్డీ అసోసియేషన్ను ఎన్నిక ఆదివారం నిర్వహించారు. ఈ కమిటీ వేయడానికి నారాయణపేట జిల్లా అడహక్ కమిటీ చైర్మన్ ఇ. కురుమూర్తి గౌడ్, యాదయ్య, బాలరాజయ్య, చంద్రశేఖర్ సమక్షంలో ఎన్నుకున్నారు.ఈ మండల కబడ్డీ కమిటీ లో అధ్యక్షులుగా రిటైర్డ్ పి ఇ టి నర్సిములు, కార్యదర్శిగా వేణుగోపాల్ ,కోశాధికారిగా రామకృష్ణ రెడ్డి ని ఎన్నుకో నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి, కార్తీక్, నర్సిములు,వెంకటప్ప, బాలరాజ్,సాయినాథ్, మౌలాయి,శ్రీధర్, రాజశేకర్, గణేష్,రమేష్, నవీన్ లు పాల్గొన్నారు.

## ప్రతి గల్లీలో ఎస్ ఐ ఆర్ పై
## ప్రతి కార్యకర్త క్రియా శీలకంగా పని చేయాలి

బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ



నారాయణపేట జూలై 12:ఎస్ ఐ ఆర్ పూర్తి అయ్యే వరకు ప్రతి కార్యకర్త ప్రతి గల్లీలో క్రియాశీలంగా పని చేసి అర్హుల ఓట్లను సురక్షితం చేయాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ కోరారు.ఆదివారందామరగిద్ద మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు సంజీవ గౌడ్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమా వేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగురావు మాట్లాడుతూ జూలై 25వ తేదీ వరకు మన పల్లెల్లో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ లిస్ట్ ప్రక్షాళన కార్యక్రమం లో ప్రతి కార్యకర్త పాల్గొనాలని కోరారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఎస్ ఐ ఆర్ లో పాల్గొంటూనే బూత్ స్థాయి నుంచి ఉద్యమాలను నిర్మించాలని పార్టీ భవిష్యత్తు ఉద్యమాలపై ఆధారపడి ఉందన్నారు.అందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు.ఉద్యమంతో ప్రజల వెంబడి ఉంటూ రాబోయే ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,జే. ఎ సి వెంకటయ్య,మండల నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు ఇందిరమ్మ ఇల్లు
## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

తాటి గడ్డ తాండలో సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

పాల్గొన్న మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్





కొత్తూర్ జులై 12 (లోకల్ గైడ్) ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలంలోని సిడి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని తాటి గడ్డ తండాలో సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము కృష్ణ,ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్,వార్డు సభ్యులు,తండా పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## మన సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో గొప్పవి

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

రంగాపూర్ లో మహాకాళి,బీరప్ప,కామరాతి, ధ్వజస్తంభ నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సి నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )మన సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో గొప్పవని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు.ఆదివారం నందిగామ మండలంలోని రంగాపూర్ లో గొల్ల,కురుమల కుల దైవం బీరప్ప స్వామి,మహాకాళి,కామరాతి, ధజస్తంభ నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మన సంస్కృతీసంప్రదాయాలు ఎంతో గొప్పవన్నారు.మహంకాళి, బీరప్ప,కామరాతి కల్యాణోత్సవాలను గ్రామాల్లో ఘనంగా నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారమన్నారు.మహంకాళి, బీరప్ప,కామరాతి దేవతల ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు,అవినాష్,అశోక్ లింగం,రమేష్,శ్రీను,బిక్షపతి,వనపల్లి ధనుష్,తోట అరుణ్, కల్వకోల్ అజయ్,సదువుల సాయి తేజ,పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, జెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేపు జిల్లావ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం -- 2.12 లక్షల మందికి ఆల్బెండజోల్ మాత్రలు

2,461 కేంద్రాల్లో పంపిణీ ఏర్పాట్లు పూర్తి -- జూలై 20న మాప్-అప్ డే: డీఎంహెచ్వో డా. సీహెచ్.ధనరాజ్



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 12: జిల్లాలో జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్వో) డా. సీహెచ్. ధనరాజ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 1 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల 2,12,569 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.జిల్లాలోని 2,461 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఆరోగ్య సిబ్బంది ద్వారా మాత్రలు పంపిణీ చేస్తారని తెలిపారు. జూలై 13న మాత్రలు తీసుకోలేని పిల్లలకు జూలై 20న మాప్-అప్ డే సందర్భంగా మరోసారి మాత్రలు అందజేస్తామని చెప్పారు.1--2 సంవత్సరాల పిల్లలకు అర మాత్ర, 2--19 సంవత్సరాల వారికి ఒక ఆల్బెండజోల్ మాత్ర నిబంధనల ప్రకారం వేస్తారని తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రల వల్ల ఎలాంటి హానికరమైన దుష్ప్రభావాలు ఉండవని, తల్లిదండ్రులు అపోహలు వీడి తమ పిల్లలకు తప్పనిసరిగా మాత్రలు వేయించాలని కోరారు.నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, బలహీనత, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. చేతులను సబ్బుతో కడుక్కోవడం, గోర్లు కత్తిరించుకోవడం, పరిశుభ్రమైన నీరు తాగడం, పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి వినియోగించడం, పాదరక్షలు ధరించడం, మరుగుదొడ్లను వినియోగించడం వంటి పరిశుభ్రత చర్యలు పాటించాలని సూచించారు. విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు డీఎంహెచ్వో ఆదేశించారు.

## అక్షరాల సాక్షిగా అరుణ్ అన్న నిస్వార్థ సేవ:
## నా సోదరి సానియా డాక్టర్ కలలకు అభయహస్తం

-- సుమేర్ (సానియా సోదరుడు)



కుత్బుల్లాపూర్ జులై 12 (లోకల్ గైడ్ ప్రతినిధి)సమాజంలో నిశ్శబ్దంగా సాగే కొన్ని సేవా ప్రస్థానాలు ఏ రకమైన ప్రచార ఆర్భాటాలు లేకపోయినా, ఎందరో నిరుపేద జీవితాలలో వెలుగులు నింపుతాయి. అలాంటి ఒక మహోన్నతమైన నిస్వార్థ సేవా మూర్తి, నిజమైన నాయకుడు అరుణ్ అన్న యొక్క ఆచరణాత్మక జీవన విధానం గురించి నా గుండె లోతుల్లోంచిఉప్పొంగుతున్న కృతజ్ఞతతో రాస్తున్న అక్షర సత్యాలు ఇవి.మా కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో, దినదిన గండంగా బతుకుతున్న తరుణంలో, రూపాయి కూడా లేక నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న వేళ మాకు కొండంత అండగానిలబడ్డారుఅరుణ్అన్న.భవష్యత్తులో నా సోదరి సానియా ఒక గొప్ప డాక్టర్ కావాలనే ఉన్నతమైన ఆశయంతో, ఆమెను ఉన్నత చదువుల వైపు నడిపించడానికి అరుణ్ అన్నానే స్వయంగా మార్గదర్శకత్వం వహించి, ఆమెను బైపిసి గ్రూప్లో జాయిన్ చేయించారు. సానియా ఇప్పుడే తన ఇంటర్మీడియట్ విద్యాభ్యాసంలో అడుగుపెడుతున్న తరుణంలోనే, కేవలం ఏదో ఒక డిగ్రీ చదవడమే కాకుండా అపారమైన జ్ఞానాన్ని సంపాదించి సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో అన్న ఈ అడుగు వేశారు.ఆమె ఉన్నత చదువుల బాధ్యతను, డాక్టర్ కలలను పూర్తి చేయించే బాధ్యతను అన్న తన భుజాలపై వేసుకున్నారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ఆమె వసతి మరియు ట్యూషన్ ఫీజుల కొరకు మేము అడగకుండానే ?86,000 అందించి, మా కళ్లల్లో ఆనందాన్ని చూసిన మహానుభావుడు అరుణ్ అన్న. ఒక ఆడపిల్ల డాక్టర్ చదువుకు ఇంటర్మీడియట్ తొలి అడుగుల నుండే అండగా నిలబడటం అంటే కేవలం ఒక జీవితానికి సహాయం చేయడం కాదు, సమాజానికి ఒక ప్రాణదాతను అందించడానికి పునాది వేయడం.ఆపత్కాలంలో మాకు అండగా నిలిచి, సానియా ఇంటర్మీడియట్ ప్రారంభ ప్రయాణానికి బాసటగా నిలుస్తూ, ఆమెను బైపిసి లో చేర్పించి డాక్టర్ కలల వైపు నడిపిస్తున్న నిజమైన నాయకుడు అరుణ్ అన్నకి మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. సమాజ శ్రేయస్సే ధ్యేయంగా సాగుతున్న అన్న యొక్క ఈ నిస్వార్థ ప్రస్థానం మరెందరో యువకులకు ఆదర్శ ప్రాయం, ఒక నిరంతర ప్రేరణ.

# ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో తప్పనిసరిగా సమర్పించాలి.

ఫారం సమర్పించకపోతే

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం

ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడుతుంది :

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో తప్పనిసరిగా సమర్పించాలని, ఫారం సమర్పించకపోతే ఓటర్ జాబితా నుంచి పేరు తొలగించడం బడుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఒ జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణ రెడ్డి, ఐఏఎస్ తో కలిసి శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలోని గుల్మోహర్ పార్క్ కాలనీ, మై హోమ్ మంగళ గేటెడ్ కమ్యూనిటీ, ఎల్బీ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని శ్రీ సాయిరాం కాలనీ (బీఎన్ రెడ్డి), సాహెబ్నగర్ కళ్యాణ మండపంలను సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, డిజిటైజేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సంబంధిత ఎన్నికల నమోదు అధికారులు (ఈ ఆర్ ఓ ), సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఏ ఈ ఆర్ ఓ ), బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ ), సూపర్వైజర్లతో మాట్లాడి కార్యక్రమం పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఫారాలను పూర్తిగా నింపించి నిర్దేశిత గడువులోగా తిరిగి స్వీకరించేలా విస్తృత ప్రజా అవగాహన కల్పించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవసరమైన సహాయం అందించడంతో పాటు, అందిన ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులో డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్ --2026) కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో నింపి నిర్దేశిత గడువులోగా సంబంధిత బూత్ స్థాయి అధికారులకు (బి ఎల్ ఓ ) తప్పనిసరిగా సమర్పించాలని ఫారం సమర్పించని పక్షంలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్ స్పష్టం చేశారు.ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడం, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో

ఫారాలను పూర్తి వివరాలతో నింపి నిర్దేశిత గడువులోగా సంబంధిత బూత్ స్థాయి అధికారులకు (బి ఎల్ ఓ లు) తప్పనిసరిగా సమర్పించాలని ప్రజలను కోరారు.బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని, అందిన ఎన్యూమరేషన్ ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించి డిజిటైజేషన్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా సమగ్రంగా



ఉండేలా చూడడమే ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్ --2026) కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి తమ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, ఆన్లైన్ డిజిటైజేషన్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకతతో, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించేలా సమగ్రంగా ఎన్యూమరేషన్ నిర్వహించాలని సూచించారు. అలాగే, ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని పక్షంలో ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడే అవకాశంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఒ జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్ --2026) కార్యక్రమాన్ని జిల్లాలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా విస్తృత చర్యలు చేపట్టామని, పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ నిర్వహించాలని సూచించారు. అలాగే, ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని పక్షంలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడే అవకాశంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో సంబంధిత జోనల్ కమిషనర్లు, ఎన్నికల నమోదు అధికారులు (ఈ అర్ ఓ లు ), సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఏ ఈ ఆర్ ఓ లు ), బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ ), బి ఎల్ ఓ సూపర్వైజర్లు, ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు రద్దు కోసం నిరంతర పోరాటమే లక్ష్యం

### కాజీగూడ తండా -- కోడిచర్లలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పర్యటన

డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



(లోకల్ గైడ్ షాద్ నగర్ )డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ రోజు కాజీగూడ తండా, కోడిచర్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో షాద్నగర్ నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మమేకమై సిద్ధాపూర్ డంపింగ్ యార్డు రద్దు కోసం కొనసాగుతున్న ఉద్యమంపై చర్చించారు.ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా గ్రామ యువత బాధ్యత తీసుకుని ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి ముందుకు నడిపించాలని కోరారు.డంపింగ్ యార్డు సమస్య ప్రజల జీవనానికి సంబంధించిన అంశమని, గ్రామ ప్రజల ఐక్యతతో ఉద్యమాన్ని విజయవంతం చేసి డంపింగ్ యార్డు రద్దు సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య , సత్యం , గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట సమితి ప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి ఎస్ఐఆర్ ప్రత్యేక సవరణలో ప్రతి ఓటరు పాల్గొనాలన్న దొంతి శేఖర్ ముదిరాజ్

ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తిచేసి బీఎల్వోలకు అందజేయాలని విజ్ఞప్తి



శేరిలింగంపల్లి, జూలై 12 (లోకల్ గైడ్):ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని మదినగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొంతి శేఖర్ ముదిరాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి బీఎల్వోలకు అందజేయడం ద్వారా మాత్రమే ఓటరు నమోదు ప్రక్రియ పూర్తవుతుందని గుర్తు చేశారు.ఆదివారం మదినగూడ డివిజన్ పరిధిలోని గంగారం గ్రామం, సుభాష్నగర్, హుడా కాలనీల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ బూత్ల పరిధిలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి సమర్పించాలని కోరారు. ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు బాధ్యతగా నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని దొంతి శేఖర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.

## ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టరేట్ సూపరిండెంటెంట్ నియామత్ అలీ.
- రేపటిలోగా 50 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని బీఎల్ఓలకు ఆదేశం.
- పెద్దేముల్ గ్రామ పంచాయతీ ఆకస్మిక తనిఖీ.



లోకల్ గైడ్ తాండూర్:ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టరేట్ సూపరిండెంటెంట్ నియామత్ అలీ బిఎల్ఓ లకు ఆదేశించారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ నేపథ్యంలో మండలంలో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం, ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు)తో సమావేశమైన రేపటిలోగా ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో కనీసం 50 శాతం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.అలాగే ఎన్యుమరేషన్ ఫారమ్లు పూర్తి చేసే సమయంలో ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాలని, వారి వివరాలను సరైన విధంగా నమోదు చేయాలని చెప్పారు. ఓటర్ల నుంచి వచ్చే సందేహాలను నివృత్తి చేస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని బీఎల్ఓలకు సూచించారు.ముఖ్యంగా ఓటరు జాబితా తయారీలో ఖచ్చితత్వం ఎంతో ముఖ్యమని, నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుమల స్వామి, డిప్యూటీ తాహాసిల్దార్ శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపరిండెంట్ మీనాక్షి,గ్రామ సర్పంచ్ డివై చిన్న నరసింహులు,ఉప సర్పంచ్ డివై ప్రసాద్,బీఎల్ఓలు, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిని అడ్డుకోవద్దు -- కాంగ్రెస్ నాయకులపై ఉపసర్పంచ్ దుమల మహేష్ విమర్శలు

ఎన్ఆర్ఈజీఎస్ నిధులు, ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యం సరికాదని వ్యాఖ్య



లోకల్ గైడ్ బెజ్జంకి, జూలై 12:బెజ్జంకి గ్రామ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు మానుకోవాలని బెజ్జంకి ఉపసర్పంచ్ దుమల మహేష్ కోరారు. గ్రామ సర్పంచ్పై నిరాధార ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం మానుకోవాలని ఆయన సూచించారు. గ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని, గతంలో మోడల్ స్కూల్ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.ఎన్ఆర్ఈజీఎస్ నిధుల వినియోగంలో పాలక మండలికి చట్టబద్ధమైన హక్కు ఉందని, నిధుల పనులను ఒకే పార్టీకి చెందిన వారికే ఇవ్వాలనే నిబంధన ఎక్కడా లేదని అన్నారు. పనులు ఇస్తేనే తీర్మానం చేయాలని తాము చెప్పినట్లు వస్తున్న ఆరోపణలు వాస్తవాలను వక్రీకరించడమేనని తెలిపారు. అభివృద్ధి పనులకు ప్రతిపక్షం అనే భావన లేకుండా సహకరించాలని కాంగ్రెస్ నాయకులకు విజ్ఞప్తి చేశారు.ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో గ్రామ సర్పంచ్కు సమాచారం ఇవ్వకుండా పార్టీ నాయకుల ప్రమేయంతో లబ్ధిదారులను ఎంపిక చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని దుమల మహేష్ విమర్శించారు. ప్రభుత్వ జీవోలను పక్కనబెట్టి రాజకీయ జోక్యంతో కార్యక్రమాలు నిర్వహించడం సమంజసం కాదన్నారు. ఈ అంశాలపై సంబంధిత అధికారులు స్పందించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు వంగల నరేష్, వార్డు సభ్యులు తిప్పరపు మహేశ్, లింగాల వెంకటేష్, పొట్లపల్లి శివకృష్ణ, నాయకులు బండి రమేష్, కల్లూరి రవి, దొంతరవేణి శ్రీనివాస్, కంఠం శ్రీను, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామంచ పరుశురాం, ఒదెలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (టూసా) సర్వసభ్య సమావేశంలో కీలక తీర్మానాలు.



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (టూసా) ఆధ్వర్యంలో ఆదివారం రాజేంద్రనగర్ మానస హిల్స్ లో గల నిర్వాణ హోటల్ లో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. టూసా అధ్యక్షులు డాక్టర్ పవన్ చంద్రా రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం గత ఏడాది కాలంలో చేపట్టిన కార్యక్రమాలు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేసిన కృషి, ప్రభుత్వం, విశ్వవిద్యాలయ యాజమాన్యంతో నిర్వహించిన చర్చలు, సాధించిన విజయాలను వివరిస్తూ ఒక సంవత్సరం కార్యాచరణ నివేదికను సభ ముందుంచి ఆమోదించారు.సభలో ప్రధానంగా ఎం.ఎస్సీ. పీహెచ్డీ ఇంక్రిమెంట్లు, పీఆర్సీ బకాయిలు, కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ (సీ ఏ ఎస్), బదిలీ విధానం, మహిళా ఉద్యోగుల శిశు సంరక్షణ సెలవు (చైల్డ్ కేర్ లీవ్ )కు సంబంధించిన ఆడిట్ అభ్యంతరాలు, 2025--26 సంవత్సరానికి సంబంధించిన వార్షిక ఖాతాల ఆమోదం, 2026 సంవత్సర సభ్యత్వ నమోదు కార్యక్రమం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.సభలో చర్చల అనంతరం ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పలు కీలక తీర్మానాలను




ఏకగ్రీవంగా ఆమోదించారు. పీజీ, పీహెచ్డీ అర్హతలు కలిగిన ఉద్యోగులకు మంజూరు చేసిన నాన్-కాంపౌండ్ అడ్వాన్స్ ఇంక్రిమెంట్లపై వచ్చిన ఆడిట్ అభ్యంతరాల పేరుతో పీఆర్సీ బకాయిలు లేదా జీతాల నుంచి ఎలాంటి రికవరీ చేయరాదని, ఈ అంశంపై ప్రభుత్వం నుంచి తగిన స్పష్టత వచ్చే వరకు ప్రతిపాదిత వసూళ్లను నిలిపివేయాలన్నారు . అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులు, వివరణలు పొందేందుకు విశ్వవిద్యాలయం ఒకటి నుండి రెండు సంవత్సరాల గడువు కల్పించాలని తీర్మానించారు.అదేవిధంగా కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ (సీ ఏ ఎస్) కు సంబంధించిన అన్ని దరఖాస్తులను అధ్యాపకులు దరఖాస్తు చేసిన కాలంలో అమలులో ఉన్న సీ ఏ ఎస్ స్కోర్కార్డు, సంబంధిత మార్గదర్శకాల ప్రకారమే పరిశీలించి ఆమోదించాలని సభ డిమాండ్ చేసింది.సంఘం సమర్థవంతంగా పనిచేయడానికి ఎన్నికైన టూసా పదాధికారులను వారి పదవీకాలంలో విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయంలోనే నియమించే విధంగా సంఘం ఉపనియమాల్లో తగిన సవరణలు చేయాలని కూడా సాధారణ సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.విశ్వవిద్యాలయం విద్యా మండలి ఆమోదించిన బదిలీ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, అన్ని బదిలీలను పారదర్శకంగా చేపట్టాలని, అలాగే బదిలీ చేయబడిన ఉద్యోగులందరికీ బదిలీ ప్రయాణ భత్యం (టీ టీ ఏ) ను ఎటువంటి జాప్యం లేకుండా చెల్లించాలని తీర్మానించారు. పెండింగ్లో ఉన్న అన్ని టీ టీ ఏ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, భవిష్యత్తులో ప్రతి బదిలీకి సంబంధించిన భత్యాలను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విశ్వవిద్యాలయాన్ని కోరారు.మహిళా ఉద్యోగులకు శిశు సంరక్షణ సెలవు ( చైల్డ్ కేర్ లీవ్ ) విషయంలో ఏర్పడిన ఆడిట్ అభ్యంతరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కూడా సభ నిర్ణయించింది.ఈ సమావేశంలో టూసా అధ్యక్షులు డా. కె. పవన్ చందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డా. సల్లా సౌజన్య, ఉపాధ్యక్షులు డా. జె. కమలాకర్ , సంయుక్త కార్యదర్శి డి. రమేష్, కోశాధికారి డా. పి. ప్రశాంత్, కేంద్ర కార్యవర్గ సభ్యులు, కార్యవర్గ ప్రతినిధులు, వివిధ కళాశాలలు మరియు పరిశోధనా కేంద్రాలకు చెందిన శాస్త్రవేత్తలు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం నాయకత్వం ఉద్యోగుల హక్కులు, సంక్షేమం, సేవా భద్రత మరియు విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం టూసా నిరంతరం కట్టుబడి పనిచేస్తుందని, సాధారణ సభలో ఆమోదించిన తీర్మానాలను వెంటనే అమలు చేయాలని విశ్వవిద్యాలయ యాజమాన్యాన్ని కోరింది.కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ ఎం రమేష్, డాక్టర్ అఫిఫా జహాన్ లను నియమిస్తూ సర్వ సభ్య సమావేశం తీర్మానం చేసింది

## : మురుగులోనే దళితుల బతుకులు!
## - పాలకులకు కనిపించని దళితవాడ ప్రజల కష్టాలు

- దుర్వాసన, దోమలు, క్రిమికీటకాలతో రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసుల ఆవేదన
- విషసర్పాల భయంతో నిత్యం బిక్కుబిక్కుమంటూ జీవనం
- అధికారులు, గ్రామపంచాయతీ స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి



లోకల్ గైడ్ తాండూర్:పెద్దేముల్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ 10వ వార్డులో పారిశుద్ధ్య సమస్య రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. కాలనీలోని ప్రధాన రహదారిపైనే మురుగునీరు నిరంతరం ప్రవహిస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే మార్గం గుండా ప్రతిరోజూ వందలాది మంది కాలనీవాసులు రాకపోకలు సాగిస్తుండగా, రోడ్డంతా మురుగునీరు నిల్వ ఉండటంతో నడవడమే కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మురుగునీరు రోడ్డుపైనే నిల్వ ఉండటంతో భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు, ఈగలు, క్రిమికీటకాలు విపరీతంగా పెరిగి తరచూ రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసులు చెబుతున్నారు. ఇప్పటికే వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం మరింత పెరిగిందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మురుగునీరు నిల్వ ఉండే ప్రాంతంలో విషసర్పాలు సంచరిస్తుండటంతో చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. “ప్రతి రోజూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నాం. ఎప్పుడు ఏ పాము ఎదురవుతుందో, ఏ వ్యాధి వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది” అని కాలనీవాసులు వాపోతున్నారు.ప్రజలు నిత్యం ఉపయోగించే ప్రధాన రహదారిపైనే మురుగునీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు, మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు.ఈ సమస్యను పలుమార్లు గ్రామ సర్పంచి దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని స్థానికులు ఆరోపించారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారిన ఈ సమస్యపై సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ వెంటనే స్పందించి మురుగునీటి పారుదలకు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

**గ్రామ సర్పంచ్ వివరణ కోరగా...**

గ్రామ సర్పంచి డి.వై. చిన్న నరసింహులు మాట్లాడుతూ.. ఎస్సీ కాలనీలోని 10వ వార్డులో మురుగునీటి సమస్య ఉందని స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చిన విషయం వాస్తవమేనన్నారు. అయితే సైడ్ డ్రైన్ నిర్మాణానికి కొంతమంది సహకరించడం లేదని తెలిపారు. వార్డు ప్రజలందరితో సమావేశమై చర్చించి, అందరి సహకారంతో వీలైనంత త్వరగా మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

## పొంగులేటి శ్రీనన్న అంటేనే..

కార్యకర్తలకు కొండంతా ధైర్యం



లోకల్ గైడ్: పాలేరు: ప్రజల నమ్మకానికి నిలువెత్తు నిర్వచనం కన్నీటి కళ్లలో ధైర్యం నింపే పరామర్శ...మీకు నేనున్నాను అనే భరోసాపాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామంలో అనారోగ్యం తో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరెంపుల వెంకటరత్నం - మంగమ్మ (మాజీ సర్పంచ్) గార్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు పరామర్శించి, ఆర్థిక సాయాన్ని అందించారు

## పేటలో జనసేనుల ఆత్మీయ సమ్మేళనం జనసేనలో పలువురి చేరిక



నారాయణపేట జూలై 12:నారాయణపేట జిల్లా కేంద్రంలోని లక్ష్మీ బకేటు హాల్లో ఆదివారం నారాయణపేట నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నారాయణపేట పట్టణం లో కార్యకర్తలు భారీ ఎత్తున బైక్ ర్యాలీ పుర వీధుల గుండా నిర్వహించారు.అనంతరం కార్యకర్తల సమావేశంలో జిల్లా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.సమావేశం లో నారాయణపేట జిల్లా కార్యకర్తలతో పాటు సరిహద్దులో ఉన్న కర్ణాటక నుండి 50 మంది పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన పార్టీలో చేరడానికి వచ్చి నేడు 200 వందల మంది రాష్ట్ర నాయకులు ముమ్మారెడ్డి ప్రేమసాగర్ చేతుల మీదుగా జనసేన కండువా కప్పుకుని పార్టీ లోకి చేరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నాయకులు రాష్ట్ర జనసేన నాయకులు నారాయణపేట ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ నారాయ ణపేట నాయకులు నర్సింహా మద్దూర్ నాయకులు అశోక్ కోడంగల్ నాయకులు హన్మంతు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రానున్న రోజుల్లో జనసేన పార్టీ నీ విస్తృతం చేయాలని కోరారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం 3150 , 2026-27 రోటరీ సంవత్సర నూతన కార్యవర్గము ప్రమాణ స్వీకారము జరిపి భాద్యతలు స్వీకరించనయినది.



లోకల్ గైడ్ : ఖమ్మం:2028-27 సంవత్సరమునకు రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం నూతన అద్యక్షులుగా శ్రీ హరి శ్రీనివాస్ , కార్యదర్శిగా ఎన్ వి ఎన్ ఎస్ ఎన్ ప్రసాద్ , కోశాధికారిగా సిహెచ్ రామకృష్ణలచే రోటరీ జిల్లా 3150 మాజీ గవర్నర్ రవి వడ్లమాని , చార్టెడ్ అకౌంటెంట్ ప్రమాణ స్వీకారము చేయించినారు . రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం యందు నూతన సభ్యులుగా చేరిన వారిచే అసిస్టెంట్ గవర్నర్ శ్రీ కోటేరు వెంకట రెడ్డి ప్రమాణ స్వీకార్యము చేయించినారు . ఈ నాటి కార్యక్రమ ముఖ్య అతిధి శ్రీ రవి వడ్లమాని మాట్లాడుతూ 3150 జిల్లాలో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఎంతో సేవలను అందించినదని నేటి వరకు షుమారు 15,000 మంది పైచిలుకు వివిద ప్రమాదముల వలన కాళ్ళు కోల్పోయిన వారికి జైపూర్ సాంకేతికతతో కృత్రిమ పాదములను అమర్చి వారు యధావిధిగా వారి పనులను చేసుకొనే విధముగా తయారుచేసిన రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారికి ప్రత్యేక అభినందనలు తెలియ చేసినారు . అంతేకాక కోవిడ్ సమయములో ప్రభుత్వ ఆసుపత్రికి ఆక్సిజెన్ కాన్సంట్రేటర్స్ . క్లబ్ యందు పేదల కొరకు డైగ్నోస్టిక్ సెంటర్ మొదలను కార్యక్రమములను చేపట్టి పేదలకు సేవలు అందిస్తున్నందులకు ప్రత్యేకముగా అభినందించినారు . విశ్వవ్యాప్తముగా రోటరీ అందించు సేవలను సోదాహారణముగా వివరించినారు . ఈ కార్యక్రమము లో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సభ్యులు పూర్వ అద్యక్షులు వల్లభనేని రామారావు , కాళ్ళ పాపారావు , తవిడిశెట్టి హనుమంత రావు , పసుమర్తి రంగారావు , ఐ. రామకృష్ణ , పీడీసీ శచీదేవి మరియు రోటరీ సభ్యులు పాల్గొన్నారు .

# శ్రీరాగరమ్య సంగీత--నృత్యోత్సవం ఘన విజయం. భారతీయ సంస్కృతికి చిరునామాగా నిలిచిన కళ మహోత్సవం



కుత్బుల్లాపూర్ జులై 12( లోకల్ గైడ్ ప్రతినిధి)ప్రముఖ సాంస్కృతిక సంస్థ శ్రీరాగరమ్య ఆధ్వర్యంలో నిర్వహించిన "సంగీత--నృత్యోత్సవం" రవీంద్రభారతి ప్రధాన మందిరంలో అత్యంత వైభవంగా జరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 160 మంది చిన్నారి కళాకారులు సంగీతం, కూచిపూడి, భరతనాట్యం, వీణ, వయోలిన్, కీబోర్డ్, తబలా తదితర కళారూపాల్లో తమ అసాధారణ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. కార్యక్రమం ప్రారంభం నుంచి ముగింపు వరకు కళాభిమానులతో కిక్కిరిసిన సభాభవనం చప్పట్లతో మార్మోగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హాస్యబ్రహ్మ, సీనియర్ జర్నలిస్టు శంకర నారాయణ మాట్లాడుతూ, భారతీయ కళలు ప్రజల్లో భక్తి, దేశభక్తి, సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందించే శక్తి కలిగినవని అన్నారు. మన కళాకారులు భారతీయ ఆధ్యాత్మికతను ప్రపంచవ్యాప్తంగా చాటుతున్నారని ప్రశంసించారు.రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు, ఎక్సలెన్సీ బుక్ ఆఫ్ రికార్డ్స్ నేషనల్ కోఆర్డినేటర్ కదిరి వెంకట రమణారావు మాట్లాడుతూ, శ్రీరాగరమ్య సంస్థ ఆవిర్భావం నుంచి కళాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తూ అనేక రికార్డు స్థాయి కార్యక్రమాలను నిర్వహిస్తోందని కొనియాడారు.దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ, నేటి తరానికి భారతీయ సంప్రదాయ కళలను చేరవేయడంలో శ్రీరాగరమ్య సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు.సంస్థ వ్యవస్థాపకురాలు రమ్య నాయుడు మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్లలో 450కు పైగా కార్యక్రమాలు, అందులో 150 ఆధ్యాత్మిక కళా ప్రదర్శనలు తిరుపతి, శ్రీశైలం, కాణిపాకం, శ్రీకాళహస్తి, స్వర్ణగిరి, భద్రాచలం, వర్గల్, అన్నమయ్యపురం, జగన్నాథపురం, హరేరామ--హరేకృష్ణ ఆలయాలు తదితర ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో నిర్వహించినట్లు తెలిపారు. ఇటీవల తిరుపతి గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు, దిల్ రాజు నివాసంలో ఐదేళ్లుగా నవరాత్రి ఉత్సవాలు, అలాగే రెండు అంతర్జాతీయ ఆన్లైన్ శిక్షణా కార్యక్రమాలను కూడా విజయవంతంగా నిర్వహించినట్లు వివరించారు.ఈ ఏడాది ఫిబ్రవరిలో "భారతీయ నాట్య వైభవం" పేరుతో 108 మంది విద్యార్థులతో కూచిపూడి--భరతనాట్య ప్రదర్శనలు నిర్వహించామని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడులో కూడా కార్యక్రమాలు చేపట్టామని, త్వరలో వెల్లూరులో మరో భారీ సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ మహోత్సవంలో సంగీత, నృత్య గురువులు పి. శిరీషాదేవి, సుప్రజ, నాగజ్యోతి, లలితాకామేశ్వరి, కవిత రాజ్యలక్ష్మి, నరసింహులు, అనిత, రాధికా అశోక్, మేఘన ప్రణవి, ఉమాశ్రీ, గురు శరవణ, చందు తదితరులు పాల్గొని తమ శిష్యబృందాలతో ఆకట్టుకునే ప్రదర్శనలు అందించారు.ప్రత్యేక ఆకర్షణగా నంద్యాలకు చెందిన ట్రాన్స్‌జెండర్ కళాకారుడు శ్రీకాంత్, గురువు నరసింహులు శిష్యరికంలో "ఒకపరి ఒకపరి వయ్యారం -- నెమలికి నేర్పిన నడకలు" గీతానికి చేసిన భరతనాట్య ప్రదర్శన సభలో విశేష ప్రశంసలు అందుకుంది.కార్యక్రమం ముగింపులో అతిథులు, కళాగురువులు, కళాకారులను ఘనంగా సత్కరించిన రమ్య నాయుడు, భారతీయ సాంప్రదాయ కళలను ప్రపంచవ్యాప్తంగావిస్తరించేందుకు శ్రీరాగరమ్య సంస్థ మరిన్ని విశిష్ట కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. కళ, సంస్కృతి, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా నిలిచిన ఈ సంగీత--నృత్యోత్సవం ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.

# దుబ్బాక నియోజకవర్గంలో పలు కార్యక్రమాలకు హాజరైన బక్కి వెంకటయ్య

సీఎం సహాయక నిధి చెక్కుల పంపిణీ,గృహ కడప,నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొనడం



లోకల్ గైడ్ దుబ్బాక, జూలై 12: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదివారం దుబ్బాక నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భూంపల్లి గ్రామంలో సా. యాదయ్య, సుక్క కుమార్‌లకు ముఖ్యమంత్రి సహాయక నిధి



(సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎం సహాయక నిధి ఎంతో అండగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం భూంపల్లి గ్రామానికి చెందిన పర్స స్వామి నూతన గృహ నిర్మాణ కడప కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.తదుపరి కూడవెల్లిలోని శ్రీ రామలింగేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించిన నవీన్ ముదిరాజ్--రాహిణి నిశ్చితార్థ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ జన్నారెడ్డి, ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం, వార్డు సభ్యులు పర్స ప్రవీణ్, బక్కి శ్రీకాంత్, నాయకులు దుబ్బ రాజం, దుబ్బాక మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సంగీత--రవీందర్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకి మండల జలాశయాలకు ఇథనాల్ కాలుష్యం ఆపే వరకు పోరాటం: కొరివి తిరుపతి ముదిరాజ్

కాలువలు, వాగులు, చెరువులు, డ్యాముల్లోకి ఇథనాల్ వ్యర్థాలు

జలచరాలకు, తాగునీటికి--సాగునీటికి కాలుష్య ముప్పు.. ప్రజల్లో, మత్స్యకారుల్లో ఆందోళన



లోకల్ గైడ్, బెజ్జంకి, జూలై 10:సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం బెజ్జంకి, దాచారం, తోటపల్లి, గుగ్గిళ్ల, నర్సింహులపల్లి గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు జాతీయ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు చెప్పుకునే పరిస్థితి కూడా లేకుండా ఇథనాల్ ఫ్యాక్టరీల కాలుష్యం తమ జీవితాలను సంక్షోభంలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇథనాల్ ఫ్యాక్టరీల నుంచి విడుదలవుతున్న వ్యర్థ జలాలు దాచారం మీదుగా తోటపల్లి ప్రాజెక్టులోకి చేరుతున్నాయని, అక్కడి నుంచి బ్యాక్‌వాటర్ కాలువల ద్వారా మిడ్ మానేరు జలాశయానికి ముప్పు ఏర్పడుతోందని తెలిపారు. అలాగే మోయ తుమ్మెద వాగు ద్వారా మానేరు డ్యాంకు కూడా కాలుష్య ప్రభావం విస్తరించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కాలుష్యం కారణంగా చేపల సంపద క్రమంగా తగ్గిపోతుండటంతో మత్స్యకారుల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని పేర్కొన్నారు. దీంతో జాతీయ మత్స్యకారుల దినోత్సవాన్ని కూడా ఆనందంగా జరుపుకోలేని పరిస్థితి నెలకొందని వాపోయారు.ఇథనాల్ ఫ్యాక్టరీల నుంచి విడుదలవుతున్న వ్యర్థ జలాలను వెంటనే నిలిపివేసి జలవనరులను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బెజ్జంకి మండలంలోని జలాశయాలకు ఇథనాల్ కాలుష్యం పూర్తిగా అరికట్టే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ముదిరాజ్ సంఘం నాయకులు హెచ్చరించారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం 3150 , 2026-27 రోటరీ సంవత్సర నూతన కార్యవర్గము ప్రమాణ స్వీకారము జరిపి భాధ్యతలు స్వీకరించనయినది.




ఖమ్మం :లోకల్ గైడ్ :2028-27 సంవత్సరమునకు రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం నూతన అధ్యక్షులుగా శ్రీ హరి శ్రీనివాస్ , కార్యదర్శిగా ఎన్ వి ఎన్ ఎస్ ఎన్ ప్రసాద్ , కోశాధికారిగా సిహెచ్ రామకృష్ణలచే రోటరీ జిల్లా 3150 మాజీ గవర్నర్ రవి వడ్లమాని , చార్టెడ్ అకౌంటెంట్ ప్రమాణ స్వీకారము చేయించినారు . రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం యందు నూతన సభ్యులుగా చేరిన వారిచే అసిస్టెంట్ గవర్నర్ శ్రీ కోటేరు వెంకట రెడ్డి ప్రమాణ స్వీకార్యము చేయించినారు . ఈ నాటి కార్యక్రమ ముఖ్య అతిధి శ్రీ రవి వడ్లమాని మాట్లాడుతూ 3150 జిల్లాలో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఎంతో సేవలను అందించినదని నేటి వరకు షుమారు 15,000 మంది పైచిలుకు వివిద ప్రమాదముల వలన కాళ్ళు కోల్పోయిన వారికి జైపూర్ సాంకేతికతతో కృత్రిమ పాదములను అమర్చి వారు యధావిధిగా వారి పనులను చేసుకొనే విధముగా తయారుచేసిన రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారికి ప్రత్యేక అభినందనలు తెలియ చేసినారు . అంతేకాక కోవిడ్ సమయములో ప్రభుత్వ ఆసుపత్రికి ఆక్సిజెన్ కాన్సంట్రేటర్స్ . క్లబ్ యందు పేదల కొరకు డైగ్నోస్టిక్ సెంటర్ మొదలను కార్యక్రమములను చేపట్టి పేదలకు సేవలు అందిస్తున్నందులకు ప్రత్యేకముగా అభినందించినారు . విశ్వవ్యాప్తముగా రోటరీ అందించు సేవలను సోదాహారణముగా వివరించినారు . ఈ కార్యక్రమము లో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సభ్యులు పూర్వ అధ్యక్షులు వల్లభనేని రామారావు , కాళ్ళ పాపారావు , తవిడిశెట్టి హనుమంత రావు , పసుమర్తి రంగారావు , ఐ. రామకృష్ణ , పీడీసీ శచీదేవి మరియు రోటరీ సభ్యులు పాల్గొన్నారు .

# ప్రగతి కాలనీ బూత్ నెం. 377లో ప్రత్యేక సర్ ఓటర్ సేవా శిబిరం విజయవంతం



లోకల్ గైడ్, ( రాజేంద్ర నగర్ ): ప్రగతి కాలనీ బూత్ నెం. 377 పరిధిలో బీఎల్ఓ దయాకర్ ఆధ్వర్యంలో స్థానిక కాలనీ వాసుల సహకారంతో ప్రత్యేక సర్ ఓటర్ సేవా శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో ఓటర్లు పాల్గొని తమ ఓటర్ వివరాలను పరిశీలించడంతో పాటు కొత్తగా నమోదు, పేరు, చిరునామా, ఇతర వివరాల సవరణలకు సంబంధించిన సర్ దరఖాస్తులను సమర్పించారు. ఓటర్లకు ఫారాలు నింపడంలో అవసరమైన సహాయాన్ని ప్రగతి కాలనీ పెద్దలు అందించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని సందర్శించి, ప్రతి అర్హత కలిగిన ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు నవారు మురళీధర్ రెడ్డి, డాక్టర్ రామయ్య, అరవింద్ గౌడ్, ఆర్యన్స్ స్కూల్ యాజమాన్యం మహేందర్ రెడ్డి, గడ్డం శేఖర్ గౌడ్, సదానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాలనీ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు.ఈ ప్రత్యేక సర్ శిబిరం ఈ నెల 24వ తేదీ వరకు ప్రతిరోజూ ప్రగతి కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద కొనసాగుతుంది. ఓటర్లు తమ ఓటర్ వివరాల్లో మార్పులు, చేర్పులు లేదా సవరణలు చేయించుకోవాలనుకుంటే ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమానికి ఆర్యన్స్ స్కూల్ యాజమాన్యం స్పాన్సర్‌గా సహకారం అందించింది.

# చంద్రబాబుకు ఉన్న నీటిసోయి రేవంత్ రెడ్డికి లేదు : మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్




( లోకల్ గైడ్ : ఖమ్మం:)తెలంగాణ నీటిపారుదలపై రైతుల ప్రయోజనాల దృష్ట్యా రేవంత్ రెడ్డికి తన గురువు చంద్రబాబుకు ఉన్న సోయి లేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. ఖమ్మం జిల్లాలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ నీటి వినియోగం విషయంలో రేవంత్ రెడ్డి అన్యాయం చేస్తున్నారని కాళేశ్వరంలో నీళ్లు ఎత్తకుండా వదిలేస్తే దిగువున ఉన్న ఏపీలోని పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లు తరలిస్తూ చంద్రబాబు సస్యశ్యామలంగా చేస్తున్నారని అన్నారు. చంద్రబాబుకు ఉన్న నీటి సోయి తెచ్చుకుని ఎగువున ఉన్న తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీళ్లు ఎత్తి పోసి రైతులకు ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రజలకు, రైతులకు నీటి విషయంలో అన్యాయం చేయొద్దని , కాళేశ్వరం నీటిని వినియోగించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ విఫలమైందని తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ కి ఓట్లు వేసింది ఆంధ్రకు నీళ్లు ధారాదత్తం చేయడానికి కాదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు.

# సత్తుపల్లి పట్టణం - MLA క్యాంప్ కార్యాలయం లో !



(లోకల్ గైడ్: సత్తుపల్లి:) సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి మండలం, వేంసూరు మండలం, పెనుబల్లి మండలం,కల్లూరు మండలం, తల్లాడ మండలం లో 28 ప్రభుత్వ ప్రీ ప్రైమరీ స్కూల్ కు గాను 28 మంది ఇన్ స్ట్రక్టర్ లకు మరియు 28 మంది ఆయాలకు జాయినింగ్ ఆర్డర్స్ అందించిన.... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ గారు ఈ సందర్భంగా నిరుద్యోగ యువత కు ఉద్యోగ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్య మంత్రి శ్రీ బట్టి గారికి, మంత్రివర్యులు శ్రీ తుమ్మల గారికి, శ్రీ పొంగులేటి గారికి అందరి తరుపున ధన్యవాదములు తెలియజేసిన ....మీరూ రాగమయి దయానంద్ గారు, డాక్టర్ మట్టా దయానంద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రీ ప్రైమరీ స్కూల్లో ఉద్యోగం సాధించిన టీచర్లకు మరియు ఆయాలకు పలు సూచనలు తెలియజేశారు ... నీ ప్రేమ ది స్కూల్లో చిన్నారులతో జాగ్రత్తగా ఉండాలని, వాళ్లని ఆటలు పాటలు ఆడిస్తూ చదువు చెప్పాలని, ప్రైవేట్ స్కూలుకి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు పాఠాలు నేర్పాలని, వారి ఆరోగ్య భద్రత జాగ్రత్తగా తీసుకోవాలని, ఆహార విషయంలో స్వయంగా పర్యవేక్షించి జాగ్రత్తగా ఉండాలని సత్తుపల్లి నియోజకవర్గ గౌరవాన్ని కాపాడాలని సూచించారు..,.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవం పాల్గొన్న కేశంపేట్ మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి




( లోకల్ గైడ్ షాద్ నగర్ ) షాద్‌నగర్ పట్టణంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. ఆధునిక సౌకర్యాలతో, విద్యార్థుల సమగ్ర వికాసాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మించిన ఈ నూతన భవనం విద్యా రంగంలో మరో ముందడుగుగా నిలుస్తుందని ఆకాంక్షిస్తున్నాను. నాణ్యమైన విద్యతో పాటు విలువలతో కూడిన బోధన అందిస్తూ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దుతున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను మరియు సిబ్బందిని ఈ సందర్భంగా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ముందుకు సాగి సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ నూతన భవనం విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి ప్రతిభ వికాసానికి మరింత దోహదపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, పాఠశాల మరిన్ని విజయాలను సాధించాలని శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మ్ ఏ సత్తార్, ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హరితహారానికి త్రివేణి శ్రీకారం ఏ2026



లోకల్ గైడ్. ఖమ్మం "ఈరోజు ఒక మొక్క నాటుదాం... రేపటి భవిష్యత్తును కాపాడుదాం" అనే సందేశంతో త్రివేణి టాలెంట్ స్కూల్స్ ఆధ్వర్యంలో వనమహోత్సవం--2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలుపుతూ, తమ విద్యార్థులు పాఠశాల ఆవరణతో పాటు పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించారని,ఈ వనమహోత్సవం భూమాతను సంరక్షించే మహోన్నత ఉద్యమమని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఇళ్లు, పాఠశాలలు, కార్యాలయాలు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఎల్ నినో (జుశ్రీ చీఱశీ) ప్రభావం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పుల కారణంగా వర్షపాతం తగ్గి ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోందని తెలిపారు. ఇలాంటి పరిస్థితులను అధిగమించి భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్,ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ-విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కమర్షియల్ కనెక్షన్లు ఉన్న ఇళ్లపై అదనపు నీటి పన్ను రద్దు చేయాలి

ఎమ్మెల్యే నాయిని దృష్టికి అసోసియేషన్..



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 12(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, వరంగల్ ట్రై సిటీస్ పరిధిలోని అపార్ట్మెంట్లు, అలాగే నగరంలోని కొన్ని వ్యక్తిగత ఇండ్లకు ఇప్పటికే కమర్షియల్ నీటి కనెక్షన్లపై నీటి పన్ను చెల్లిస్తున్నప్పటికీ, తాజాగా జారీ చేసిన మున్సిపల్ హౌస్ ట్యాక్స్ నోటీసుల్లో మరోసారి అదనంగా నీటి పన్ను విధించడం పట్ల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యను జిల్లా అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను ఓర్పుగా విన్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి, ఈ విషయాన్ని రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, హౌస్ ట్యాక్స్‌లో విధించిన అదనపు నీటి పన్నును రద్దు చేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రజలకు అన్యాయం జరగకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇవ్వడంతో జిల్లా అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డా. రెంటాల కేశవరెడ్డి, ఉపాధ్యక్షులు గుండ్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి తిరువరంగం ప్రభాకర్, ఉపాధ్యక్షులు కృపాకర్ రావు, డి.వి. ప్రసాద్, గొట్టిముక్కుల స్వరూప్, సత్యనారాయణ, చిదర అంజనీ దేవి, రవికుమార్, బాలసముద్రం కాలనీ ప్రధాన కార్యదర్శి గుర్రాల ప్రభాకర్ ,మారుకల విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ ప్రారంభం

నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 12: నిజామాబాద్ నగరంలోని 14వ డివిజన్ భగత్ సింగ్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ కార్పొరేషన్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆదివారం ప్రారంభించారు. తన సొంత బూతులో ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి రామకృష్ణ చేతుల మీదుగా బిఎల్ఓ పద్మ కు అందజేశారు, ఓటు హక్కును కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. 14వ డివిజన్ లో వివిధ బూత్ ల వారీగా పర్యటించారు. సతీష్ నగర్, డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఎస్ ఐ ఆర్ అవగాహన శిబిరంలో పాల్గొని ప్రసంగించారు.భగత్ సింగ్ కాలనీలో మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, అదేవిధంగా టైలరింగ్ కోచింగ్ తీసుకుని ప్రభుత్వ సహకారంతో కుట్టు మిషన్లు పొందిన మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారి ఓటు హక్కును పటిష్టపరిచే బాధ్యతలో భాగంగా వాలంటీర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఈ విధమైన కృషి చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఆర్ కోఆర్డినేటర్ అబ్దుల్ వాహిద్, నగర ఉపాధ్యక్షులు బసవ సాయి, రాజు, 14వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు షకీల్, ముజాహిద్, మౌనిక, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచలో శ్రీ సత్యసాయి ప్రేమతరు కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అంబటి





ఖమ్మం/ చింతకాని:లోకల్ గైడ్ :భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రేమతరు మొక్కల నాటే కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా నాగులవంచ గ్రామంలోని శ్రీ సత్యసాయి ప్రేమామృత విద్యానికేతన్ ప్రాంగణంలో యువజన విభాగం ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటారు. ప్రేమతరు మొక్కల నాటే కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు తొలి మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీ సత్యసాయి సేవా సమితి, ఖమ్మం కన్వీనర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ దమ్మాలపాటి సుధాకరరావు, జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు, పెద్దలు తేలుకుంట్ల శ్రీనివాసరావు, గునుగుంట్ల లక్ష్మారెడ్డి లతో పాటు, కార్యవర్గ సభ్యులు, సమితి బాధ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువజన సభ్యులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా భారీ నిరసన

అధికారులకు వినతిపత్రాల సమర్పణ



( లోకల్ గైడ్ షాద్ నగర్ )కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గ్రామ సర్పంచ్ విస్లావత్ బాసు నాయక్ ఆధ్వర్యంలో రేపు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం సరైన నిర్ణయం కాదన్నారు. దీనివల్ల సిద్ధాపూర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి భూగర్భ జలాలు కలుషితమయ్యే అవకాశం ఉందని, వ్యవసాయ భూములు దెబ్బతిని రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. భావి తరాల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, గ్రామ భవిష్యత్తు దృష్ట్యా ఈ ప్రతిపాదనను వెంటనే విరమించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమ వివరాలు తేదీ: 13-07-2026 (సోమవారం)?? సమయం: ఉదయం 8:00 గంటలకు?? సమావేశ స్థలం: సిద్ధాపూర్ గ్రామ హనుమాన్ దేవాలయంహనుమాన్ దేవాలయం వద్ద గ్రామ ప్రజలందరూ సమావేశమై, అక్కడి నుంచి కొత్తూరు మండల తహసీల్దార్ ( ఎమ్మార్వో) కు మరియు షాద్‌నగర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ( ఆర్డీఓ ) కు వినతిపత్రాలు సమర్పించనున్నారు. గ్రామ ప్రజలకు పిలుపు “మన ఐక్యతే మన బలం -- మన గ్రామ భవిష్యత్తే మన లక్ష్యం” అనే నినాదంతో జరుగుతున్న ఈ ప్రజా ఉద్యమంలో సిద్ధాపూర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు, రైతులు, యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ విస్లావత్ బాసు నాయక్ విజ్ఞప్తి చేశారు.

## క్యాన్సర్ బాధితులకు చేయూతగా అన్నదానం... బసవతారకం ఆసుపత్రి వద్ద 150 మందికి భోజన పంపిణీ

సేవే పరమో ధర్మం అనే భావనతో మరోసారి ఆదర్శంగా నిలిచిన చేయూత వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు కే. సుధారాణి



కుత్బుల్లాపూర్ జులై 12 (లోకల్ గైడ్ ప్రతినిధి )సమాజ సేవే తన జీవిత లక్ష్యంగా భావిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందుతున్న చేయూత వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు కే. సుధారాణి మరోసారి తన సేవా గుణాన్ని చాటుకున్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వద్ద చికిత్స కోసం వచ్చిన రోగులు, వారి సహాయకుల కోసం సుమారు 150 మందికి ఉచిత మధ్యాహ్న భోజనాన్ని అందించి మానవత్వాన్ని చాటారు. ఆసుపత్రి క్యాన్సర్ రోగులకు సేవలందించే ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందింది. దూర ప్రాంతాల నుంచి చికిత్స కోసం వచ్చిన అనేక మంది రోగులు, వారి కుటుంబ సభ్యులు ఆహారం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని గుర్తించిన సుధారాణి వెంటనేస్పందించిఅన్నదానకార్యక్రమాన్నినిర్వహించారు. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ద్వారా వారి ముఖాల్లో చిరునవ్వులు నింపారు. గత పదేళ్లుగా చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కే. సుధారాణి నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, ఉచిత విద్యా సామగ్రి పంపిణీ, వృద్ధాశ్రమాల్లో సేవలు, కుష్ఠు బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ, వైద్య సహాయం, కుటుంబ కలహాలతో ఇబ్బందులు పడుతున్న వారికి ఫ్యామిలీ కౌన్సిలింగ్ ద్వారా సయోధ్య కల్పించడం వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్రలో కూడా చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. సాయిబాబా భక్తురాలైన కే. సుధారాణి సేవా తత్వంతో నిరంతరం ముందుకు సాగుతూ,అవసరమైనప్రతిచోటచేయూతనందిస్తున్నారు. సామాజిక సేవా రంగంలో ఆమె అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్నారు. జాతీయ యువజన అవార్డు గ్రహీతగా, సీనియర్ జర్నలిస్టుగా, సంఘసేవకురాలిగా ఆమె చేస్తున్న కృషిని పలువురు ప్రముఖులు అభినందిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. అన్నదానం అనంతరం పలువురు రోగులు, వారి సహాయకులు కే. సుధారాణికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. సేవాభావంతో సాగుతున్న చేయూత వెల్ఫేర్ సొసైటీ కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**షాద్‌నగర్‌లో విశ్వహిందూ పరిషత్ -- భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వృక్షార్పణ కార్యక్రమం**



( లోకల్ గైడ్ షాద్ నగర్ )పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశంతో షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట సైనా వెంచర్ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో విశ్వహిందూ పరిషత్ -- భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆదివారం వృక్షార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో పలు మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్, రొల్లు గిరి, పట్టణ సంయోజక్, కుమ్మరి వినయ్, విద్యార్థి ప్రముఖ్ పల్లాటి హర్షిక్, వంశీ, వర్షిత్, రిషి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. “ఒక్క మొక్క నాటితే భవిష్యత్ తరాలకు జీవన భరోసా” అనే సందేశంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## -సూపర్ మార్కెట్,కిరాణా జనరల్ స్టోర్ మరియు రైస్ మిల్ కాంటాల మోసాలకు కేంద్రం చెక్

-లీగల్ మెట్రాలజీ

సూపర్ మార్కెట్లో లేదా కిరాణా దుకాణాలు,రైస్ మిల్లులో ఏదైనా వస్తువులు మనం తూకం ద్వారా తీసుకున్నట్లయితే అట్టి కాంటాల లో మోసాలు జరగకుండా. పారదర్శకతను మరింత మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. లీగల్ మెట్రాలజీ ప్రభుత్వ ఆమోదిత పరీక్షా కేంద్రం (జిఎటీసి) పరిధిని. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రభుత్వ ఆమోదిత పరీక్ష కేంద్రం పరిధిని విస్తరించింది దేశవ్యాప్తంగా ఉన్న సూపర్ మార్కెట్లలో, రైస్ మిల్లులలో, బేకరీ సంబంధించిన కిరాణా దుకాణాలలో, తూకం యంత్రాల కచ్చితత్వాన్ని తనిఖీ చేసి. వాటి యొక్క వెరిఫికేషన్ వ్యాలిడిటీ సర్టిఫికెటును. ధ్రువీకరించే బాధ్యతను జిఎటిసిలకు అప్పగించింది. జిఎటిసిల ఫ్రేమ్వర్క్ లోకి. సూపర్ మార్కెట్లో, రైస్ మిల్లులు, మరియు బేకరీ దుకాణాలలో. తూకంలో మోసాలు జరగకుండా. వినియోగదారులకు . తెలంగాణలో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో.మొట్టమొదటిసారిగా విశ్వకర్మ సర్వీసెస్. క్లాస్ 3 ఎక్కిరిసి 150 కిలోల వరకు వెరిఫికేషన్ మరియు స్టాంపింగ్ ను వారికి అప్పగించింది. అదేవిధంగా జూలై 12 తేదీన పట్టణంలో గొల్లగూడ లోని క్రాంతి నగర్ లో నూతన ఆఫీసును. స్థానిక డివిజన్ కార్పొరేటర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ప్రిన్సిపల్ ఆఫీసర్ గొట్టిముక్కల శ్యాంసుందర్ మాట్లాడుతూ. వినియోగదారులకు మేము ఎప్పుడు అందుబాటులో ఉంటామని. తునికలు మరియు కొలతల, తూకంల వెరిఫికేషన్ మరియు స్టాంపింగ్ లకు మాకు సంప్రదించగలరు. కస్టమర్ కేర్ నెంబర్ 9849741617 అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.

## వర్షపాతం తక్కువ ఉన్నందున రైతులు పంటల సాగులో జాగర్త పడాలని సూచించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి



ములుగుజిల్లా( లోకల్ గైడ్ ) రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు ములుగు జిల్లా రైతులకు పంటలు సాగు విషయంలో సూచనలు చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి రాష్ట్రంలో ప్రస్తుతం వాతావరణంలో నెలకొన్న పరిస్థితుల్లో వర్షపాతం తక్కువ నమోదయ్యే అవకాశం ఉన్నందున ములుగు జిల్లాలోని రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారుఉదాహరణకు వర్షాలు తక్కువగా పడ్డా కూడా పండే పంటలు, మొక్కజొన్న,కందులు,పెసర్లు,వేరుసెనగ,మొదలగు పంటలు సాధారణ వర్షాలకు కూడా అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉన్నందున ఇలాంటి పంటలకు కూడా ప్రభుత్వం మద్దతు ధరలు అందిస్తుందని రైతులు ఆలోచించి పంటలు వేసుకోవాలని అనవసరంగా నష్టాన్ని కలిగించే పంటలు వేసి బాధపడకూడదని జిల్లా రైతులందరికీ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి సూచించారు

## పోలీసులకు చిక్కిన నరహంతకుడు రాజ్ కుమార్. ఎలా దొరికాడంటే.. ప్రత్యక్ష సాక్షి సంచలన నిజాలు!



రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): షాబాద్ మండల ఆరుగురిని దారుణ హత్యచేసిన నిందితుడు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. శనివారం ఆరుగురిని హతమార్చిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నరహంతకుడు రాజ్ కుమార్ కనిపిస్తే రెండు లక్షల రివార్డు అందిజేస్తామని పోలీసు అధికారులు ప్రకటించారు. అయితే ఈ నిందితుడు ఊహించని రీతిలో పోలీసులకు ఎలా చిక్కాడు అనేది ఆసక్తికరంగా మారింది. కొత్తూరు మండలం కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన బండారు సుధాకర్ అనే వ్యక్తి తాను నిందితుడు రాజకుమార్ ను ప్రత్యక్షంగా చూశానని తెలిపాడు. నిందితుడు అనుమానాస్పదంగా జామకాయ తింటూ కనిపించాడని తెలిపాడు. తను రోడ్డుపై వెళ్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడని.. అతడే ఆరుగురిని చంపిన కిరాతకుడు రాజ్కుమార్ అని తెలిసి ఒక్కసారిగా నేను షాక్ గురయ్యానని బండారు సుధాకర్ తెలిపారు.. ఇంత దారుణానికి ఒడిగట్టి కూడా ఎలాంటి భయం లేకుండా తిరుగుతున్న అతడిని చూసి ఏం చేయాలో... ఎవరికీ చెప్పాలో తెలియలేదన్నాడు. అంతలోనే కొందరు మాములు డ్రెస్సులో వచ్చిన వారు చుట్టుముట్టిన పట్టుకొన్నారు. అయితే వారు పోలీసులు అని గుర్తు పట్టానన్నారు. చాలా వ్యూహాత్మకంగా వ్యవహరించిన పోలీసులు.. నిందితుడు రాజ్కుమార్ తప్పించుకునే అవకాశం ఇవ్వకుండా చుట్టుముట్టారని చెప్పారు. రాజ్ కుమార్ తెరుకునే లోపే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి వాహనంలో తరలించారని ప్రత్యక్ష సాక్షి తెలిపాడు..కిరాతకుడు పట్టుబడటంతో కుమ్మరిగూడెం సహా పరిసర గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ ఘోర హత్యల నేపథ్యంలో షాబాద్ లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నిందితుడు రాజ్ కుమార్ ను కఠినంగా శిక్షించాలని.. బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని స్థానికులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసులో స్థానిక పోలీస్ అధికారుల నిర్లక్ష్యం కూడా ఉందనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో.. ఉన్నతాధికారులు ఈ కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## -సూపర్ మార్కెట్,కిరాణా జనరల్ స్టోర్ మరియు రైస్ మిల్ కాంటాల మోసాలకు కేంద్రం చెక్

-లీగల్ మెట్రాలజీ నిబంధనలకు సవరణ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.సూపర్ మార్కెట్లో లేదా కిరాణా దుకాణాలు,రైస్ మిల్లులో ఏదైనా వస్తువులు మనం తూకం ద్వారా తీసుకున్నట్లయితే అట్టి కాంటాల లో మోసాలు జరగకుండా. పారదర్శకతను మరింత మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. లీగల్ మెట్రాలజీ ప్రభుత్వ ఆమోదిత పరీక్షా కేంద్రం (జిఎటీసి) పరిధిని. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రభుత్వ ఆమోదిత పరీక్ష కేంద్రం పరిధిని విస్తరించింది దేశవ్యాప్తంగా ఉన్న సూపర్ మార్కెట్లలో, రైస్ మిల్లులలో, బేకరీ సంబంధించిన కిరాణా దుకాణాలలో, తూకం యంత్రాల కచ్చితత్వాన్ని తనిఖీ చేసి. వాటి యొక్క వెరిఫికేషన్ వ్యాలిడిటీ సర్టిఫికెటును. ధ్రువీకరించే బాధ్యతను జిఎటిసిలకు అప్పగించింది. జిఎటిసిల ఫ్రేమ్వర్క్ లోకి. సూపర్ మార్కెట్లో, రైస్ మిల్లులు, మరియు బేకరీ దుకాణాలలో. తూకంలో మోసాలు జరగకుండా. వినియోగదారులకు . తెలంగాణలో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో.మొట్టమొదటిసారిగా విశ్వకర్మ సర్వీసెస్. క్లాస్ 3 ఎక్కిరిసి 150 కిలోల వరకు వెరిఫికేషన్ మరియు



స్టాంపింగ్ ను వారికి అప్పగించింది. అదేవిధంగా జూలై 12 తేదీన పట్టణంలో గొల్లగూడ లోని క్రాంతి నగర్ లో నూతన ఆఫీసును. స్థానిక డివిజన్ కార్పొరేటర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ప్రిన్సిపల్ ఆఫీసర్

## కంజర్ గురుకులం ప్రిన్సిపాల్‌కు షోకాజ్ నోటీసు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 12 : నిర్వహణపరమైన లోపాలు ఉన్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి దృష్టికి రావడంతో మోపాల్ మండలం కంజర్ లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ విజయలలితకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు మండల స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే అధికారుల తనిఖీ సందర్భంగా కంజర్ గురుకుల విద్యాలయం నిర్వహణలో లోపాల గురించి కలెక్టర్ దృష్టికి రావడంతో జోనల్ అధికారిణి యుగంధర లక్ష్మిచే ప్రాథమిక విచారణ జరిపించారు. జోనల్ అధికారిణి సమర్పించిన నివేదికలో నిర్వహణ పరమైన లోపాలు ఉన్నట్లు వెల్లడి కావడంతో గురుకులం ప్రిన్సిపాల్ విజయ లలితకు కలెక్టర్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థల నిర్వహణలో నిర్లక్ష్య వైఖరిని ఉపేక్షించబోమని, అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు.

## నీస్ అండ్ టాయిస్ మండి హోటల్ ఘనంగా ప్రారంభం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు విష్ణురెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 12(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ కాపువాడ నుండి భద్రకాళి టెంపుల్ కి వెళ్లే రోడ్డులో నూతనంగా నిర్వాహకులు వినయ్ నూతనంగా ఏర్పాటుచేసిన నీస్ అండ్ టాయిస్మండి హోటల్ ను ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు విష్ణు రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఆదివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వాహకులు ప్రజలకు ఉచితంగా మండి బిర్యానీని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విష్ణు రెడ్డి మాట్లాడుతూ యువకులు వినయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండి హోటల్ విజయవంతంగా నిర్వహించబడాలని,అధిక లాభాలు ఆర్జించి కస్టమర్లకు మెరుగైన, నాణ్యమైన,రుచికరమైన, శుచికరమైన మండి భోజనం అందించాలని నిర్వాకులకు సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వినయ్ మాట్లాడుతూ నగర ప్రజలకు ఇష్టమైన మండి హోటల్ ప్రారంభించేందుకు వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణురెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సక్లైన్, అమన్, సాయి, షకీల్, ఖాదర్, నిఖిల్, అజయ్, రాకేష్, బన్నీ, మణిరాజ్, పృధ్వి, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.ల

## రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు టియూడబ్ల్యూజే టిజేఎఫ్ (-143) ఘన సన్మానం



ఖమ్మం, జూలై 12 (ప్రతినిధి): లోకల్ గైడ్ :భారత రాష్ట్ర సమితి పార్ల మెంటరీ పార్టీ నేతగా నియమితులైన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను టియూ డబ్ల్యూజే టిజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలోని ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి వుంటా.... రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. ప్రజల గొంతుకగా పనిచేస్తూ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను మీడియా సమర్థవంతంగా నిర్వర్తిస్తోందని కొనియాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా మరింత బాధ్యతతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి యూడబ్ల్యూజే టిజేఎఫ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి నేషనల్ కౌన్సిల్ మెంబర్ సంబశివరావు,జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాసరావు, ప్రశాంత్ రెడ్డి, హరీష్, వనం నాగయ్య, మందుల ఉపందర్,టెంమ్జూ జిల్లా కార్యదర్శి రజనీకాంత్, టౌన్ అధ్యక్షులు జగదీష్ యూనియన్ టౌన్ కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు,ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు రేపాక యాదగిరి,కోటేశ్వరరావు,ఎస్ వి రెడ్డి, యాదగిరి, పులి శ్రీను, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడీ సభ్యులు ఇస్సశీపల్లి వెంకటేశ్వర్లు,నాగ శేఖర్, మురళి, అర్ కే, నాగేశ్వరావు, నల్ల మోతు శ్రీనివాస్, సాయి, సుధాకర్, సాయి పాల్గొన్నారు.

## వర్షాల కోసం రైతుల ఎదురుచూపు కరుణించు వానమ్మ



వర్షాకాలంలోనూ భానుడి భగభగ



చిన్నంబావి, జూలై 12 న్యూస్-:వర్షాకాలం మొదలై రోజులు గడుస్తున్నా చిన్నంబావి మండలంలో భానుడి ప్రతాపం ఏమాత్రం తగ్గడం లేదు. ఆదివారం మధ్యాహ్నం మండిన ఎండలతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారాయి. అత్యవసర పనులు మినహా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి వెనుకాడారు. ఈ కాలంలో మేఘావృత వాతావరణం, చిరుజల్లులు ఉండాల్సి ఉండగా.. అందుకు భిన్నంగా భానుడు భగభగ మండుతున్నాడు. ఎండ తీవ్రతతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చల్లని పానీయాల దుకాణాల వద్ద రద్దీ నెలకొంది.మరోవైపు వర్షాలు లేక ఉక్కపోత పెరగడంతో ప్రజలు అల్లాడుతున్నారు. సాగు పనులు ఆలస్యమవుతుండటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వర్షాకాలంలోనూ ఎండాకాల వాతావరణం కొనసాగుతుండటంపై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## నూతన గృహ ప్రవేశానికి హాజరైన మంత్రి సతీమణి వాకిటి లలిత.



నారాయణపేట జిల్లా (ప్రతినిధి,జూ ) నారాయణపేట జిల్లా, మక్తల్ ని యోజకవర్గం పరిధిలోని కృష్ణ మం డలం, ముడుమాల్ గ్రామంలో లిం గప్ప నూతనగృహ ప్రవేశ ప్రారంభో త్సవ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి వారి సతీమణి వాకి టి



లలితపాల్గొన్నారు.అందులోభా గంగా వాకిటి లలిత కానుకను అం దజేశారు.అనంతరం వాకిటి లలిత ఈ సందర్భంగా మాట్లాడుతూ..... నిలువ నీడలేని నిరుపేద పే దోడికి సొంతంగా ఇల్లు ఉండాలన్న ఆలో చనతో ఈనాడు ఇందిరమ్మ ఇళ్ల ని ర్మాణం చేపడుతున్న ప్రజా ప్రభు త్వం అందుకు కృషి చేస్తున్న తరు ణంలో మన ప్రియతమ నాయకు లు వాకిటి శ్రీహరి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కృష్ణా, మాగనూర్ మండల అధ్యక్షులు వి జయ్7 గౌడ, శివరాం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ గౌడ్, కు న్సీ నాగేందర్, శంకర్ లింగం, నర సింహ రెడ్డి,నాగేశ్వరరావు, యువ జన కాంగ్రెస్ నాయకులు వేణు గౌ డ్, సర్ఫ్రాజ్, వర్కర్ కృష్ణ,మొగిల ప్ప, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంక్ చైర్మన్ మహేందర్ గౌడ్ కు ఉద్యమకారుల చే సన్మానం



రాజపేట జులై: 12 స్రప్రాథమిక సహకార సంఘ చైర్మన్ గా ఎన్నికైన మహేందర్ గౌడ్ కు రాజపేట మండల ఉద్యమకారులు సన్మానం చేశారు. కార్యక్రమంలో రాజపేట ఉద్యమకారుల సంఘం మాజీ అధ్యక్షుడు మారోజు కుమారస్వామి, మాజీ ఉపాధ్యక్షుడు పెంట సత్యనారాయణ, రంగ నరేష్ ఉపసర్పంచ్ కేదారి, చింతల రవీందర్ గుర్రం శ్రావణ్, చింతలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న సేవా సమితి జిల్లా కన్వీనర్‌గా బొమ్మకంటి జంపయ్య గౌడ్.



యాదాద్రి భువనగిరి జిల్లా /జులై 12 రాజపేట మండలం సోమారం గ్రామానికి చెందిన.బొమ్మకంటి జంపయ్య గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సేవా సమితి జిల్లా కన్వీనర్‌గా నియామక పత్రాన్ని అందజేసిన.జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్,ఈ సందర్భంగా జంపెయ్య గౌడ్ ను పలువురు నాయకులు, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు. సర్దార్ సర్వాయి పాపన్న,ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు, సమాజ సేవకు అంకితభావంతో పనిచేస్తానని జంపయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘనగాని మల్లేశం గౌడ్ జై గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఎల్.బత్తిని రాజ్ గౌడ్,బత్తిని రాజు గౌడ్,రాష్ట్ర కార్యదర్శి ఎరుకల యతీశ్వర్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ యాదాద్రి భువనగిరి జిల్లా సుధాగాని రామచంద్రయ్య గౌడ్,జై గౌడ్ మండల అధ్యక్షుడు సురవి రవి గౌడ్,నారపల్లి కార్పొరేటర్ పంబాల యాదయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేపర్ బ్యాగ్ డే సందర్భంగా చిన్నారులతో పేపర్ బ్యాగ్‌ల తయారీ

పిల్లల చేతుల్లోనే పచ్చని భవిష్యత్తు.. క్లబ్ అధ్యక్షురాలు డా.శరణ్య యాదవ్



రామగిరి, జూలై 12 (: పేపర్ బ్యాగ్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో చిన్నారులతో పేపర్ బ్యాగ్‌లను స్వయంగా తయారు చేయించి, అనంతరం వాటిని ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు ప్లాస్టిక్ సంచుల వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించి, వాటికి ప్రత్యామ్నాయంగా పేపర్ బ్యాగ్‌ల వినియోగం ఎంత అవసరమో అవగాహన కల్పించారు. పిల్లలు ఉత్సాహంగా పేపర్ బ్యాగ్‌లను తయారు చేసి, వాటిని స్థానిక దుకాణదారులు, ప్రజలకు పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణపై సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ... పిల్లల చేతుల్లోనే పచ్చని భవిష్యత్తు ఉంది. చిన్నప్పటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందిస్తే భవిష్యత్ తరాలు ప్రకృతిని కాపాడే బాధ్యతను స్వీకరిస్తాయి. ప్లాస్టిక్‌కు బదులుగా పేపర్ బ్యాగ్‌ల వినియోగాన్ని ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి కాటం సత్యం, ఉమ్మడి కమాన్ పూర్ మండలం మాజీ జడ్పీటీసీ, క్లబ్ విజన్ యాక్టివిటీ చైర్మన్ గంట వెంకటరమణ రెడ్డి, ఫ్యామిలీ అండ్ ఉమెన్ యాక్టివిటీ చైర్మన్ మర్రి శరణ్య, క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ చైర్మన్ పట్నం వసుంధర, క్లబ్ సభ్యులు, చిన్నారులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వంగపల్లి భారీ బహిరంగ సభకు తరలివచ్చిన అభిమానులు,కాంగ్రెస్ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట జూలై 12 వంగపల్లి వేదికగా రూ.358 కోట్ల విలువైన హ్యామ్ హెచ్ఎమ్ పథకం బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన -- భారీ ర్యాలీ, ఘన స్వాగతం, విజయవంతమైన బహిరంగ సభ.లియాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా



హాజరయ్యారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కడియం శ్రీహరి యశస్విని రెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వంగపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన పైలాన్ వద్ద సుమారు రూ.358 కోట్ల నిధులతో హ్యామ్ హెచ్ ఏ ఎం పథకం కింద చేపట్టనున్న పలు బీటీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ఆలేరు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మరింత మెరుగుపడి ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు, వ్యాపార వర్గాలకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుందని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమానికి ముందు రాయగిరి నుండి వంగపల్లి గ్రామం వరకు దాదాపు వెయ్యి కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. భారీ సంఖ్యలో వాహనాలు, కార్యకర్తలు పాల్గొనడంతో మొత్తం మార్గం కాంగ్రెస్ పార్టీ జెండాలతో, నినాదాలతో మారుమోగింది. ప్రజలు రహదారుల వెంట నిలబడి నాయకులకు ఘన స్వాగతం పలికారు.ర్యాలీ అనంతరం వంగపల్లి గ్రామానికి చేరుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కి మరియు ఇతర ప్రజాప్రతినిధులకు స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు, పూల వర్షం మధ్య నాయకులను సభా వేదిక వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు.అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రహదారుల అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలపై నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తూ మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, మరిన్ని అభివృద్ధి పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, పార్టీ శ్రేణులు, అధికారులు, మహిళలు, యువకులు, రైతులు, వేలాది మంది ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఫైళ్లలోనే ప్రజల అర్జీలు... న్యాయం ఎప్పుడొస్తుంది?

భూ సమస్యలతో రైతుల ఆవేదన పెండింగ్ దరఖాస్తులపై జిల్లా యంత్రాంగం స్పందించాలని ప్రజల డిమాండ్



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జులై 12 ప్రతిని దుర్గం శరత్ చంద్ర

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో భూ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీసు అధికారి కార్యాలయాలను ఆశ్రయిస్తున్న రైతులు, నిరుపేద కుటుంబాలు తమ వినతులు సకాలంలో పరిష్కారం కావడం లేదంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూ వివాదాలు, వారసత్వ హక్కులు, ప్రభుత్వ భూముల రక్షణ, ఆక్రమణల నివారణ, రెవెన్యూ రికార్డుల సవరణ వంటి అంశాలపై పలుమార్లు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వాటిలో చాలావరకు పెండింగ్‌లోనే ఉన్నాయనే భావన ప్రజల్లో నెలకొన్నట్లు బాధితులు చెబుతున్నారు.ప్రతి వారం ప్రజావాణి, ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాల్లో వినతిపత్రాలు అందజేస్తున్నప్పటికీ, వాటి పురోగతిపై స్పష్టమైన సమాచారం అందడం లేదని రైతులు వాపోతున్నారు. ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి తిరగాల్సి వస్తోందని, విచారణ పేరుతో నెలలు గడుస్తున్నాయని, సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు."మా అర్జీలు ఫైళ్లలోనే ఉండిపోతున్నాయి. కానీ అవినీతి మాత్రం ఫైళ్ల కంటే వేగంగా నడుస్తోందనే భావన ప్రజల్లో ఏర్పడుతోంది" అని కొందరు రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు ప్రజల్లో నెలకొన్న అసంతృప్తిని ప్రతిబింబిస్తున్నాయని, దీనిపై సంబంధిత అధికారులు స్పందించి పారదర్శకంగా వ్యవహరించాలని సామాజిక వర్గాలు కోరుతున్నాయి.భూమే జీవనాధారంగా ఉన్న రైతులకు భూ రికార్డుల సమస్యలు, వారసత్వ నమోదు, సర్వేలు, హద్దుల వివాదాలు పరిష్కారం కాకపోవడం వల్ల వ్యవసాయ పనులు, రుణాల మంజూరు, ప్రభుత్వ పథకాల అమలుపై కూడా ప్రభావం పడుతోందని బాధితులు చెబుతున్నారు. సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు రెండింటినీ కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక వ్యవస్థలు ఉన్నప్పటికీ, వాటి అమలు మరింత సమర్థవంతంగా ఉండాలని ప్రజా సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రతి దరఖాస్తుకు నమోదు సంఖ్య ఇవ్వడం, నిర్దిష్ట గడువులో విచారణ పూర్తి చేయడం, బాధితులకు ఫైళ్ల పురోగతి తెలియజేయడం, పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించడం వంటి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.భూ సమస్యలకు సంబంధించి రెవెన్యూ, పోలీసు, సర్వే శాఖల మధ్య సమన్వయం పెంచి వేగంగా నిర్ణయాలు తీసుకుంటే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత బలపడుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. అధికారులు బాధితులను ప్రత్యక్షంగా కలుసుకుని సమస్యలను పరిశీలించి, చట్టబద్ధంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూ సంబంధిత ఫిర్యాదులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, అర్హులైన బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని రైతు సంఘాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రజల అర్జీలు కార్యాలయాల అల్మారాల్లోనే మిగిలిపోకుండా, వాటికి నిర్ణీత గడువులో పరిష్కారం చూపే విధంగా పారదర్శక పరిపాలనను బలోపేతం చేయాలని కోరుతున్నాయి.ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించడం ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన బాధ్యత అని, ప్రతి వినతిపత్రాన్ని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటేనే ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం మరింత బలపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. జిల్లా పరిపాలన ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి పెండింగ్ దరఖాస్తులపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 52 ఏళ్ల తర్వాత ఒకేచోట కలిసిన మంథని ప్రభుత్వ పాఠశాల 1974 బ్యాచ్ విద్యార్థులు



మంథని, జూలై 12 మంథని ప్రభుత్వ పాఠశాలలో 1974 బ్యాచ్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ముత్తారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 52 ఏళ్ల తర్వాత ఒకేచోట సమావేశమైన పూర్వ విద్యార్థులు చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల రోజుల అనుభవాలు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల సేవలు, సహచరులతో గడిపిన మధుర క్షణాలను ఒకరితో ఒకరు గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు పరస్పరం కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుని ఆత్మీయంగా ముచ్చటించారు. ఇలాంటి సమ్మేళనాలు స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తాయని, ప్రతి ఏడాది ఇదే తరహాలో సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పనకంటి చంద్రశేఖర్ దంపతులు, ధనుంజయ్ దంపతులు, రాధాకిషన్ దంపతులు, ప్రకాశరావు దంపతులు, ఐలి లింగమూర్తి, కొమ్ము నర్సయ్య దంపతులు, శ్రీహరి, తాటిపల్లి రాజన్న దంపతులు, దేవేందర్ దంపతులు, గంగా రాధాకిషన్, అశోక్ వరహాల దంపతులు, సూర్యప్రకాశ్, కటిక శంకర్, మధుసూదన్, బోయిన్ రవీందర్, గట్టు సత్యనారాయణ దంపతులు, అశోక్‌రావు, రాజేందర్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గంలో 28 ప్రీ ప్రైమరీ స్కూళ్లకు ఇన్ స్ట్రక్టర్లు, ఆయాలకు నియామక పత్రాలు



సత్తుపల్లి ఆర్సి/ జులై 12సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల్లో ఏర్పాటు చేసిన 28 ప్రభుత్వ ప్రీ ప్రైమరీ స్కూళ్లకు గాను 28 మంది ఇన్ స్ట్రక్టర్లు, 28 మంది ఆయాలకు నియామక పత్రాలను ఎమ్మెల్యే రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటికి అందరి తరపున ధన్యవాదాలు తెలిపారు.ప్రీ ప్రైమరీ స్కూళ్లలో ఉద్యోగం పొందిన టీచర్లు, ఆయాలకు పలు సూచనలు చేశారు. చిన్నారులతో ప్రేమగా ఉండాలని, ఆటలు పాటలతో పాటు చదువు చెప్పాలని తెలిపారు. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పాఠాలు నేర్పాలని, చిన్నారుల ఆరోగ్య భద్రత, ఆహార విషయంలో స్వయంగా పర్యవేక్షించి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సత్తుపల్లి నియోజకవర్గ గౌరవాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "పట్టా భూమి ఎక్కడైనా వెలికితీస్తాం అధికారులకు పెరుగు బక్కయ్య కుటుంబం హెచ్చరిక

భూ వివాదంపై న్యాయం కోరుతున్న కుటుంబం వినతులపై చర్యలు లేకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని స్పష్టం



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జులై 12కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల మండలంలోని తాటి నగర్ గ్రామానికి చెందిన పెరుగు బక్కయ్య కుటుంబం తమ భూమి సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీసు అధికారి కార్యాలయం సహా పలు ప్రభుత్వ కార్యాలయాలకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు తగిన పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేసింది. కుటుంబ సభ్యులు పెరుగు కమలాబాయి, పెరుగు రామకృష్ణ మాట్లాడుతూ, తమ ఫిర్యాదులపై అధికారులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.తమ పేరుపై ఉన్న పట్టా పాస్‌బుక్‌కు సంబంధించిన భూమి వివరాలపై స్పష్టత ఇవ్వాలని ఎన్నిసార్లు కోరినా సంబంధిత శాఖల నుంచి ఆశించిన స్పందన లభించలేదని వారు పేర్కొన్నారు. తమ భూమికి సంబంధించిన రికార్డులు, సర్వే వివరాలు, హక్కుల అంశాలపై పారదర్శక విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.అలాగే, కాగజ్‌నగర్ ప్రాంతానికి చెందిన ఒక పోలీసు అధికారి తమ సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) దరఖాస్తుకు తప్పుదారి పట్టించే సమాచారం పంపినట్లు వారు ఆరోపించారు. ఈ విషయంపై కూడా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను నిర్ధారించాలని కోరారు. సంబంధిత అధికారుల నుంచి అందిన సమాచారంపై తమకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు."మా పేరుపై ఉన్న పట్టా భూమి ఎక్కడ ఉన్నా, దాని పూర్తి వివరాలు బయటకు రావాలి. ఎవరైనా అక్రమంగా రికార్డులు మార్చి ఉంటే చట్టబద్ధంగా విచారణ జరిపి నిజాలను వెలికితీయాలి" అని పెరుగు బక్కయ్య కుటుంబ సభ్యులు తెలిపారు. చట్టబద్ధమైన పత్రాలు, రికార్డుల ఆధారంగా తమ హక్కులను నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు.తమ వినతులను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనే భావన తమలో కలుగుతోందని, దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా వాటిపై వెంటనే విచారణ చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రజల ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని గుర్తు చేశారు.అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని, లేకపోతే భారత రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధ హక్కులను వినియోగించుకుని సంబంధిత న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి వస్తుందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానమేనని, న్యాయం కోసం చివరి వరకు పోరాడుతామని వారు స్పష్టం చేశారు.సమాచార హక్కు చట్టం ద్వారా కోరిన వివరాలకు సంబంధించి కొన్ని సందర్భాల్లో అధికారులపై అప్పీలు, విచారణలు జరిగిన విషయాన్ని కూడా వారు ప్రస్తావించారు. అయితే ప్రతి అధికారి చట్టబద్ధంగా, పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రజలకు సరైన సమాచారం అందించాలని కోరారు.ఈ అంశంపై సంబంధిత రెవెన్యూ, పోలీసు అధికారులు స్పందించి, కుటుంబం చేసిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ నిర్వహించి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కూడా కోరుతున్నారు. భూ వివాదాల పరిష్కారంలో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన ఉండాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మెట్ పల్లి పట్టణం లో మహిళ దారుణ హత్య



జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం జులై 12జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని శాంతినగర్ కాలనీలో సుజాత (34 )దారుణ హత్యకు ఘటన ఆదివారం కలకలం రేపింది ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు మృతిరాలు పూర్తి వివరాలు ఇతర అంశాలు విచారణ వెల్లడి కానున్నాయి.

# మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాగమయి..

సత్తుపల్లి ఆర్సీ/ జులై 12భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రాగమయి పలు కార్యక్రమాల్లో





పాల్గొన్నారు.మొదటగా సింగరేణి గెస్ట్ హౌస్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామిని ఎమ్మెల్యే రాగమయి మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.అనంతరం కొత్తగూడెం హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హిమాయత్‌నగర్ ప్రజా దీక్ష 17వ రోజుకు చేరింది --- బాధితులకు వెంటనే న్యాయం చేయాలి

**బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**పేదల ఇండ్ల స్థలాలను గుంజుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

చేవెళ్ల నియోజకవర్గం జులై 12 మొయినాబాద్ : మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్‌నగర్‌లో



పరిధిలోని సర్వే నెంబర్ 151లో 60 గజాల ఇళ్ల స్థలం కోసం పేద ప్రజల హక్కులు, గౌరవం, భవిష్యత్తు కోసం కొనసాగుతున్న ప్రజా దీక్ష నేడు 17వ రోజుకు చేరుకుంది. గత 19 ఏళ్లుగా తమకు న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న బాధిత ప్రజలు, ప్రభుత్వాన్ని తమ సమస్యలపై తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దీక్షా శిబిరాన్ని సందర్శించి, బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. ప్రజల న్యాయమైన డిమాండ్లకు తన పూర్తి మద్దతు ఉంటుందని, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు యువజన సంఘాల అధ్యక్షులు కట్టమీద శ్రీను, కుమ్మరి విట్టల్, కరీం, గోపాల్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న, మొయినాబాద్ బిఆర్ఎస్ పార్టీ మండల్ ప్రెసిడెంట్ దారెడ్డి వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ నరసింహ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశముల ఆంజనేయులు, శ్రీహరి యాదవ్, ముదిగొండ మంజుల రవి యాదవ్, పెద్ద మంగళారం మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డి, మొయినాబాద్ మున్సిపాలిటీ 3వ వార్డ్ కౌన్సిలర్ బిల్లపాటి కవిత ఎల్లేష్,14వ వార్డ్ కౌన్సిలర్ కరొళ్ల శ్రీధర్, మాజీ వార్డు సభ్యులు సలీం ఖాన్, డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ యూత్ సభ్యులు, శాంతి యువజన సంఘం సభ్యులు, సేవాలాల్ యూత్ సభ్యులు, మరియు మండల్ నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ప్రజలు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా తమ సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమని, ఇకనైనా ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలను మరింత ఆలస్యం చేయకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని దీక్షా శిబిరం నుంచి మరోసారి విజ్ఞప్తి చేశారు.

# అవినీతి ఆరోపణలతో జిల్లా పరిపాలనపై తీవ్ర విమర్శలు

**భూమి సమస్యల పరిష్కారంలో జాప్యంపై ఆర్టీఐ కార్యకర్తల ఆవేదన -- ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, జూలై 12: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిపాలనపై అవినీతి ఆరోపణలు, భూమి సమస్యల పరిష్కారంలో జాప్యం, ప్రజల వినతుల పట్ల నిర్లక్ష్య ధోరణి వంటి అంశాలపై ఆర్టీఐ కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్టీఐ కార్యకర్తలు కొట్రంగి రమేష్, దుర్గం శరత్ చంద్ర మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి ఆదర్శంగా నిలవాల్సిన పరిపాలన వ్యవస్థపై ప్రజల్లో అనేక సందేహాలు, అసంతృప్తి పెరుగుతున్నాయని ఆరోపించారు.గత ఐదు నుంచి ఆరు సంవత్సరాలుగా భూమి వివాదాలు, వారసత్వ హక్కులు, రెవెన్యూ సమస్యలు, ప్రభుత్వ కార్యాలయాలకు సమర్పించిన వినతులు పరిష్కారం కాకుండా పేరుకుపోతున్నాయని వారు పేర్కొన్నారు. ఒకే సమస్యపై పలుమార్లు కలెక్టర్ కార్యాలయం, జిల్లా ఎస్పీ కార్యాలయం, రెవెన్యూ శాఖతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు దరఖాస్తులు సమర్పించినా, ఆశించిన స్థాయిలో స్పందన లభించడం లేదని ఆరోపించారు.ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాల్సిన బాధ్యత కలిగి ఉన్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోందని వారు తెలిపారు. ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని కోరారు.అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై విచారణ పూర్తయ్యాక చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆర్టీఐ కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. తప్పిదాలు రుజువైతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, నిజాయితీగా పనిచేసే అధికారులను ప్రోత్సహించాలని వారు కోరారు. ప్రజా పరిపాలనపై విశ్వాసం నిలబెట్టాలంటే పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.భూమి సమస్యలతో బాధపడుతున్న రైతులు, పేద కుటుంబాలు సంవత్సరాల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి మారాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల వినతులు పెండింగ్‌లో ఉండటం వల్ల ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సమయానికి పరిష్కారం లభించకపోవడం ప్రజలలో ఆవేదనకు కారణమవుతోందని తెలిపారు.సమాచార హక్కు చట్టం ప్రకారం కోరిన సమాచారం కూడా కొన్నిసార్లు ఆలస్యంగా లేదా అసంపూర్ణంగా అందుతోందని ఆరోపిస్తూ, ప్రభుత్వ శాఖలు పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడం ద్వారా మాత్రమే ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న భూమి సంబంధిత దరఖాస్తులు, ఫిర్యాదులు, ప్రజావినతులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని, అవసరమైతే ఉన్నతస్థాయి కమిటీతో విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమా కాదా అనే అంశాన్ని నిష్పాక్షికంగా పరిశీలించి, వాస్తవాలు ప్రజలకు వెల్లడించాలని సూచించారు.అదే సమయంలో నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న అధికారుల ప్రతిష్ఠకు భంగం కలగకుండా, ప్రతి ఆరోపణను చట్టపరమైన ప్రక్రియలోనే పరిశీలించడం అవసరమని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆరోపణలు రుజువైతే కఠిన చర్యలు తీసుకోవడం, నిరాధారమైతే సంబంధిత అధికారులకు న్యాయం చేయడం ప్రజాస్వామ్య పరిపాలనలో కీలకమని వారు పేర్కొంటున్నారు.ఈ ఆరోపణలపై సంబంధిత జిల్లా అధికారులు స్పందిస్తారా? భూమి సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందా? అనే అంశాలపై ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంబంధిత శాఖలు పారదర్శకంగా స్పందించి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# జిల్లా కేంద్రంలోని లక్ష్మీ బకేటు హా ల్లో జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీ య సమావేశం.



నారాయణపేట జిల్లా ప్రతినిధి,జూ లై12 నారాయణపేట పట్టణంలో జనసే న కార్యకర్తల భారీ బైక్ ర్యాలీ నిర్వ హించారు.అనంతరం కార్యకర్తలస మావేశంలో జిల్లానాయకులుసమా వేశంలో కార్యకర్తల తో పాటు ప్రక్క నే ఉన్న కర్ణాటక నుండి 50 మంది పవన్ కళ్యాణ్ అభిమానులు జన సేన పార్టీలో చేరడానికి వచ్చిన సం దర్భము లో దాదా 200 వందల మంది రాష్ట్ర నాయకులు ముమ్మా రెడ్డి ప్రేమసాగర్ చేతుల మీదు గా జనసేన కండువా కప్పుకుని పార్టీ లోకి చేరారు.కార్యక్రమంలో ఉమ్మ డి జిల్లా నాయకులు రాష్ట్ర జనసే న నాయకులు నారాయణపేట ఇం చార్జ్ డాక్టర్ మణికంఠ నారాయణ పేట నాయకులు నర్సింహా, మద్దూ ర్ నాయకులు అశోక్ కోడంగల్ నా యకులు హన్మంతు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి





మేడమల్లి బాలాజీ గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి జూలై 12 ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ దర్శనానికి విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి మేడమల్లి బాలాజీ కుటుంబ సభ్యులు వారికి ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం అనంతరం వేద మండపంలో వేద ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలు అందజేశారు

# మడకశిర బ్రాంచ్ కెనాల్ అభివృద్ధికి శ్రీకారం..

**రూ.790.38 కోట్లతో 71 కి.మీ. వెడల్పు, లైనింగ్ పనులకు భూమిపూజ**



కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 12హిందూపురం ప్రజలకు తాగునీరు, రైతులకు శాశ్వత సాగునీటి భరోసా కల్పించాలన్న కూటమి ప్రభుత్వ సంకల్పానికి మరో అడుగురాష్ట్రంలో సాగునీటి



రంగానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయానికి శ్రీకారం చుట్టింది. హిందూపురం నియోజకవర్గ ప్రజలకు తాగునీరు, రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన మడకశిర బ్రాంచ్ కెనాల్ వెడల్పు, లైనింగ్ పనులకు నేడు హిందూపురం నియోజకవర్గంలోని రాచనపల్లి వద్ద ఘనంగా భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథి, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు, టీటీడీ బోర్డు సభ్యుడు, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొని భూమిపూజ చేసి పనులను లాంఛనంగా ప్రారంభించారు.రూ.790.38 కోట్ల వ్యయంతో 71 కిలోమీటర్ల మేర చేపడుతున్న ఈ కెనాల్ వెడల్పు, లైనింగ్ పనులు పూర్తయిన తర్వాత హిందూపురం ప్రాంతానికి తాగునీటి సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు వేలాది ఎకరాలకు సాగునీరు అందనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రైతులకు స్థిరమైన నీటి వనరులు అందుబాటులోకి వచ్చి వ్యవసాయ రంగం మరింత బలోపేతం కానుంది.రాష్ట్ర అభివృద్ధి, రైతు సంక్షేమం, నీటి వనరుల సమర్థ వినియోగమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వరుసగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతోందని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రతిభకు అండగా ఔరా ఇగ్నైట్స్.. బ్యాంకు ఉద్యోగ శిక్షణకు ఆర్థిక చేయూత

వ్యవస్థాపకుడు లోకేష్ సేవాభావానికి ప్రశంసలు







కళ్యాణదుర్గం పతినిధి బి గోవిందు జూన్ 12ఆర్థిక ఇబ్బందులు ప్రతిభకు అడ్డుకాకూడదనే లక్ష్యంతో ఔరా ఇగ్నైట్స్ సేవా సంస్థ మరోసారి సేవా స్ఫూర్తిని చాటుకుంది. కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన వాణిజ్య విద్యలో పట్టభద్రురాలైన ఓ విద్యార్థిని బ్యాంకు ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో శిక్షణ పొందాలని సంకల్పించింది. అయితే తండ్రి అనారోగ్యంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనడంతో శిక్షణకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.ఈ విషయం తెలుసుకున్న ఔరా ఇగ్నైట్స్ సేవా సంస్థ వ్యవస్థాపకుడు లోకేష్ స్పందించి విద్యార్థినికి హైదరాబాద్‌లో బ్యాంకు ఉద్యోగ శిక్షణ పొందేందుకు రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతేకాకుండా మరో సేవా సంస్థ సహకారంతో శిక్షణ పూర్తయ్యే వరకు వసతి ఖర్చుల నిమిత్తం ప్రతి నెల రూ.6 వేల చొప్పున అందించేందుకు ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపకుడు లోకేష్ మాట్లాడుతూ, ఆర్థిక పరిస్థితులు ప్రతిభావంతుల భవిష్యత్తుకు అడ్డంకిగా మారకూడదనే సంకల్పంతో అవసరమైన వారికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. కష్టపడి చదివి బ్యాంకు ఉద్యోగం సాధించి కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థినికి ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఔరా ఇగ్నైట్స్ సేవా సంస్థ సభ్యులు, ఇతర సేవా సంస్థల ప్రతినిధులు ట్రస్ట్ గౌరవాధ్యక్షులు గంగిరెడ్డి, వైస్ చైర్మన్ రాజేష్, ప్రధాన కార్యదర్శి శరన్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ చెల్లా శ్రీకాంత్ నాయుడు, అదనపు కార్యదర్శి సాయిరాం, ట్రెజరర్ రాఘవేంద్ర గుప్తా, మరియు మల్లికార్జున ,బాలాజీ, రమేష్ శ్రీకాంత్ చౌదరి ,శ్రీ హర్ష, కుమార్ రెడ్డి పాల్గొని విద్యార్థినిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.'

# బడేటి బుజ్జికి ఘన నివాళి ప్రజాసేవ మా కుటుంబానికి భగవంతుడిచ్చిన వరం

సోదరుడు బుజ్జి బాటలోనే నా ప్రయాణం



ఏలూరు జిల్లా ,ఏలూరు ,జులై 12 చంటి (ఏలూరు ఎమ్మెల్యే)స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపుక్యాడర్‌కు చంటి భరోసామాజీ ఎమ్మెల్యే దివంగత బడేటి కోటరామారావు (బుజ్జి) 62వ జయంతి సందర్భంగా



ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఘనంగా నివాళు లర్పించారు. బడేటి బుజ్జి, ఎన్టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే బడేటి చంటి, బడేటి వెంకట్రామయ్యతో పాటు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజాసేవలో బడేటి కుటుంబం ఎప్పుడూ ముందుంటుందని, తన సోదరుడు బడేటి బుజ్జి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు అండగా నిలుస్తానని అన్నారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని, నగరంలోని 62 డివిజన్లలో కూటమి విజయానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ మీడియా కో-ఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, కో-ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, ఏలూరు నగర టీడీపీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హట్టి గొల్లలు అన్ని రంగాల్లో రాణించాలి....



కళ్యాణదుర్గంప్రతినిధి బి గోవిందు జులై 12హట్టి గొల్లలు ఐక్యతతో అన్ని రంగాలలో రాణిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని వక్తలు, హట్టి గొల్ల ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ కృష్ణ మందిరంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ హట్టి గొల్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హట్టి గొల్ల విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు, మరియు డి.ఎస్.సి - 2025 ఉద్యోగ సాధకులకు అభినందన సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోరంపల్లి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ +.తిప్పేస్వామి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వై.నరసింహప్ప, కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ చిక్క బొమ్మప్ప, హట్టి గొల్లల జీవన విధానం పై. పి.హెచ్.డి చేసిన డాక్టర్.యశోధర్, మేనేజర్ రఘువీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తిప్పేస్వామి మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమని, టెక్నికల్ కోర్స్ చదివి ఇంజినీరింగ్ లో రాణించాలన్నారు. కృషి, పట్టుదలతో చక్కగా చదువుకుని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే హట్టి గొల్లలు అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారం అందిస్తామని తెలిపారు.వై.నరసింహప్ప మాట్లాడుతూ హట్టి గొల్లల మాతృ బాషా కన్నడలో ప్రసంగశీ ప్రారంభించారు. హట్టి గొల్లల ప్రస్థానం, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, ఇతిహాసం గురించి ఎంతో చక్కగా వివరించారు. చదువులో చక్కగా రాణిస్తే సమాజంలో ప్రతిష్టలు ఉంటాయన్నారు. విద్య, రాజకీయ, సామాజిక అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. పేద పిల్లల విద్యా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటును అందించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుకు నాంది పలికిన హట్టి గొల్లల ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకులను అయన అభినందించారు. జూనియర్ కళాశాల లెక్చలర్ చిక్క బొమ్మప్ప మాట్లాడుతూ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి దృఢ సంకల్పంతో చక్కగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు.హట్టి గొల్ల ఉద్యోగ సంక్షేమ సంఘం బలోపేతానికి అందరి సహాయ సహకారాలతో ముందుకు కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు, అలాగే 2025 - డి.ఎస్.సి లో ఉద్యోగం సాధించిన ఉపాధ్యాయ ఉద్యోగులను అభినందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గం హట్టి గొల్ల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిత్తప్ప, ప్రధాన కార్యదర్శి గోవిందప్ప, అధ్యక్షులు గొల్లపల్లి చిత్తయ్య, బ్యాంకు మేనేజర్ రఘువీర్, ఉద్యోగ సంఘం నాయకులు రవి, యాదవమూర్తి, ఎర్రంపల్లి చిత్తయ్య, హనుమంతరాయుడు, నరసింహులు, తమ్మన్న, మంజునాథ, శ్రీరామ్,తిప్పేస్వామి, ఈరన్న, ఎర్రకొండాపురం చిత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ఆరోగ్య ఆయిల్ యూనిట్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



మొగల్తూరు జూలై 11 12 ప్రతినిధి మండల కేంద్రమైన మొగల్తూరులో నూతనంగా ఏర్పాటు చేసిన సూర్య ఆరోగ్య ఆయిల్ యూనిట్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్



చదలవాడ నాగరాణి పరిశీలించారు హైడ్రాలిక్ మిషన్ నుండి ఆయిల్ సేకరించి విధానాన్ని ఆమె యూనిట్ నిర్వహకులు గొల్ల డేవిడ్ ప్రభాకర్ ను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత జీవన్ శైలిలో ఆయిల్ ఫుడ్ తినాలంటే ప్రజలు భయపడుతున్నారు అటువంటి పరిస్థితులు వినియోగదారుల సమక్షంలో స్వచ్ఛమైన ఆయిల్ తీసి ఇచ్చే కేంద్రం గ్రామీణ ప్రాంతమైన మొగల్తూరులో ఏర్పాటు అవ్వడం అభినందన అభినందనీయం అన్నారు వినియోగదారులకు మంచి సేవలు అందించాలని ఈ సందర్భంగా నిర్వాహకులు స్టూడియో డేవిడ్ కు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు తొలుత ఈ కార్యక్రమంలో గొల్ల రాణి ఎస్తేరు డేవిడ్ ప్రభాకర్ కలెక్టరుకు ఘన స్వాగతం పలికారు

# లింగపాలెం మండలం కే .గోకవరం విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు పాల్గొనడం జరిగింది .



ఏలూరు జిల్లా ,లింగపాలెం ,జులై 12 ()లింగపాలెం మండలం కె. గోకవరం గ్రామంలో స్వర్గీయ డా. నరేంద్ర మందలపు (ఎం డి ఎస్ ) విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ .ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ బడేటి రాధాకృష్ణయ్య , దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ , ఏలూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ విక్రమ్ కిషోర్



తో కలిసి స్వర్గీయ డా. నరేంద్ర మందలపు (ఎం డి ఎస్ ) విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ, డా. నరేంద్ర వైద్యుడిగా అందించిన సేవలు చిరస్మరణీయమని, ప్రజల ఆరోగ్యానికి ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. వైద్యుడిగా మాత్రమే కాకుండా తెలుగుదేశం పార్టీ నాయకుడిగా కూడా కె. గోకవరం గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు.ఆయన అకాల మరణం ఎంతో బాధాకరమని, వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గోకవరం గ్రామ ప్రజలతో పాటు నియోజకవర్గం నలుమూలల నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని స్వర్గీయ డా. నరేంద్ర కి ఘనంగా నివాళులర్పించారు.

## రన్నింగ్ ట్రాక్ తీసుకొస్తా

## బడేటి చంటి (ఎమ్మెల్యే)రైఫిల్ చేతపట్టిన రాధాకృష్ణ

## ఇంటర్-డిస్ట్రిక్ట్ లేజర్ రన్ ఛాంపియన్‌షిప్‌కు శ్రీకారం



ఏలూరు జిల్లా ,ఏలూరు ,జులై 12 క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు క్రమశిక్షణ, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియంలో శనివారం నిర్వహించిన 10వ ఏపీ ఇంటర్-డిస్ట్రిక్ట్ మోడరన్ పెంటాథ్లాన్ లేజర్ రన్ ఛాంపియన్‌షిప్--2026ను శాప్



డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ మాట్లాడుతూ : ఏఎస్ఆర్ స్టేడియంలో రన్నింగ్ ట్రాక్ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిని దాటి ఒలింపిక్స్‌లోనూ ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తోందని, ఈ నెల 15 నుంచి జరిగే అమరావతి ఛాంపియన్‌షిప్‌లో అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీవో ఎస్.ఎ. అజీజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరపల్లి ప్రసాద్, ఏపీ మోడరన్ పెంటాథ్లాన్ సంఘం ప్రతినిధులు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## : ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్, మాపింగ్ 12వ తేదీలోగా నూరుశాతం పూర్తి చేయాలి



ఏలూరు జిల్లా ,ఏలూరు ,జులై 12ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్ )పై అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష ఏలూరు: జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారంల డిజిటైజేషన్, మాపింగ్ 12వ తేదీలోగా నూరుశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి శనివారం సాయంత్రం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) -2026 కార్యక్రమం ప్రగతిపై ఈఆర్ఓ లు, ఏ ఈఆర్ఓ లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్హత ఉన్న ఏ ఒక్కరికీ ఓటు రద్దు కాకుండా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) -2026 కార్యక్రమాన్ని నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలన్నారు. పోలింగ్ బూత్ స్థాయి అధికారులు, పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సార్ ) -2026 కార్యక్రమాన్ని నిర్దేశించిన సమయంలోగా పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 92.95 శాతం మేర 15 లక్షల 28 వేల 226 ఎన్యూమరేషన్ ఫారంలు డిజిటైజేషన్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో డెత్, షిఫ్టింగ్, శాశ్వత వలసదారుల దరఖాస్తులపై ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ప్రతీ బి ఎల్ ఓ దగ్గర వారి పరిధిలోని ఓటర్ల జాబితా సిద్ధంగా ఉండాలని, జాబితాలో ఎన్యూమరేషన్ ఫారంల డిజిటైజేషన్, మాపింగ్ వివరాలు నమోదు చేసి ఉండాలన్నారు. అన్ని నియోజకవర్గాలలో బి ఎల్ ఓ స్థాయిలో తయారుచేసిన ఏ ఎస్ డి . రిజిస్టర్ను సంబంధిత బిఎల్ఓ., తహాసీల్దార్, ఎంపిడిఓ లు సంతకం చేసి సిద్ధంగా ఉంచాలని తాను పరిశీలిస్తారన్నారు. ఎన్యూమరేషన్ ఫారంల డిజిటైజేషన్, మాపింగ్ లలో వెనుకబడిన ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లు ఆదివారం సాయంత్రం నాటికి పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, జిల్లా పరిషత్ సీఈఓ జగదాంబ, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, స్వర్ణ గ్రామ/వార్డ్ సచివాలయాలు ప్రత్యేక అధికారి నాయుడు, ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లు, తహాసీల్దార్లు, ఎంపిడిఓలు, బిఎల్ఓ లు, ప్రభృతులు పాల్గొన్నారు.

## బాల్యం బందీ...

## కుటుంబ విభేదాల మధ్య ఇద్దరు చిన్నారులు



ఏలూరు జిల్లా ,జంగారెడ్డిగూడెం ,జులై 12 కన్నతల్లి ఒడిలో ఉండాల్సిన పిల్లలు... కష్టాల మధ్య కన్నీళ్లు పెడుతున్నారా..?పుస్తకం పట్టాల్సిన చేతులు... ఇంటి పనులతో అలసిపోతున్నాయా..?బడికి వెళ్లి భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన చిన్నారులు... కుటుంబ కలహాలకు బలవుతున్నారా. జంగారెడ్డిగూడెంలో వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది. భార్యాభర్తల మధ్య విభేదాల కారణంగా విడిపోయిన భార్య భర్త సంతానం నేపథ్యంలో ఇద్దరు చిన్నారులు చదువుకు దూరమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాలుడికి 10 సం"వయస్సు.. ఆ బాలుడితో ఇంటి పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు ఉండగా, చిన్నారి 8 సం" వయస్సు..సొంత మావయ్య శారీరకంగా ఒంటి మీద వాతలు పెడుతూ, తినే అన్నంలో ఉమ్మలు వేస్తూ. సునకానందం పొందుతూ చిత్ర హింసలకు గురి చేస్తున్న ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇన్ని చేస్తున్నప్పటికీ తల్లి ఏమి పట్టనట్లు వ్యవహరించడంలో పను అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి... చట్ట ప్రకారం తల్లిదండ్రులు విడిపోయినప్పుడు పిల్లల బాధ్యత తల్లి సంరక్షణలో ఉండగా ఇది అంత చోద్యం చూస్తున్న తల్లి అనే పదానికి అర్థం మాయమవుతున్నట్టుగా కనపడుతుంది...అయితే ఈ ఆరోపణలు అధికారికంగా ఇంకా నిర్ధారణ చేయవలసిన బాధ్యత అధికారుల ది..తల్లిదండ్రుల మధ్య సమస్యలు ఏవైనా కావొచ్చు... కానీ వాటి భారాన్ని పిల్లల భుజాలపై మోపకూడదని బాలల హక్కుల కోసం పనిచేసే నిపుణులు చెబుతున్నారు. ప్రతి చిన్నారికి చదువు, భద్రత, ప్రేమతో కూడిన బాల్యం రాజ్యాంగం కల్పించిన హక్కులు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, వాస్తవాలను విచారించి, అవసరమైతే బాలల సంరక్షణ వ్యవస్థ ద్వారా చిన్నారులకు రక్షణ, విద్య, మెరుగైన భవిష్యత్తు కల్పించాలని పిల్లల తండ్రి, నానమ్మ, స్థానికులు, కోరుతున్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద మహిళా సేవా సంస్థల్లో ఇన్నర్ వీల్ క్లబ్ ఒకటి

ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ 302, 35వ అసెంబ్లీ క్లింకార ప్రారంభం

ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ గా అరేటి రాణి రత్నకుమారి ప్రమాణ స్వీకారం

వివిధ సంస్థలకు అంబులెన్స్ కు రూ లక్ష 30 వేలు సహకారం



భీమవరం జులై 12 ప్రపంచ వ్యాప్తంగా మహిళల సారథ్యంలో నడుస్తున్న అతిపెద్ద స్వచ్ఛంద సేవా సంస్థలలో ఒకటి ఇన్నర్ వీల్ క్లబ్ అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఆనంద పంక్షన్ హాల్లో భీమవరం ఇన్నర్ వీల్ క్లబ్, భీమవరం బ్లోసమ్స్ అధ్వర్యంలో ఆదివారం ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ 302, 35వ అసెంబ్లీ క్లింకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ గా అరేటి రాణి రత్నకుమారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఇన్నర్ వీల్ క్లబ్ విద్య, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, ఆరోగ్య శిబిరాలు, అత్యవసర సహాయం వంటి ఎన్నో అద్భుతమైన సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సరిత లునాని మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద మహిళా సేవా సంస్థల్లో ఇన్నర్ వీల్ క్లబ్ ఒకటి అని, 100కు పైగా దేశాల్లో దాదాపు లక్ష మందికి పైగా సభ్యులతో మహిళా సాధికారత అని అన్నారు. డిస్ట్రిక్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అరేటి రాణి మాట్లాడుతూ ఇచ్చిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించి క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ బాలికల హాస్టల్ కు రూ 50 వేలు బి కనకదుర్గ సహకారంతోను, అదే విధంగా సెయింట్ మేరీస్ ప్లేలేటివ్ కు రూ 30 వేలు,ఏలూరు అంబులెన్స్ కు రూ 25 వేలు, ఫ్లస్ ఆర్గనైజింగ్ రూ 25 వేలు సహకరాన్ని అందించామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజిబాబు సతీమణి సత్యవాణి, భీమవరం ఇన్నర్ వీల్ క్లబ్ చైర్మన్ గంధం శ్రీదేవి, క్లబ్ అడ్వైజర్ బి కనకదుర్గ, కో చైర్మన్ పి ప్రమీల, సెక్రటరీ సిహెచ్ అమ్మాజీ, జాయింట్ సెక్రెటరీ బి ప్రత్యూష, ట్రెజరర్ ఐ రమ్య తదితరులు పాల్గొన్నారు.

# "సీఎం చంద్రబాబు గారి ముందుచూపు వల్లే కృష్ణా డెల్టాకు సాగునీటి జీవనాడి"



ఏలూరు జిల్లా,పెదవేగి ,జులై 12 "పట్టిసీమ గోదావరి జలాలకు ఘనంగా జలహారతి ఇచ్చిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్..- పెదవేగి మండలం జానంపేట లోని పోలవరం రైట్ మెన్ కెనాల్ అక్విడెక్ట్ దగ్గర గోదావరమ్మకు పసుపు, కుంకుమలతో ఎమ్మెల్యే చింతమనేని ఆత్మీయ పూజలు..- ఎల్ నినో విపత్కర పరిస్థితుల్లో పట్టిసీమ లేకపోతే గ్రామాలు ఖాళీ చేయాల్సి వచ్చేది..- సీఎం చంద్రబాబు ఆశీస్సులతో, నా ఈ పదవీ కాలంలోనే పెదవేగి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తి చేసి భూమి, ఆకాశం ఉన్నంతవరకు రైతులకు నీటి ఇబ్బంది లేకుండా చేస్తా..: దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ వెల్లడి- లిగత పాలకులవన్నీ బూటకపు మాటలే.. సిద్ధం సభల వాక్కులు ,క్యాట్ వాక్‌లు ఏమైపోయాయని చింతమనేని ప్రభాకర్ నీలది త రైతాంగం సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలు కృష్ణా డెల్టాకు విడుదలైన సందర్భంగా.. పెదవేగి మండలం జానంపేట వద్ద ఉన్న పోలవరం రైట్ మెన్ కెనాల్ అక్విడెక్ట్ వద్ద ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కూటమి ముఖ్య నాయకులతో కలిసి గోదావరి తల్లికి పసుపు, కుంకుమలు సమర్పించి, కర్పూర నీరాజనాలతో ఘనంగా జలహారతి ఇచ్చారు. పంటలు సమృద్ధిగా పండి, రైతాంగం సుభిక్షంగా ఉండేలా దీవించాలని గోదావరి అమ్మను వేడుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం, ప్రపంచాన్ని వణికిస్తున్న ఎల్ నినో తీవ్ర ప్రభావం వల్ల నేడు దిగువ ప్రాంత రైతాంగం నారు పోస్తే బ్రతికించుకోవడానికి కూడా దేవుడు కరుణించనటువంటి విపత్కర పరిస్థితుల్లో ఉన్నామన్నారు. ఇలాంటి తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సైతం ఈనాడు కృష్ణా డెల్టా బ్రతుకుతుందంటే దానికి కారణం ఆనాడు 2014లో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న చారిత్రాత్మక పట్టిసీమ నిర్ణయం మరియు ఆయన ముందుచూపేనని కొనియాడారు. ఈ పదేళ్లుగా పట్టిసీమ ద్వారానే ఈ ప్రాంతం పండుతోందని, ఆ మహత్కార్యాన్ని రైతాంగమంతా బలంగా నమ్ముతోందని చెప్పారు.

### పట్టిసీమ లేకపోతే ఊళ్లు ఖాళీ అయ్యేవి

కృష్ణా డెల్టాకు చివరి ఆయకట్టు అయిన ఏలూరు రూరల్ మండలంలో కనీసం తాగడానికి కూడా సరైన నీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ ఈరోజు పట్టిసీమ ప్రాజెక్ట్ గనుక లేకపోయి ఉంటే, ఈ ప్రాంత ప్రజలు ఊళ్లు ఖాళీ చేసి వలస వెళ్లడం తప్ప మరో మార్గం లేకపోయేదన్నారు. ప్రస్తుత ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొని, రైతులకు, కౌలు రైతులకు సాగునీరు అందించి ధైర్యాన్ని కల్పించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నిరంతరం చర్చిస్తూ సమీక్షిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సోమవారం మధ్యాహ్నం పోలవరం వస్తున్నారని, పెదవేగి మండలంలో సరైన వర్షపాతం లేక ఆయిల్ పామ్, కొబ్బరి తోటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని, ఈ విపత్కర అంశాన్ని నేరుగా సీఎం దృష్టికి తీసుకువెళతామని స్పష్టం చేశారు.



### బూటకపు మాటల పాలకులకు గట్టి కౌంటర్:

గత గొడ్డలి పార్టీ పాలకుల బూటకపు తీరును ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తీవ్రస్థాయిలో నిలదీశారు. కొందరు బూటకపు మాటలతో తామేదో పేపర్లపై శాంక్షన్లు తెచ్చామని గొప్పలు చెప్పుకున్నారని, కానీ కనీసం ఒక ఇటుక రాయి వేయడం గానీ, పునాదులు తవ్వడం గానీ ఎక్కడైనా చేశారా అని నిలదీశారు. "నేను 2014-19 మధ్య కాలంలో తెచ్చిన మంజూరులనే తాము మళ్లీ తెచ్చామని అబద్ధాలు చెప్పారు. 'సిద్ధం' సభల్లో ఇక్కడే శంకుస్థాపనలు చేశామని ప్రగల్భాలు పలికారు. మరి ఈరోజు వాళ్ల బూటకపు వాక్కులు ఏమైపోయాయి? వాళ్ల క్యాట్ వాక్‌లు ఏమైపోయాయి?" అంటూ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎద్దేవా చేశారు.

### పెదవేగి లిఫ్ట్ ప్రాజెక్ట్‌తో శాశ్వత పరిష్కారం:

తన ప్రస్తుత 2024-29 ఎమ్మెల్యే పీరియడ్‌లోనే గౌరవ ముఖ్యమంత్రి ఆశీస్సులతో పెదవేగి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను పూర్తి చేసి తీరుతామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సగర్వంగా ప్రకటించారు. ఈ భూమి ఆకాశం ఉన్నంతవరకు పెదవేగి ప్రాంతానికి నీటి ఇబ్బంది లేకుండా, రైతాంగం వెనక్కి తిరిగి చూసుకునే పని లేకుండా నీటితో సస్యశ్యామలం చేయడమే తన ధ్యేయమన్నారు. ప్రస్తుతం పెదవేగి, కూచింపూడి, న్యాయంపల్లి, రాట్నాలకుంట, రాయన్నపాలెం గ్రామాలు సగం నీరు ఉండి, సగం నీరు లేక ఇబ్బందులు పడుతున్నాయని, ఆయా గ్రామాల ప్రజల జీవితాల్లో నీటి లభ్యత ద్వారా వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ ఆశయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ జలహారతి కార్యక్రమంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గారపాటి రామ సీత, బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు బొప్పన సుధా, జల వనరుల శాఖ అధికారులు, మండల పార్టీల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు సహా పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చవటపాడు 'వాల్మీకి వీధి' వాసులకు తీరనున్న తాగునీటి కష్టాలు!

'జల్ జీవన్ మిషన్' కింద బోరు మంజూరు

ఉత్సాహంగా పనుల ప్రారంభం.. ప్రభుత్వానికి స్థానికుల కృతజ్ఞతలు



అల్లూరి జిల్లా చింతపల్లి. , జూలై 12 :ఏళ్లుగా ఆ గ్రామస్థులు పడుతున్న నీటి కష్టాలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గుక్కెడు నీటి కోసం కిలోమీటర్ల మేర నడిచి, బురద దారుల్లో ఇబ్బందులు పడిన వాల్మీకి వీధి వాసుల దాహార్తి తీరనుంది. కూటమి ప్రభుత్వం, ఐటీడీఏ అధికారుల చొరవతో జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటి బోరు మంజూరు కావడంతో ఆదివారం పనులకు స్థానికులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా శంకుస్థాపన చేశారు. చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ పరిధిలోని చవటపాడు వాల్మీకి వీధిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేది. గుక్కెడు నీటి కోసం మహిళలు కిలోమీటర్ల మేర నడిచి వాగుల వద్దకు వెళ్లాల్సి వచ్చేది. బురదమయమైన దారుల్లో బిందెలు మోస్తూ పడుతూ లేస్తూ నానా అవస్థలు పడేవారు. రోజంతా నీటి కోసమే సమయం కేటాయించడంతో పనులకు వెళ్లలేక ఆర్థికంగానూ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్య పరిష్కారం కోసం సచివాలయం, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగి అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నో వినతిపత్రాలు అందజేశారు. గ్రామస్థుల అభ్యర్థనలపై స్పందించిన కూటమి ప్రభుత్వం, ఐటీడీఏ, ఆర్డబ్ల్యూఎస్ అధికారుల చొరవతో 'జల్ జీవన్ మిషన్' నిధులతో వాల్మీకి వీధికి తాగునీటి బోరు మంజూరైంది. దీంతో ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులతో కలిసి గ్రామస్థులు బోరు పనులకు భూమిపూజ చేసి, పనులను లాంఛనంగా ప్రారంభించారు. బోరు మంజూరుపై వాల్మీకి వీధి మహిళలు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. తమ కష్టాలను గుర్తించి నీటి సదుపాయం కల్పించిన కూటమి ప్రభుత్వానికి, ఐటీడీఏ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులకు, సిబ్బందికి, సహకరించిన ప్రజాప్రతినిధులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో వైసీపీ, కూటమి నేతలు సింహాచలం, మోహన్ శెట్టి, సింగరపు రాంబాబు, బూర్జ కేశవరావు, సమిరెడ్డి దాసుబాబు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## : మందుబాబులకు భారీ వాత!

## 11 మందికి రూ.10 వేల చొప్పున జరిమానా

?బహిరంగంగా మద్యం తాగిన మరో 30 మందికి ఫైన్



అల్లూరి జిల్లా ?చింతపల్లి లై 12 :మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై న్యాయస్థానం కొరడా ఝళిపించింది. శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో నిబంధనలు ఉల్లంఘించిన మందుబాబులకు భారీ జరిమానాలు విధించారు. ఈ మేరకు చింతపల్లి ఎస్సై జి. వీరబాబు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ?ఇటీవల పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతూ 11 మంది పట్టుబడ్డారు. వీరందరినీ శనివారం లోక్ అదాలత్‌లో జ్యుడిషియల్ ఫస్టు క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. నేరం రుజువు కావడంతో మేజిస్ట్రేట్ ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున భారీ జరిమానా విధించారు. అలాగే, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ పట్టుబడిన మరో 30 మందికి కూడా లోక్ అదాలత్‌లో జరిమానా విధించినట్లు ఎస్సై వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై వీరబాబు మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడపడం తమతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఇకముందు కూడా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## మడుగుపల్లి అటవీ ప్రాంతంలో కోడిపందాల స్థావరంపై పోలీసుల మెరుపు దాడి : 50 వాహనాలు సీజ్



పుట్లూరు,జూ మండల పరిధిలోని మడుగుపల్లి గ్రామ సమీప అటవీ ప్రాంతంలో జోరుగా సాగుతున్న కోడిపందాల స్థావరంపై పుట్లూరు పోలీసులు ఆదివారం వ్యూహాత్మకంగా మెరుపు దాడి నిర్వహించారు.నమ్మదగిన సమాచారంతో సీఐ సత్యబాబు,ఎస్ఐ సురేంద్రబాబు తమ సిబ్బందితో కలిసి పందాల స్థావరాన్ని చుట్టుముట్టారు.పోలీసుల రాకను గమనించిన నిర్వాహకులు,పందెం రాయుళ్లు అక్కడికక్కడే వాహనాలను వదిలేసి అడవిలోకి తలోదిక్కుకూ పరుగులు తీశారు.ఈ దాడిలో పందెం రాయుళ్లకు చెందిన దాదాపు 50 ద్విచక్ర,నాలుగు చక్రాల వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఘటనా స్థలం నుండి ప్రాథమికంగా 39 బైకులను, ఇతర వాహనాలను కలిపి మొత్తం 50 వాహనాలను సీజ్ చేసి,వాటిని 10 ట్రాక్టర్లలో పుట్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సీఐ సత్యబాబు వివరించారు.పరారైన నిర్వాహకులు,పందెం రాయుళ్ల కోసం గాలింపు చర్యలు చేపట్టామని,గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.



## ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లకై 14న మహా ధర్నా

విజయవంతం చేయాలని నాయకుల విజ్ఞప్తి



అల్లూరి జిల్లా చింతపల్లిజూలై 12 : ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 14న పాడేరు కలెక్టరేట్ వద్ద ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో చేపట్టనున్న పికెటింగ్, నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఫ్యాప్టో చింతపల్లి డివిజన్ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన నిరసన కార్యక్రమ సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ.. 12వ పీఆర్సీని తక్షణమే ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు ప్రధానంగా డిమాండ్ చేశారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు నిర్వహించే ప్రత్యేక టెట్‌లో అందరికీ ఒకే విధమైన ఉత్తీర్ణత మార్కులు ఉండేలా చూడాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు, బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. అలాగే, కారుణ్య నియామకాలను వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద పూర్తి చేయాలని, ఉపాధ్యాయులను బోధనేతర విధుల నుంచి మినహాయించి బదిలీల్లో ఆగిపోయిన వారిని వెంటనే రిలీవ్ చేయాలని కోరారు.గతంలో విజయవాడలో నిర్వహించిన ధర్నా, రిలే నిరాహార దీక్షలకు ప్రభుత్వం స్పందించకపోవడంతోనే ఈ మలిదశ పోరాటానికి సిద్ధమయ్యామని వారు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమ సన్నాహక సమావేశంలో ఫ్యాప్టో చింతపల్లి డివిజన్ నాయకులు భౌడు గంగరాజు, దేపూరి శశికుమార్, శెట్టి రామకృష్ణ, రెడ్డి వెంకటేశ్వర్లు, కాకరి చంద్రావు, కిట్లంగి పెద్దబ్బాయి, మొల్ల దేముడు, కంకిపాటి గణపతి రావు, లకే నగేష్ కుమార్, కోరాపు చలపతిరావు, భౌడు శ్రీనివాస వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పిల్లలపై ఓ కన్నేయండి

## చిన్నారులు ఆన్లైన్లో స్నేహాలను పరిశీలించకపోతే ప్రమాదమే,



కళ్యాణదుర్గం గోవిందు జులై 12గేమింగ్ చాటింగ్ గ్యాప్ లలో నేరగాళ్లు సైబర్ నేరగాళ్లు వలవేస్తారు , అరచేతిలోస్మార్ట్ఫోన్ పిల్లలకు అనంతమైన జ్ఞానం అందిస్తున్న మాట వాస్తవమే ,కానీ అదే సమయంలో అనుకొని ప్రమాదాల బారిన పడుతున్నారు ,భౌతిక ప్రపంచంలో పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు ఎవరితో ఆడుకుంటున్నారు గమనించి తల్లిదండ్రులు పిల్లల డిజిటల్ ప్రపంచంలో ఆ స్థాయిని ఉంచడం లేదు ,సరిగ్గా ఈ లోపాన్ని ఆసరా చేసుకుంటున్నారు సైబర్ నేరగాళ్లు ,చిన్నారులను తమ వలలో బంధిస్తున్నారు. ఇటీవల రాష్ట్రంలో నమోదవుతున్న పలు కేసులు తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయి ,ఈ నేపథ్యంలో పిల్లలు ఆన్లైన్ భద్రతపై తల్లిదండ్రులను అప్రమత్తం చేస్తూ పోలీసులు కీలకమైన సూచనలు జారీ చేస్తున్నాం. ఇంటర్నెట్ కు ఎలాంటి ఏజ్ ఫిల్టర్ లేదు కాబట్టి తల్లిదండ్రులే ఒక ఫిల్టర్ల గా మారి పిల్లలను కాపాడుకోవాలి, నేటి తరానికి ఆన్లైన్ అసలు ప్రపంచం గా మారిపోయిందని అందులో తల్లిదండ్రులు కూడా భాగస్వామిలు కాకపోతే పిల్లలు అఘాతంలో పడిపోయే ప్రమాదం ఉందని ,మండల ప్రజలకు కంబదూరు మండల ఎస్సై లోకేష్ కుమార్ ఈ సమాచారాన్ని చేరవేస్తున్నారు ,చిన్నపిల్లలు ఆడే మొబైల్లో టాప్లో ఆడే ఫ్రీ ఫైర్ గేమ్లు ,బెట్టింగ్లు ,ఉండే ఆటలు ఆడి చాలామంది నష్టపోతున్నారు ,వీటిని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు చిన్న పిల్లల్ని మోసం చేస్తూ ఉంటారు వారితో స్నేహం చేస్తూ ఉంటారు గేమ్ లో మీకు సహాయం చేస్తామని పాయింట్లు ఎక్కువగా ఇస్తాశీఅని ఆశ చెప్పి పిల్లలతో పరిచయం పెంచుకొని, ఆ తర్వాత రహస్యంగా చాటింగ్ చేయడం అలవాటు చేస్తారు , అనుమానాస్పదం పరిచయాలు పెంచుకొని ,మెసేజ్లు పంపుతారు ,పిల్లల డివైస్లలో అలాంటి మెసేజ్లు కనిపిస్తే తల్లిదండ్రులు ఏమాత్రం ఉపేక్షించకూడదు ,తెలియని చిన్నారులను మానసికంగా తమ వైపు తిప్పుకొని ,ఆపై వారిని బెదిరింపులకు వేధింపులకు గురి చేస్తారు ,తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి అడ్డం పడుతున్నాయని సైబర్ క్రైమ్ పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఉన్నాం ,ఇది మండల వ్యాప్తంగా ఇది ప్రతి ఒక్కరికి చేరవేస్తారని విజ్ఞప్తి చేస్తూ మీ యొక్క పిల్లలను గేమ్లో ఆడనివ్వకుండా మొబైల్ ఎక్కువగా ఫ్రీ ఫైర్ గేమ్ లో ఆడుకోకుండా ,మరే ఇతర చెడు అలవాట్లకు లోను కాకుండా, మానసికంగా వారికి ధైర్యాన్ని కలిగించి వారికి తగిన సూచనలు ఇచ్చి ,పౌష్టిక ఆహారము పోషణ విధానం తల్లిదండ్రులు కలిగి ఉండే బాధ్యతను మీరు మర్చిపోకూడదనే విషయాన్ని మేము హెచ్చరిస్తూ ఈ యొక్క సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటిస్తారని తెలియ చేస్తూ.

## అంబిషన్ ఫ్యాషన్

## హబ్ కంప్లీట్ మెన్స్ వేర్ షాప్ ఘనంగా ప్రారంభోత్సవం

జంగా రాఘవరెడ్డి...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 12(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పశ్చిమ నియోజకవర్గం,కాజీపేట మండలం,47వ డివిజన్ పరిధిలో నూతనంగా ప్రారంభమైన అంబిషన్ ఫ్యాషన్ హబ్- కంప్లీట్ మెన్స్ వేర్" షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి షాప్



యజమాని పిట్ట సాయి కుమార్ స్థానిక 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జంగా రాఘవరెడ్డి రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ,యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ కొత్త వ్యాపారాలను ప్రారంభించడం ఎంతో అభినందనీయమని అన్నారు.అంబిషన్ ఫ్యాషన్ హబ్ ఈ ప్రాంత ప్రజలకు నాణ్యమైన మెన్స్ వేర్‌ను అందిస్తూ,మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించాలని ఆకాంక్షించారు.వ్యాపారంలో నిజాయితీ, నాణ్యత,వినియోగదారుల విశ్వాసమే విజయానికి మూలమని పేర్కొన్నారు.అనంతరం షాప్ యజమాని పిట్ట సాయి కుమార్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ,వారి వ్యాపారం రోజురోజుకు అభివృద్ధి చెందాలని, మరిన్ని శాఖలను ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్ బోయిన కుమార్ యాదవ్ రాజారపు స్వామి ఉమ్మడి బాబు సత్యవరం మధుకర్ గంగుల రాజు రెడ్డి అశోక్ సురేందర్ గంగుల శ్రీనివాస్ రెడ్డి కటుకూరి రమేష్ మహమూద్ కిషన్ మహిళా నాయకురాలు శోభ అనిత రెడ్డి ప్రగతి, శేఖర్, జార్జ్, శీను, మాస్, చింటూ, యాసీన్ , ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకురాలు యూత్ మెంబర్స్ జంగా అభిమానులు ప్రజాప్రతినిధులు,స్నేహితులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని,సాయి కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో

## హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్..

)సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## రూ.76 కోట్లతో

## ఆర్ఓబీ పనులకు మంత్రి కోమటిరెడ్డి శంకుస్థాపన.

రూ.76 కోట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన. ఉమ్మడి నల్లగొండలో 6 అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని వెల్లడి. నార్కెట్ పల్లి లో 76 కోట్ల తో నిర్మించ నున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ వేముల వీరేశం ,యంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కామెంట్స్,తెలంగాణ రాష్ట్రం లో అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయిఉమ్మడి నల్లగొండ జిల్లా లో 6 స్థానాలు పెరుగుతయిరాష్ట్రం లో మళ్ళీ కాంగ్రెస్ పార్టీనే అధికారం లోకి వస్తుంది,150 సంవత్సరాలలో 50 సంవత్సరలు అధికారం లో ఉన్న పార్టీ ఏ రోజు పేరు మార్చుకోలేదు కాంగ్రెస్, కానీ రెండోసారి అధికారంలోకి రాగానే పార్టీ పేరును మార్చుకున్న వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌బిఅరెస్ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులంద రికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్న బియ్యం అందిస్తున్నాం.

## కాంగ్రెస్ ఒక రక్త పిశాచీ,

## నీళ్లు అడిగితే నెత్తురు చల్లుతారా, కాంగ్రెస్ పై కేటీఆర్ ఫైర్.

తెలంగాణలో ఎండిపోతున్న పంట పొలాలకు సాగునీరు విడుదల చేయాలని కోరిన ప్రతిపక్షాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "నీళ్లు అడిగితే నెత్తురు చల్లుతావా రక్త పిశాచీ" అంటూ ప్రభుత్వ వైఖరిని ఆయన కడిగి పారేశారు. గత ఆరు దశాబ్దాలుగా తెలంగాణను పీడించి, ఇక్కడి బిడ్డల రక్తాన్ని తాగిన కాంగ్రెస్ తోడేలు రక్తదాహం ఇంకా తీర లేదా అని నిలదీశారు. గతంలో ఎన్‌కౌంటర్ల పేరుతో తెలంగాణ యువతను పిట్టల్లా కాల్చి చంపిన నరహంతక చరిత్ర కాంగ్రెస్‌దేనని, 1952, 1969 ఉద్యమాలతో పాటు మలిదశ పోరాటంలోనూ వేలాది మంది అమరత్వానికి ఆ పార్టీయే కారణమని ధ్వజమెత్తా రు. కాంగ్రెస్ చేతులకు అంటిన తెలంగాణ బిడ్డల రక్తపు మరకలు ఎప్పటికీ చెరిగిపోవని విమర్శిం చారు.తెలంగాణ కోసం పేగులు తెగేదాకా కొట్లాడి, జలసాధన ఉద్యమాలతో నీళ్లు తెచ్చిన చరిత్ర తమదని కేటీఆర్ స్పష్టం చేశారు. నెత్తురు ఇస్తేనే నీళ్లు ఇస్తామనే కర్కశ నిబంధనలు పెడితే, రైతుల కోసం తమ రక్తాన్ని ధారపోయడా నికైనా సిద్ధమని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పాలకులు తమ రక్తదాహా న్ని తీర్చుకుని, ఎండిపోతున్న పొలాల జలదాహాన్ని తీర్చాలని డిమాండ్ చేశారు. అన్నదాతల హక్కుల కోసం తాము ఎంతటి త్యాగానికైనా వెనకాడబోమని, రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వం పై పోరాటం సాగిస్తామని కేటీఆర్ గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

## నర్సంపేటలోని గ్రీన్ రిసార్ట్స్‌లో పోలీసులు జరిపిన

## తనిఖీల్లో పేకాట ఆడుతున్న ఆరుగురు పట్టుబడ్డ వ్యక్తులు.

నర్సంపేట లోని గ్రీన్ రిసోర్సులో పోలీసులు జరిపిన తనిఖీల్లో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు పట్టుబడ్డారు.నమ్మద గిన సమాచారం మేరకు పోలీసులు ఈ దాడి నిర్వహించారు.?పోలీసుల వివరాల ప్రకారం గ్రీన్ రిసార్ట్స్‌లో ని కొందరు వ్యక్తులు జూదం (పేకాట) ఆడుతున్నట్లు సమాచా రం రావడంతో తనిఖీలు చేపట్టా రు. ఈ తనిఖీల్లో పేకాట ఆడుతూ దొరికిపోయిన ఆరుగురిని అదుపు లోకి తీసుకున్నారు.?పట్టుబడిన వారి వివరాలు,ఖానాపూర్‌కు చెందిన సురేష్ తమ్మిశెట్టి, వీరమనేని సాగర్, శాఖమూరి వెంకటేశ్వరరావు, వంకుడోతూ బాద్రు, జాటోత్తు రమేష్‌లతో పాటు సర్వపురం గ్రామానికి చెందిన వేముల కృష్ణారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు.?వారి వద్ద నుంచి రూ. 12,091 నగదు, 6 సెల్‌ఫోన్లు,3 బైక్‌లనుపోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘట నపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో స్విట్జర్లాండ్‌కు వెళ్లినట్లు

## చెప్పి అదృశ్యమైన దంపతుల వ్యవహారం కొత్త మలుపు.

.మిస్సింగ్ కేసుగా నమోదై న ఈ ఘటనలో తాజాగా భారీ ఆర్థిక మోసం ఆరోపణలు రావ డంతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం,పబ్బా చంద్ర శేఖర్ (51),ఆయన భార్య పబ్బా స్వప్న (42), జూన్ 22న స్విట్జర్లాం డ్‌కు వెళ్తున్నట్లు కుటుంబ సభ్యుల కు చెప్పి ఇంటి నుంచి

# పెండింగ్ లో ఉన్న 11,300 కోట్ల ఫీజు రియాక్వర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి

### కాంగ్రెస్ మెడలు వంచి ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయించుకోవాలి.




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 12(లోకల్ గైడ్ న్యూస్):ఈ సమస్యను ప్రజా ఉద్యమంగా మలచడానికి అందరం జెండాలు పక్కన పెట్టీ కాంగ్రెస్ ప్రభుత్వం పై కొట్లాడాలి.ఫీజు రీయంబర్స్మెంట్ ను పూర్తిగా బంద్ చేసి, విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర సాగుతుంది. దాన్ని అడ్డుకోవాలి.మూసి ప్రక్షాళనకు, ఫ్యూచర్ సిటీకి లక్షల కోట్లు వస్తాయి. పేద మధ్యతరగతి విద్యార్థులకు ఫీజు రీయాంబర్స్మెంట్ చెల్లించడానికి డబ్బులు లేవా..?సగానికి పైగా ప్రయివేటు ఇంటర్, డిగ్రీ, ఫార్మా, ఇంజనీరింగ్ కళాశాలలు మూత పడ్డాయ్.26 వేల ప్రభుత్వ పాఠశాలలను సైతం 4 వేలకు చేస్తాం అంటున్నారు. ఇందుకేనా రేవంత్ రెడ్డికి అధికారం ఇచ్చింది.పెండింగ్ లో ఉన్న 11,300 కోట్ల ఫీజు రియాక్వర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ హరిత హోటల్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ..కాలేజ్ యాజమాన్యాలు ప్రభుత్వం కు చాలా రకాలుగా వినతులు ఇవ్వటం జరిగింది. చివరికి కోర్టును కూడా కలవటం జరిగిందని అన్నారు.యువకుడు అని ప్రజలు రేవంత్ కు అవకాశం ఇచ్చారు..కానీ రేవంత్ వీధి రౌడీ లాగా మాట్లాడుతున్నాడు.తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుల మీదకు తుపాకీ ఎక్కుపెట్టిన వ్యక్తి నేడు ముఖ్యమంత్రి అయ్యాడు. ఇది తెలంగాణ ప్రజల దౌర్భాగ్యం.స్వయంగా ముఖ్యమంత్రి హోదాలో ఒక మీటింగ్ లో మా ఉప ముఖ్యమంత్రి ఉన్నాడు ఆయనతో సెటిల్మెంట్ చేసుకొని తీసుకోండని అన్నారు. అంటే కమిషన్ ఇవ్వమని అర్థం కదా..? తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం నడవాలి. కానీ, తనను తాను స్వయంగా హిట్లర్ వారసుడినని అభివర్ణించుకున్నాడు.మన ఉమ్మడి జిల్లాలో 12 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.. మన విద్యార్థి సంఘాలు మీూా లకు 15 వరకు బకాయిలు ఇవ్వమని వినతిపత్రం లు ఇవ్వాలి లేదంటే ఇంటి ముందు టెంట్ వేసుకోని ఉద్యమం చేస్తాం అని చెప్పాలని అన్నారు.

పార్టీలకు అతీతంగా రాజకీయాలు పక్కన పెట్టీ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..ఫీజు రీయంబర్స్మెంట్ సమస్య కేవలం విద్యార్థుల, కళాశాలల యాజమాన్యాల సమస్య మాత్రమే కాదు ఇదొక సామాజిక సమస్య అన్నారు.పేద బడుగు బలహీన వర్గాల ప్రజల్ని విద్యకు దూరం చేసే కుట్ర కాబట్టి దాన్ని అడ్డుకోవాలనే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసాము అన్నారు.ఈ వేడుకను చూస్తుంటే బతుకమ్మ లాగా అన్ని పూలు పేర్చి ఒక్కటిగా చేస్తే ఎంత అందంగా ఉంటుందో.. ఆలా అన్ని సంఘాలను, పార్టీలను ఒక్క చోట కలిపిన ఈ రౌండ్ టేబుల్ సమావేశం అంత అందంగా ఉందని మాట్లాడారు.అందరం కలిసి కట్టుగా రియాంబర్స్మెంట్ సంపూర్ణంగా వచ్చేవరకు పోరాటం చేయాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.మూసి ప్రక్షాళనకు, ఫ్యూచర్ సిటీకి లక్షల కోట్ల రూపాయలు వస్తాయి. కానీ, పేద, మధ్యతరగతి బిడ్డల చదువులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడానికి డబ్బులు లేవనడం దుర్మార్గం అన్నారు.ఎందుకంటే, ఈ ఫీజులు చెల్లిస్తే కమిషన్ రాదు కాబట్టే చెల్లించడం లేదు అన్నారు.అందాల పోటీలకు, మనవడి కోసం ఫుట్ బాల్ మ్యాచ్ కు, పేపర్ యాడ్ లకు, సభలకు, ప్రత్యేక హెలికాప్టర్ లకు, డిల్లీకి కప్పం కట్టడానికి నిధులు ఉంటాయ్ కానీ ఫీజు రియమెంట్స్మెంట్ కు నిధులు ఉండవ అన్నారు.

వరంగల్ లో రౌండ్ టేబుల్ సమావేశం పెట్టాం కాబట్టి ఇక్కడి అధికార పార్టీ ఎమ్మెల్యేలు 11 మంది దీనిపై స్పందించాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశం నుండి రాష్ట్ర ప్రభుత్వం అడిగినట్టు ఆగస్టు 15 వరకు అవకాశం ఇద్దాం...అప్పటికి బిల్లులు విడుదల చేయకుంటే, కార్యాచరణ మొదలు పెడదాం అన్నారు.అన్ని సంఘాలను ఏకం చేసి రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచి ఫీజు రీయింబర్స్మెంట్ సాధిస్తాం. అవసరమైతే రేవంత్ రెడ్డి జూబ్లిహిల్స్ ప్యాలెస్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ మీద ఆధారపడి నడిచే మా లాంటి కళాశాలలను అంతం చేయాలనే రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారని మాట్లాడారు.పైగా, ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించమంటే సెటిల్మెంట్ చేసుకుందాం అన్న మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రశ్నిస్తే విజిలెన్స్ ను ఎగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జన్ను జకారియా మాట్లాడుతూ.ఇంతమంది ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీలను ఏకం చేసి చాలా రోజుల తర్వాత ఉద్యమ గడ్డ వరంగల్లో ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.రాకేష్ రెడ్డి దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి అని తెలిపారు.మంద కుమార్ మాట్లాడుతూ. సామాజిక ఉద్యమాల్లో అందరితో కలిసి పనిచేస్తుంది. మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో ఫీజు రియమెంట్స్మెంట్ పైన భవిష్యత్ లో రాకేష్ రెడ్డి చేసే పోరాటాలతో కలిసి పని చేస్తామని అన్నారు.వామపక్ష పార్టీల నేతలు మాట్లాడుతూ..చైనా వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలో విద్యను మెరుగుపర్చడానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.రేవంత్ రెడ్డి అయితే ఏకంగా పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులకు ఊతమిస్తున్న ఫీజు రియాంబర్స్మెంట్ పథకాన్ని లేకుండా చేయాలని కుట్ర పన్నడం దుర్మార్గం అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ సుధీర్ కుమార్, మాజీ మినిమం వేజెస్ జాతీయ కమీషనర్ చైర్మన్ జన్ను జకారియా, వీ౼ూ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిర్నారి శేషు, సిపిఐ జిల్లా నేత రాజమౌళి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చుక్కయ్య, ఎం సి పి ఐ( యు) జిల్లా కార్యదర్శి హంసారెడ్డి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమాక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, వీ౼ూ రాష్ట్ర అధ్యక్షులు మైస ఉపేందర్, వీ౼ూ జిల్లా అధ్యక్షులు సుకుమార్, మాల మహానాడు జిల్లాధ్యక్షులు శ్రీనివాస్,ప్రయివేటు కళాశాలలు యాజమాన్యాలు ఇంజనీరింగ్ కళాశాలల ప్రతినిధి రాథోడ్, ఙూా విద్యా సంస్థల చైర్మన్ వెంకట్, ౖాణహీూ తెలంగాణ ప్రయివేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్, వెంకట్, జూనియర్ ౖాజీహీూ కళాశాలల యాజమాన్యాలు జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, జక్కుల రాజు, శివ కుమార్, సురేష్ , అశోక్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, ఆర్టీసీ జేఏసీ చైర్మన్ గంధం సారంగపాణి లు విద్యార్థి సంఘాలు నేతలు బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ ఆరూరి రంజిత్, దీ౼ూఎ కాకతీయ యూనివర్సిటీ సీనియర్ నేతలు డాక్టర్ కొమురయ్య, జెట్టి రాజేందర్, ప్రశాంత్, తిరుపతి, విజయ్,౼ూ×ూఖీ జిల్లా కార్యదర్శి సంతోష్, ౼ూ×ఖీణూ నాగార్జున, ౖాణూఖ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, ఙూఖ ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు.

## : 11 మందికి రూ.10 వేల చొప్పున జరిమానా

బహిరంగంగా మద్యం తాగిన మరో 30 మందికి ఫైన్‌మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై న్యాయస్థానం కొరడా ఝుళిపించింది. శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో నిబంధనలు ఉల్లంఘించిన మందుబాబులకు భారీ జరిమానాలు విధించారు. ఈ మేరకు చింతపల్లి ఎస్సై జి. వీరబాబు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతూ 11 మంది పట్టుబడ్డారు. వీరందరినీ శనివారం లోక్ అదాలత్‌లో జ్యుడిషియల్ ఫస్టు క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. నేరం రుజువు కావడంతో మేజిస్ట్రేట్ ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున భారీ జరిమానా విధించారు. అలాగే, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ పట్టుబడిన మరో 30 మందికి కూడా లోక్ అదాలత్‌లో జరిమానా విధించినట్లు ఎస్సై వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై వీరబాబు మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడపడం తమతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఇకముందు కూడా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## పీసీఎల్-6లో పోటీ పడుతున్న మియాపూర్ ఫోటో

## అండ్ వీడియో గ్రాఫర్స్ జట్టుకు బలరామ్ యాదవ్ అండ

హైదరాబాద్ ఉప్పల్‌లో ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న పీసీఎల్-6 (ప్రిమియర్ క్రికెట్ లీగ్-6) టోర్నమెంట్‌లో పాల్గొంటున్న మియాపూర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ క్రికెట్ జట్టుకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బలరామ్ యాదవ్ తన వంతు ప్రోత్సాహాన్ని అందించారు. క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జట్టుకు రూ.10,000 ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా పానుగంటి గణేష్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు బలరామ్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొంటున్న జట్టుకు ఆయన అందిస్తున్న సహకారం సభ్యుల్లో మరింత ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బలరామ్ యాదవ్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టుస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, పోరాట పటిమను పెంపొందించే శక్తివంతమైన సాధనమని అన్నారు. సమాజంలో వివిధ రంగాల్లో పనిచేసే యువత క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని చెప్పారు. గెలుపు--ఓటములకు అతీతంగా క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి మియాపూర్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని జట్టు సభ్యులకు సూచించారు.మియాపూర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, తమ జట్టుకు బలరామ్ యాదవ్ అందించిన ఆర్థిక సహాయం ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందన్నారు. క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తున్న ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, నిర్వాహకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

## ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో మారెమ్మదేవత

వనబోజనాలకు ప్రతి ఏటా వర్షాలు కురవాలని గ్రామస్తులు ప్రత్యేక మొక్కులు చెల్లించి పంటలకు,త్రాగేనీటికి ఏ కొదవలేకుండా చూడాలని మొక్కులు చెల్లించుకున్న సమస్త వర్షకొండ గ్రామ ప్రజలు,

## చిన్నంబావి మండలానికి విచ్చేస్తున్న రాష్ట్ర మంత్రులు

సోమవారం 13 జూలై 2026 మధ్యాహ్నం 2:00 గంటలకు చిన్నంబావి మండల కేంద్రంలో రాష్ట్ర రోడ్లు ఊ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర మంత్రి వర్యులు కొల్లాపూర్ శాసన సభ్యులు లిశ్రీ జూపల్లి కృష్ణారావు మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి అలాగే పలువురు ఎమ్మెల్యేల సమక్షంలో మండల పరిధిలో చేపట్టనున్న రోడ్ల అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడుతుంది. అనంతరం కార్నర్ మీటింగ్ జరగనుంది.ఈ సందర్భంగా చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చిన్నంబావి మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజనులు, మహిళలు మండల ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కొత్త గంగారం బాలికకు మెరుగైన

## వైద్యం అందించాలి -

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం కొత్త గంగారం గ్రామానికి చెందిన సోడ్ లక్ష్మి చైత్రకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నిలోఫర్ ఆసుపత్రి డాక్టర్లకు సూచించారు.ఆదివారం హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మి చైత్రను ఎమ్మెల్యే వ్యక్తిగతంగా పరామర్శించి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా లక్ష్మి చైత్ర ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్యం గురించి డాక్టర్లతో మాట్లాడారు. రోగిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. అశ్వారావుపేట నియోజకవర్గం నుండి వచ్చే ఇలాంటి అనారోగ్య బాధితులందరికీ మంచి చికిత్స అందేలా చూడాలని ఆదేశించారు.అలాగే సర్జరీలు అవసరం ఉన్న వారందరికీ ప్రభుత్వం ద్వారా ఎల్ఓసి జారీ చేసి, ఉచితంగా ఆపరేషన్లు జరిపిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## స్పెషల్ ఇంటెన్సివ్

## రివిజన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వార్డ్ మెంబర్

వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని 6వ వార్డులో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో పాల్గొని ఎస్ ఐ ఆర్ జరుగుతున్న విధానాన్ని బి ఎల్ ఓ తో అడిగి తెలుసుకున్న ఆత్మకూరు బి ఆర్ ఎస్ 6వ వార్డ్ ఇంచార్జి గడ్డమీది శ్రీనివాసులు. ప్రతి ఇంటికీ వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చేలా మరియు ఓటర్ల సందేహాలను నివృత్తి చేయాలని బి ఎల్ ఓ ను కోరుతూ...అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా బలమైన ప్రజాస్వామ్యానికి ప్రతి ఓటు విలువైనదే. "నా ఓటు--నా హక్కు" అనే భావనతో ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగస్వాములు అవుదామని ఓటర్ల కు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ఖచ్చితమైన ఓటరు జాబితా అత్యంత అవసరమని ఈ నేపథ్యంలో ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం, వివరాలను సరిచేసుకోవడం మరియు కొత్త ఓటర్లను చేర్చడం ఆత్మకూరు పట్టణంలోని 6వ వార్డులో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ ఐ ఆర్). ఈ కార్యక్రమంలో పాల్గొని ఎస్ ఐ ఆర్ జరుగుతున్న విధానాన్ని బి ఎల్ ఓ తో అడిగి తెలుసుకున్న ఆత్మకూరు బిఆర్ఎస్ పార్టీ 6వ వార్డు ఇంచార్జి గడ్డమీది శ్రీనివాసులు. ప్రతి ఇంటికీ వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చేలా మరియు ఓటర్ల సందేహాలను నివృత్తి చేయాలని బి ఎల్ ఓ ను కోరుతూ...ప్రజాస్వామ్య బలోపేతానికి ఖచ్చితమైన ఓటరు జాబితా అత్యంత అవసరమని...ఈ నేపథ్యంలో ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం, వివరాలను సరిచేసుకోవడం మరియు కొత్త ఓటర్లను చేర్చడం మనందరి బాధ్యత అని ఆత్మకూరు 6వ వార్డ్ ఇంఛార్జి గడ్డమీది శ్రీనివాసులు తెలియజేశారు.

## పలు గ్రామాలలో సర్ ఓటర్ కార్యక్రమని పరిశీలించిన ఆ ర్డీ వో

### ఎన్నికల సార్ ఓటర్ లిస్ట్ లను పరిశీలించిన ఆర్డిఓ బన్సీలాల్. మండల తాసిల్దార్ శ్రీనివాసులు

పలు గ్రామాలలో దగడపల్లి గ్రామం. అమ్మాయి పల్లి గ్రామం.. పెద్దమారూర్. గ్రామాలలో ప్రభుత్వం నిర్వహిస్తున్న (ఎస్ ఐ ఆర్)సర్ ఓటర్ లిస్టు కార్యక్రమాలను కొల్లాపూర్ ఆ ర్డీ వో (ఈ ఆర్ ఓ) చిన్నంబావి మండల తాసిల్దార్(ఏ ఈ ఆర్ ఓ) శ్రీనివాసులు.భారత ఎన్నికల సంఘం చేపడుతు న్న ప్రత్యేక ఓటరు సవరణ (సర్) కార్యక్రమంలో చురుకుగా పాల్గోనాలని బూత్ లెవల్ ఏజెంట్లు (బీ ఎల్ ఏ లు),బూత్ లెవల్ అధికారులు (బీ ఎల్ ఓ లు) సమన్వయంతో పనిచే స్తూ,ప్రతి ఓటరు వివరాలను నమోదు చేయాలని ఆయన సూచించారు.అదేవిధంగా,ప్రతి ఓటరుకు అందుబాటులో ఉంటూ,సర్ కార్యక్రమంలో నమోదైన ఓటర్లందరినీ మ్యాపింగ్ చేయడంలో పార్ట తమ వంతు సహకారం అందించాలని కోరారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని,ప్రతి అర్హత కలిగిన ఓటరు వివరాలు ఎన్నికల జాబితాలో సక్రమంగా నమోదు అయ్యేల కృషి చేయాలని ఈ సందర్భంగా అలాగే ఈనెల 20వ తేదీ లోపు ప్రతి ఒక్కరూ బిఎల్వోలకు సహకరించి గ్రామాలలో మీకు ఇచ్చిన ఫారాలు లో ఫిలప్ చేసి బి ఎల్ ఓ లకు సహకరించి వారికి ఇచ్చినచో ఎన్నికల ఓటర్ లిస్టులో మీ పేరు ఉంటుంది లేదంటే మీరు తర్వాత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది ఒకసారి ఓటు తొలగిపోయిన తర్వాత మళ్ళీ దాని చేర్చాలంటే కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది కాబట్టి ప్రభుత్వం మీకిచ్చిన సమయాన్ని వినియోగించుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఫారాలను గ్రామ జి పి ఓ గారికి గాని అంగన్వాడి టీచర్లకు గాని ప్రభుత్వం నియమించిన బి ఎల్ ఓ గాని సర్ పారాలను అందించి వారికి సహకరించగలరని (ఈ ఆర్ ఓ) ఆ ర్డీ వో బన్సీలాల్ తెలియజేశారు అదేవిధంగా ఎ మ్మా ర్వో(ఏ ఈ ఆర్ ఓ ) శ్రీనివాసులు మాట్లాడుతూ .నిర్ణీత సమయంలో త్వరగా (ఎస్ ఐ ఆర్) పారాలను మీకు ఇచ్చిన గడువు లోపల ఇచ్చినచో వాటిలో తప్పు ఒప్పులు మేము సరిచూసుకొని ఎన్నికల అధికారులకు పంపడం జరుగుతుందని మీరు ఆలస్యంగా ఇవ్వడం వలన మీ ఫారాలలో తప్పుడు ఒప్పులు పొరపాట్లు సరి చేసుకోవడానికి టైం సరిపోవటం లేదని గ్రామాలలో బి ఎల్ వో లకు అంగన్వాడి టీచర్లకు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఆర్ఐ కురుమయ్య. జీపీవో శ్రీశైలం .అంగన్వాడి టీచర్లు. బిఎల్వోలు. బిఎల్ఏలు .మరియు పలు పార్టీల నుండి సహకరిస్తున్న సిబ్బంది పాల్గొన్నారు

## జన సాహిత్య అకాడమీ

## జాతీయ అవార్డుకు ఎంపికైన కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

మానకొండూరు మండలం పచ్చునూర్ గ్రామానికి చెందిన కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 108 అత్యవసర సేవలు ద్వారా గత 17 ఏళ్లుగా సేవలందిస్తున్న, సందర్భంగా, జన సాహిత్య జాతీయ అకాడమీ 2026 గాను అవార్డును ఎంపిక చేశారు, ఈనెల 14న జరిగే పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ వేదికగా ఈ అవార్డు స్వీకరించనున్నారు, ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, సేవలను గుర్తించి, జన సాహిత్య జాతీయ అవార్డు రావడం సంతోషకరమైన విషయమని, మునుముందు, మరింత ఉత్సాహంతో సేవలందిస్తానని ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు, జాతీయ అవార్డు రావడం పట్ల గ్రామ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అభినందనలుతెలియజేశారు

## జులై 14 తపస్ జిల్లా ధర్నాకు తరలిరండి

గత అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వివేకానంద పార్క్ వద్ద నిర్వహించే జిల్లా ధర్నాకు అధిక సంఖ్యలో హాజరుకావాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరసింహ రవీందర్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శేర్ కృష్ణారెడ్డి కోరారు. పిఆర్సి ప్రకటించాలని, 6డిఏలు విడుదల చేయాలని,

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\